8 పేజీలు
బుధవారం 28 ఆగస్టు 2024
www.navatelangana.com

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
ములుగు జిల్లా
సమగ్ర తెలుగు దినపత్రిక

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ములుగు జిల్లా

అభివృద్ధిలో ములుగు జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేస్తా

- రాష్ట్రంలోనే టూరిజం హబ్ గా ములుగు జిల్లా
- ఈ ఏడాదిలో గిరిజన యూనివర్సిటీ, మెడికల్ కళాశాల తరగతుల ప్రారంభం
- జిల్లాను శరవేగంగా అభివద్ధి చేసేందుకు జిల్లా యంత్రాంగం శక్తివంచన లేకుండా కృషి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

3



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా 2019లో ఏర్పడినప్పటి నుంచి వెనుకబడిన జిల్లాగా ఉండగా ఇప్పుడు కొత్త మెరుగులతో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు నూతన ప్రణాళికలు రూపొందించామని స్త్రీ,శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. 'నవతెలంగాణ' దినపత్రిక తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. ములుగు జిల్లాలో నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, సమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, వైద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.



2

జలధార సోయగం..
ప్రకృతి నయాగారం బొగత
అటవీ అందాలకు పర్యాటకుల ఫిదా
ప్రకృతిలోని అటవీ అందాలకు నిలయంగా వాజేడు

పోలీసుల కస్టడీలో 163 జాతీయ రహదారి
23ఏళ్లు దాటిన వీడని సంకెళ్లు
మూల మలుపుల వద్ద ప్రయాణికుల నరకయాతన

2

నవతెలంగాణ

పోలీసుల కస్టడీలో 163 జాతీయ రహదారి

23ఏళ్లు దాటిన వీడని సంకెళ్లు
మూల మలుపుల వద్ద ప్రయాణికుల నరకయాతన
చోద్యం చూస్తున్న పాలకులు
కంప్యూటర్ యుగంలో కూడా
పోలీస్ స్టేషన్ కు ముప్పేనా..?



నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

అతెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్దదైన 163 జాతీయ రహదారి ఇంకా పోలీసుల కస్టడీలో కొనసాగుతుంది. 23ఏళ్లు దాటిన రహదారికి పోలీసుల సంకెళ్ల నుంచి విముక్తి లభించడం లేదు. ఇంకా ఎన్నాళ్లు ఈ సంకెళ్లు.. నాకెందుకు ఈ శిక్ష.. నాకు విముక్తి కల్పించాలంటూ ప్రభుత్వ పాలకుల కోసం ఎదురుచూస్తున్నది రహదారి. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు గల జాతీయ రహదారిని ఇరువైపులా 2001లో పోలీసులు నిర్బంధించారు. ఈ జాతీయ రహదారి మహానగరమైన హైదరాబాద్ నుంచి మొదలుకొని ఏటూరునాగారం భూపాలపట్నం మీదుగా ఛత్తీస్గఢ్, మహారాష్ట్రలకు విస్తరించి ఉంది. ఇంత పెద్ద రహదారిని పోలీస్‌స్టేషన్ ముందు పోలీస్ శాఖ ఉన్నతాధికారులు అడ్డంగా ఇనుపస్తంభాలు వేసి నిర్బంధించారు. అప్పటి నుంచి ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు, ఇతర ప్రైవేటు వాహనాలు ఫారెస్ట్ చెక్ పోస్ట్ నుంచి ఐటీడీఏ గెస్ట్‌హౌస్ మీదుగా తిరిగి జాతీయ రహదారిని కలిసి ఐటీడీఏ కార్యాలయం నుంచి వాహనాల ప్రయాణం కొనసాగుతుంది. దీంతో 23ఏళ్లుగా ప్రయాణికులు నరకం చూస్తున్నారు. మూలమలుపుల వద్ద ప్రాణాలు అరచేతుల పెట్టుకొని రోడ్లు దాటుతున్నారు. ఇక ఇసుక లారీలు నడుస్తున్న సమయంలో గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోతుంది. దీనికి తోడు రోడ్డు పొడవునా గుంతలు ఏర్పడి కనీసం ద్విచక్ర వాహనం కూడా సరిగా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. సుదూర ప్రాంతాల నుంచి ప్రాజెక్టులకు వెళ్లే భారీ వాహనాలు సైతం మూలములుపుల వద్ద గంటల తరబడి దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఇసుక లారీల వంటి భారీ వాహనాలు ఎదురైనప్పుడు ట్రాఫిక్ అంతరాయంతో ప్రయాణికులు విసుగెత్తిపోతున్నారు. కొన్నిసార్లు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల ట్రాఫిక్ అంతరాయం కలిగినప్పుడు ఏటూరునాగారం గ్రామానికి చెందిన ఒక చిరు వ్యాపారి ద్విచక్ర వాహనంపై వెళ్లే క్రమంగా రోడ్డుపై ఉన్న ఇనుప స్తంభాలను దాటి వెళ్లేందుకు ప్రయత్నం చేశాడు. దాంతో అదుపు తప్పి స్తంభాలకు ఢీకొని అక్కడికక్కడే మతి చెందాడు. ఇదంతా పోలీసులకు కండ్లకు కట్టినట్టుగా కనబడుతున్నా వింతగా చూస్తున్నారే తప్ప ఇనుప స్తంభాలను మాత్రం తొలగించే ఆలోచన చేయడం లేదు.

పీపుల్స్ వార్ మందు పాతర్లతోనే ఈ సంకెళ్లు

2001లో అప్పటి పీపుల్స్ వార్ మందు పాతరలు క్లైమూర్‌మైన్స్ ఉపయోగించి పోలీస్‌స్టేషన్‌ను పేల్చడానికి ప్రయత్నించారు. మందు పాతరలు తగిలి నలుగురు పోలీసులు ఒక ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మతి చెందారు. వీరితో పాటు పోలీస్‌స్టేషన్ ముందుగల హనుమాన్ గుడిలో పూజారిగా పనిచేస్తున్న శర్మ కూడా మతి చెందాడు. ఆ సమయంలో నక్సల్స్ ప్రభావం ఎక్కువగా ఉండేది. అప్పటి నుండి రహదారిని పోలీసులు పూర్తిగా మూసివేశారు. తిరిగి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ఇనుప స్తంభాలతో రహదారిని నిర్బంధించారు. దీంతో పాటు పోలీస్ స్టేషన్ పక్క నుంచి తుపాకులగూడెం వెళ్లే రహదారిని కూడా ఒక కిలో మీటర్ దూరం వరకు మూసివేశారు. అప్పటి నుంచి తుపాకులగూడెం వెళ్లే వాహనాలు చిన్నదారుల వెంబడి వెళ్తున్నాయి.

జాతీయ రహదారి నుండి వెళ్లాల్సిన వాహనాలు అప్పటి నుంచి చెక్‌పోస్టు వద్ద నుండి మూలమలుపులు తిరుగుతూ ఐటీడీఏ పీఓ గెస్టహౌస్ మీదుగా ఐటీడీఏ కార్యాలయం ముందు ఉన్న జాతీయ రహదారికి కలుస్తూ వెళుతున్నాయి. అయితే పేలుడు సంఘటన జరిగి 23ఏళ్లు దాటింది. అయినా ఇప్పటికీ రహదారికి మోక్షం లేదు. మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో అటవీ ప్రాంతాల్లో సైతం రోడ్ల పక్కనే పోలీస్ ఠానాలుఉన్నాయి. ఇలాంటి సంఘటనలు తిరిగి ఇన్ని సంవత్సరాల్లో ఎక్కడా జరగలేదు. అయినా ఏటూరునాగారం పోలీస్ స్టేషన్‌కు మాత్రం భయం వీడడం లేదు.

జలదార సోయగం..
ప్రకృతి నయాగారం బొగత

నవతెలంగాణ-వాజేడు

ప్రకతి ప్రేమికులకు పర్యటక కేంద్రంగా వాజేడు మండలం నిలుస్తుంది. వర్షాకాలం సీజన్ మొదలవగానే మండలంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో జలదారల సొయాగాల అందాలతో అలరిస్తుందటంతో ప్రతి రోజు ప్రకతి ప్రేమికుల రద్దీ పెరుగుతున్నది.



తెలంగాణ మినీ నయాగార బొగత జలపాతం, బామనిసరి, దూసలొద్ది, ఏనుగుసరి, గుండం జలపాతలతో వాజేడు మండలం పర్యాటకానికి కేంద్రంగా నిలుస్తుంది. జలపాతాల వద్ద పలు మార్లు ప్రమాదాలు జరిగి పర్యాటకులు ప్రాణాలు పోగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే అటవీ ప్రాంతాల్లో వున్న జలపాతాల వద్ద ఎలాంటి రక్షణ లేకపోవడంతో అటవీశాఖ అధికారులు సందర్శనలు నిలిపివేశారు. జలపాత సందర్శనలకు వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఇన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినా పర్యాటకులు లెక్క చేయకుండా అడ్డదారుల్లో వెళ్తూ ప్రమాదాలు కోనితెచ్చుకుంటున్నారు. అటవీ శాఖ అధికారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

ప్రకతి సోయగం తెలంగాణ నయాగారం

జలదారల సవ్వడులతో ప్రకతి (ప్రేమికుల) పర్యాటకుల కేరింతలతో తెలంగాణ నయాగరా జలపాతం వద్ద వర్షాకాలం సందడి వాతావరణం నెలకొంటుంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు కొండలు, వాగులు, వంకలు దాటుతూ వచ్చిన నీటి ప్రవాహం వాజేడు మండలం చీకుపల్లి గ్రామ సమీపంలో ఉన్న బొగత (తెలంగాణ నయాగార)గా పేరుగాంచిన జలపాతం వద్ద 50 అడుగుల ఎత్తు నుండి నీటి ప్రవాహ దారలు, తెల్లటి పాల నురుగులవలే జాలువారుతూ చూపరులను ఆకట్టుకుంటుంది. ప్రతి ఏటా వర్షాకాల సీజన్లో జలపాతాన్ని సందర్శించడానికి మూడు రాష్ట్రాల సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు వచ్చి పచ్చని ప్రకతి ఒడిలో ఉన్న జలపాత అందాలను చూసి మంత్రముగ్ధులవుతున్నారు. ప్రకతి ప్రేమికులు జలపాత సందర్శనకు ఆనందంగా గడిపి వెళ్తున్నారు.

కర్తవ్య నిరతుడు..తాడ్వాయి పోలీస్ బాస్

శాంతి భద్రతల పరిరక్షణకు
అత్యంత ప్రాధాన్యత..
సంఘ విద్రోహశక్తులపై కొరడా
అక్రమార్కుల పాలిట సింహ స్వప్నం
బాధితులకు అండగా రక్షణ కవచం
పేదకు సత్వర
న్యాయమే ప్రధాన ఉద్దేశ్యం
తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు సేవ చేయడంలో పోలీసులు నిజమైన హీరోలు అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఇతర ఉద్యోగుల వలే రోజులో కొన్ని గంటలు మాత్రమే పరిమితమైంది కాదు. 24గంటలు డ్యూటీ చేసే ఉద్యోగులు పోలీసులు మాత్రమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం. ప్రజలకు ఏ ఆపద వచ్చినా ముందుగా ఆశ్రయించేది పోలీసులనే. అన్ని పరిస్థితుల్లో, అన్ని వేళల్లో పోలీసులు ముందుంటారు. ప్రజలకు భద్రతను భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులు రక్షించేది పోలీసులు. శాంతి భద్రతలు అదుపు చేయడం, నేరాలను నియంత్రించడం పోలీసుల కర్తవ్యంగా తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి కర్తవ్య నిరతుడు పని చేస్తున్నారు.

ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సేవలు అనన్య సామాన్యం..







ములుగు జిల్లా తాడ్వాయి ఏజెన్సీ మండలంలో మేడారం జాతర సమయం ఫిబ్రవరి నెలలో, సరిగ్గా ఆరు నెలల క్రితం తాడ్వాయి ఎస్సైగా ననుగంటి శ్రీకాంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. వచ్చిన అనతి కాలంలోనే మండలంలో ఆయన ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తాడ్వాయి పోలీసులలో ప్రక్షాళన చేసి అద్భుత పనితీరుతో దూకుడు పెంచాడు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగమైన అంశాలపై దష్టి సారించారు. ప్రజా ఫిర్యాదుల కోసం ప్రత్యేక చొరవ చూపి ప్రజలకు మరింత సేవలు అందేలా కార్యచరణ రూపొందించారు. శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఒకెత్తు, సంఘ వ్యతిరేక శక్తులకు కఠినమైన చర్యలకు ఉపక్రమించారు.

అక్రమార్కుల పాలిట సింహ స్వప్నం

గంజాయి నియంత్రణపై చట్ట పరమైన కట్టిన చర్యలు చేపట్టారు. గతంలో గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండలం ప్రశాంతంగా ఉండేందుకు అన్ని వర్గాల ప్రజల సహకారం తీసుకుంటూ బాలల సంక్షేమం పట్ల, ములుగు ఎస్పి శబరీష్, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అన్ని చర్యలు చేపట్టారు. మండల ఏజెన్సీ ప్రజలతో మమేకమై మెరుగైన సేవలందిస్తూ పోలీస్ శాఖ పట్ల విశ్వాసాన్ని, ప్రతిష్ఠను పెంపొందించేందుకు కషి చేశారు. పోలీస్, మీడియా కలిసి పురుద్భావ వాతావరణంలో ప్రజల సుహద్భావ వాతవరణంలో ప్రజల శ్రేయస్ కోసం నిరంతరం కషి చేస్తున్నారు.

అడవి బిడ్డలకు అండగా

మండలంలోని ఏజెన్సీ గ్రామాలలో, గుత్తి కోయ గూడాలలో నిరంతరం సందర్శించి వారి బాగోవులను తెలుసుకొని, వారు సామాజిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తున్నారు. మావోయిలస్టు పార్టీ సాను భూతిపరులు నాయకులు స్వచ్ఛందంగా ప్రభుత్వానికి లొంగిపోయేలా కృషి చేస్తున్నారు. గుత్తి కోయులకు నూతన దుస్తులు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందిస్తూ వారికి అండగా నిలుస్తున్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాలు

సైబర్ నేరాలు అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి మండల ప్రజల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. నేరాలను అరికట్టడం కోసం అందరితో కలిసికట్టుగా పనిచేస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి, నిరంతరం వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ప్రజల భాగస్వామ్యంతో పాటు, అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి నేరాలను అదుపు చేయాలని పిలుపునిచ్చారు.

వ్యవస్థీకత నేరాల అణచివేత...

వ్యవస్థీకత నేరాలను కూకటి వేళ్లతో కబలించి తీసివేసేందుకు కాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా మండలంలో మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం కల్తీతంగాలు, గ్యాంబ్లింగ్, భూకబ్జాలకు పాల్పడే వారితో పాటు పాత నేరస్తులు, ముఠా తగాదాలు, క్రైమ్, నేరాలు నియంత్రించేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. ఉదయం సాయంత్రం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టారు.

మేడారం జాతర విజయవంతానికి శ్రీకాంత్‌రెడ్డి కృషి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతర మేడారం జాతర. కోటి50లక్షల జనం వచ్చే జాతర సమయంలో బాధ్యతలు తీసుకున్న క్షణం నుంచి ఉన్నతాధికారులు ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు జాతరను తనదైన శైలిలో ఉన్నతాధికారులతో కలిసి నిరంతరం శ్రమించి జాతర విజయవంతానికి తనవంతు కృషి చేశారు.

గ్రామాల్లో ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు

మండలంలో నేరాలు నియంత్రించడానికి సీసీ కెమెరాల ఆవశ్యకతను ప్రజల్లో అవగాహన కల్పించి వారి సహకారంతో మండలంలోని 18గ్రామ పంచాయతీలకు గాను 16 గ్రామపంచాయతీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటులో తాడ్వాయి మండలం ములుగు జిల్లాకే ఆదర్శంగా నిలిచింది. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ఎస్సై కృషి అంత ఇంత కాదు. దీంతో జిల్లా ఎస్పీ శబరీష్ ఎస్సై శ్రీకాంత్‌రెడ్డిని అభినందించారు.



అభివృద్ధిలో ములుగు జిల్లాను ముందు

వరుసలో నిలిపేందుకు కృషి చేస్తా

రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామాలలోని ఆదివాసి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రంలోనే తొలిసారిగా నూతన ఆలోచనతో రెండు కంటైనర్ హాస్పిటల్స్, పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం జాతరకు గతంలో ఎన్నడూ లేని విధంగా 110కోట్లు వెచ్చించి ఒక కోటి 50లక్షల మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా జాతరను ముగించుకున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందని, ప్రజా సంక్షేమం కోసం మన జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నానని తెలిపారు.

మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే రెండు మానవీయ పథకాలను ప్రారంభించుకోవడం చాలా సంతోషం ఉందని, తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్ములను చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన అందులో భాగంగానే పైసా ఖర్చు లేకుండా మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించినట్టు తెలిపారు. జిల్లా కేంద్రంలో రూ.2కోట్లతో బస్టాండ్ నిర్మాణం, మంగపేటలో రూ.52లక్షల నిధులతో మోడల్ బస్టాండ్, ఏటూరునాగారంలో 4.5కోట్లతో కొత్త బస్‌డిపో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అటవీ ప్రాంతాలలో తక్షణ వైద్య సహాయం అందించుటకు రాష్ట్రంలోనే ఎక్కడ లేనివిధంగా నూతన ఆలోచనతో తాత్కాలిక కంటైనరులను సమ్మక్క- సారలమ్మ తాడ్వాయి మండలంలో పోచాపుర్‌లో, వాజెడు మండలంలోని ఏడ్చర్లపల్లిలో నిర్మాణం చేశామన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాల ద్వారా ఈ సంవత్సరం వైద్య విద్యార్థుల అడ్మిషన్ కౌన్సిలింగ్ తదుపరి జిల్లాలో సెప్టెంబర్ మాసంలో ఎంబిబిఎస్. మొదటి సంవత్సరం తరగతులు నిర్వహించడానికి ప్రత్యేక వైద్య నిపుణులు జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, ఆర్తోపెడిక్స్, చెవి, ముక్కు, గొంతు, కంటి, పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు, ఇతర ప్రత్యేక భోధన విభాగాలు, అధునాతన తరగతి గదులు, ల్యాబ్, లైబ్రరి, లెక్చర్ హాలులు, విద్యార్థులకు నివాస వసతి తో సహ అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగినదనీ జిల్లాలో వైద్య విద్యను అభ్యసించుటకు వచ్చే నూతన విద్యార్థులకు ఆహ్వానిస్తున్నామన్నారు. సమ్మక్క-సారక్క గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం కోసం 337ఎకరాల భూమి కేటాయింపు చేయడం జరిగినదని, ఈ నెలలో అడ్మిషన్లు చేపట్టి, వచ్చే నెలలో మొదటి బ్యాచ్ ప్రారంభం కానున్నదన్నారు. జిల్లా గ్రామీణ అభివద్ధి శాఖ ద్వారా గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో చేపట్టిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్స్ జిల్లాలో స్వయం సహాయక సంఘాల ద్వారా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో, బొగత వాటర్ ఫాల్స్ దగ్గర ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ఆపద్బాంధవుడు..! ఉపాధ్యాయునిగా రాణిస్తూ

- అడవి బిడ్డలకు అండగా 'అమ్మ' సొసైటీ ద్వారా

- గిరిజనులకు అపన్నహస్తం స్ఫూర్తి నింపుతున్న కృష్ణబాబు





నవతెలంగాణ-వెంకటాపురం

చిన్నతనం నుంచి పల్లె వాతావరణంలో పెరిగిన ఆయనకు గ్రామీణుల కష్టాలు బాగా తెలుసు. ఆపదలో ఉన్న పేదలకు, అభాగ్యులకు అండగా నిలిచి తన వంతు సేవ చేయాలనుకుంటాడు. ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా సేవలందిస్తూ మరోవైపు సామాజిక సేవ రంగంలో నిలుస్తున్న పీర్ల కృష్ణబాబుపై ప్రత్యే క కథనం.

సామాజిక సేవలో అడుగులు వేస్తూ ఎక్కడ కష్టమొచ్చిన నేను ఉన్నా అంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములుగు, ఆదిలాబాద్, తూర్పుగోదావరి ఏజెన్సీలో గిరిజనులు, గిరిజ నేతర, ఏజెన్సీ ప్రజలకు భరోసా కల్పించేలా, అమ్మ, సొసైటీ ద్వారా అపన్న హస్తం ఇస్తూ స్ఫూర్తి నిస్తున్నాడు. వాజేడు మండలాని చెందిన పీర్ల కృష్ణబాబు మండల కేంద్రంలో నివాసముంటూ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్నాడు. భార్య స్వరూపారాణి కూడా ప్రభుత్వ ఉపాధ్యాయురాలే... ఉద్యోగంతో పాటు భార్యాభర్తలు ఇద్దరు కలిసి సమాజానికి తమవంతు సాయం చేయాలనుకున్నాడు. పేదలకు సహాయపడేలా ప్రణాళికను వేసుకున్నాడు. మిత్రులతో కలిసి' అమ్మ' (ఆదివాసి మిత్రుల మానవతా అసోసియేషన్) సేవా సంఘాన్ని 2019లో ఏర్పాటు చేశాడు.

ఆశయం ముందు అలసట ఎరుగని వ్యక్తి....

అడవులు, గుట్టలు సైతం అలసట లేకుండా మైళ్ల దూరం నడిచి వెళ్లాడు. వాజేడులో దాదాపు 16 కిలోమీటర్ల దూరం ఉన్న గుట్టలపై పెనుగోలు గిరిజన గ్రామానికి కాలినడకన వెళ్లి ఇరవై కుటుంబాలకు సహాయం అందించాడు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తూర్పుగోదావరి జిల్లా చింతూరు, వర రామచంద్రాపురం మండలాల్లోని కొండారెడ్డి గ్రామాలకు ఎత్తైన గుట్టల నెక్కి 20 మంది కుటుంబాలకు పైగా సేవలందించాడు. ఆదిలాబాద్ జిల్లా నల్లమల్ల సరిహద్దుల్లోని చెంచు గిరిజనులకు పెద్ద ఎత్తున బట్టలు నిత్యవసర సరుకులు అందించాడు. మంగపేట మండలం శనిగకుంట అగ్ని బాధితులు 45కుటుంబాలకు అప్పటి ములుగు ఎమ్మెల్యే, ప్రస్తుత పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క చేతులమీదుగా 50 వేల తో పాటు నిత్యవసరకులు, బట్టలు. అందజేశారు.

కరోనా కష్టకాలంలో ఆదుకున్న కృష్ణబాబు...

కరోనా కష్టకాలంలో ప్రజలు ఎవరు బయటకు రాని పరిస్థితుల్లో సైతం ప్రాణాలు లెక్కచేయకుండా తనవంతు సాయం అందించారు. ప్రభుత్వం లాక్‌డౌన్ విధించడంతో నిరుపేదలకు కనీసం కూలీ దొరకని పరిస్థితుల్లో కుటుంబ పోషణ భారంగా మారింది ఆ సమయంలో భరోసాగా నిలిచారు. జిల్లాలోని గిరిజన గ్రామాలకు వెళ్లి కూలి పనులు లేక ఇబ్బందులు పడుతున్న 4000మంది కుటుంబాలను గుర్తించి అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత మంత్రి సీతక్క చేతుల మీదుగా రూ నాలుగు లక్షల విలువ చేసే నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.

గోదావరి విపత్తులో...

గతంలో సంభవించిన గోదావరిలో నీట మునిగిన నిర్వాసితులకు సాయం అందించారు. మండలంలోని లక్ష్మీపురం, తురసవానిగూడెం గ్రామాల్లో 130 మందికి టేకులబోరు లో 54కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు. మండలంలో గోదావరి ముంపు ప్రాంతాల ప్రజలకు సాయం అందించారు. వెంకటాపురం మండలం బర్లగూడెం పంచాయతీ, వాజేడు మండలం కృష్ణాపురం బొల్లారం గ్రామాల్లో సాయం అందించారు. ఇటీవల కేరళలో సంభవించిన విపత్తులో జరిగిన నష్టానికి తనవంతు సహాయంగా బాధితులకు మంత్రి సీతక్క చేతుల మీదుగా రూ.50వేలు అందజేశారు. అంతేకాకుండా విద్య, వైద్య ఖర్చులకు ములుగు జిల్లా వ్యాప్తంగా నిరుపేదలకు తనవంతు సాయం అందించారు. తమ చిన్నతనం నుండి చదువుకునేందుకు పడ్డ కష్టాలు నన్ను సామాజిక సేవ వైపు మళ్లించాయన్నారు. అందుకే నిరుపేదలకు ఎలాగైనా సాయం అందించాలి అనే లక్ష్యంతో సేవా కార్యక్రమం వైపు మళ్లించాయని తను పేదల సేవకే పునరంకితమవ్వాలని ఆశిస్తున్నట్లు పీర్ల కృష్ణబాబు పేర్కొన్నారు.

మహిమాన్వితం మల్లూరు హేమాచల క్షేత్రం

నవతెలంగాణ-మంగపేట

ప్రకతి శోభతో పర్యాటకుల్ని మంత్రముగ్ధుల్ని చేయడమేగాక తనలో ఇమిడి ఉన్న వింతలతో అద్భుతాలతో మానవాళి అనువణువును ఆధ్యాత్మిక చింతనలో ముంచెత్తుతూ భక్తి పరవశ్యంలో ఓలలాడించే మల్లూరు హేమాచల క్షేత్రం నిజంగా మహిమాన్వితం. ప్రాచీన చారిత్రక వైభవంతో పాటూ ఎన్నో ప్రత్యేకతలు కలిగిన మల్లూరు హేమాచల క్షేత్రంపై 'నవతెలంగాణ' పాఠకుల కోసం ప్రత్యేక కథనం అందిస్తుంది. మండల కేంద్రం నుండి ఏడు కిలోమీటర్ల దూరంలో గల మల్లూరు గ్రామంలో గల హేమాచల క్షేత్రంపై కొలువై ఉన్నవాడే హేమాచలా లక్ష్మీనరసింహస్వామి. ఈ గుట్టపై వెలసిన స్వామి చరిత్ర అతి పురాతనమైనదిగా ఇక్కడి ఆలయ అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు రాజశేఖర శర్మలు చెబుతున్నారు. వారు తెలిపిన వివరాల మేరకు పౌరాణిక గాథలను అనుసరించి రావణుడు తన సోదరి సూర్పనకు అరణము క్రింద ఇచ్చినదే ఈ హేమాచల దండకారణ్యమని ఈ ప్రాంతంలోనే 14వేల రాక్షస సైన్యంతో కరదూషనాధులనే రాక్షసులు శ్రీరామునిచే నేలమట్టమైనారని తెలిపారు.

ఆలయ చరిత్ర : పూర్వం దిలీపకర్ణి అనే మహారాజు తన యుద్ధంలో భాగంగా ఈ అరణ్యం గుండా వెళుతూ వెళుతూ తన 76000 సైనిక పటాలముతో మల్లూరు గుట్టపై విశ్రమించాడని ఈ క్రమంలో గుట్ట అంతర్భాగంలో కొలువైన లక్ష్మీనరసింహస్వామి ఒకనాటి రాత్రి కలలో దిలీపకర్ణి మహారాజుకు కనిపించి తాను ఈ గుట్ట అంతర్భాగంలో ఉన్నానని తెల్లవారుజామున ఎక్కడైతే మెరుపు మెరుస్తుందో ఆ ప్రాంతంలో తవ్వితే తాను బయల్పడతానని చెప్పినట్లు వెల్లడించారు. కలలో స్వామి వారు చెప్పిన విధంగా గుట్టపై మెరుపు మెరీయడంతో ఆ ప్రాంతంలో సైనికులచే ప్రవహిస్తుండగా స్వామి వారు భయపడ్డారని అలా తవ్వుతున్న క్రమంలో ఓ సైనికుడి గుణపాపు పోటు స్వామివారి నాభి ప్రాంతంలో



దిగి వివిధ వర్ణములతో తీవ్రమైన రక్తస్రావం అయిందని ఆ రక్తస్రావం ఆపడానికి ఆ మహారాజు తన రాజ్యంలోని వేద పండితులను పిలిపించి యజ్ఞ యాగాలు చేయించి చందనంతో ఆ నాభి ప్రాంతాన్ని మూపించడంతో స్వామివారు శాంతించారని తెలిపారు. నాటి నుండి ఈ హేమాచల క్షేత్రంపై కొలువై భక్తులు కోరిన కోరికలను తీరుస్తూ వారి కొంగు బంగారం చేస్తున్నాడని ఈ ప్రాంత ప్రజల నమ్మకం. నేటికీ స్వామివారి నాభి నుండి చందనం రావడం గమనార్హం. ఈ నావి చందనం సేవించిన సర్వరోగ నివారణము అవ్వడమే గాక సంతానం లేని వారికి సంతానం కలుగుతుందని ప్రజల విశ్వాసం.

విశిష్టత: సశరీరుడై 9అడుగుల పొడవుతో వెలసిన లక్ష్మీనరసింహస్వామి విగ్రహం మానవ మాతని శరీరం లాగా మెత్తగా ఉండడం ఇక్కడి విశిష్టత.



చింతామణి, ఎద్దు ముక్కు జలపాతాలు : మల్లూరు ఆలయానికి స్వామివారి విగ్రహం విశిష్టతను కలిగిస్తే చింతామణి ఎద్దు ముక్కు జలపాతాలు ఈ ఆలయానికి ప్రఖ్యాతిని తెచ్చిపెట్టాయి. 24గంటలు 365రోజులు మండు వేసవిలో సైతం ప్రవహించే ఈ రెండు జలపాతాలు ఆలయానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఔషధ జాలదిగా ప్రసిద్ధిచెక్కిన చింతామణి జలాల కోసం రాష్ట్రం నలువైపుల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి రావడం విశేషం. ఆలయానికి వచ్చిన భక్తులు తమ వెంట చింతామణి జలాలు లేనిదే ఇంటికి వెళ్లరు. క్షేత్ర పాలకురాలు ద్రైత అభయాంజనేయ స్వామి విగ్రహాలు కూడా ప్రత్యేక ఆకర్షణలుగా చెప్పవచ్చు. ఇంతటి ప్రసిద్ధి చెందిన ఈ మల్లూరు హేమాచలంలో ప్రతి సంవత్సరం మే నెలలో లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు రెండు వారాలపాటు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరుగుతాయి.



ప్రజల ఆకాంక్షలకు నిలువుటద్దం 'నవతెలంగాణ'



నవతెలంగాణ దిన పత్రిక తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రయోజనాలను కాపా డటంలో ముందుంటుంది. ప్రజలను చైతన్యం చేయడంలోనే కాదు, ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియ జేయడంలో జయ ప్రదమవుతున్నది. నవతెలంగాణ దినపత్రిక తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని పదో వసంతంలోకి అడుగిడుతున్నా శుభ సందర్భంలో సంపాదకులకు, యాజమాన్యానికి, విలేకరులందరికీ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

జగన్‌మోహన్‌రెడ్డి 'తహసీల్దార్ ఆత్మకూర్)





కలం బలం నిరూపిస్తున్న పత్రిక 'నవతెలంగాణ'


దినపత్రిక అంటే నిన్న ఏం జరిగిందో రేపు ఏం జరగ బోతుందో ప్రజలకు తెలి యజేసే ధర్పనం లాంటిది. నిజాన్ని నిర్భయంగా తెలియ జేయడం ఆ పత్రికలో పని చేసే వారి ధర్మం, అలా వారు పని చేసేలా చేయడం ఆ పత్రిక యాజమాన్య ధర్మం. ధర్మాలను పాటిస్తున్న ఏకైక పత్రిక 'నవ తెలంగాణ'. తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని పదో వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా పత్రికా యజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు, పాఠకులకు, ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు, ప్రకటనకర్తలకు శుభాకాంక్షలు.

కమలాపురం రమేష్
(పెద్దాపురం మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు)









































ప్రజా పత్రిక 'నవతెలంగాణ'కు శుభాకాంక్షలు




ప్రజా పత్రిక నవతెలంగాణకు నా హదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు. అంకితభావంతో పనిచేస్తున్న విలేకరులు, సిబ్బంది ఈ పత్రికకు ఆయువుపట్టు. సమాజం పట్ల గౌరవంతో, ప్రజల పట్ల నిబంధనలతో పని చేస్తున్న పత్రిక 'నవ తెలంగాణ'. తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా పత్రిక ఉన్నతికి కారణమైన ప్రతి ఒక్కరికి అభినందనలు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను.

- ఆర్ సంతోష్ కుమార్ (ఆత్మకూరు సీఐ)











అడవిలో అందాలు.. 'ముత్యందార' సోయగాలు

నవతెలంగాణ-వెంకటాపురం

సహజసిద్ద అడవులకు నేలవైన జిల్లా పర్యాటక దామంగా ప్రసిద్ధి గాంచింది. ఇటీవల కాలంలో లక్నవరం, బొగత జలపాతం ప్రకృతి ప్రేమికులకు అమితంగా ఆకట్టుకుంటున్న తరునంలో జిల్లాలో మరో అద్భుతమైన జల పాతం వెలుగులోకి వచ్చింది. చత్తిస్ ఘడ్-తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన దట్టమైన అడవుల్లి ఎతైన గుట్టల నడుమ ఈ జలపాతం కనువిందు చేస్తూంది. వెంకటాపురం మండలం వీరభద్రవరం సమీపంలో దట్టమైన అడవుల్లోని పాండవుల గుట్టపై నుంచి గింతకు పడుతున్న ఈ జలపాతసోయగం పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఓ మోస్తరు వర్షానికే జాలువారే నీటి ప్రవాహంతో కిందున్న రాతి పొరలు కోతకు గురై జలాశయంగా ఏర్పడింది. వెంకటాపురం-భద్రాచలం ప్రధాన రహదారికి వీరభద్రవరం నుంచి సుమారు 8కిలో మీటర్ల దూరం అడవిలో కాలినడకన ప్రయానిస్తే ఈ ముత్యం జలపాతం వద్దకు చేరుకొవచ్చు. రామచంద్రాపురం నుంచి వాగులు దాటుకుంటూ వెళ్లినా ఈ జలపాతాన్ని చూడ వచ్చు. గతేడాది ఈ జలపాతాన్ని చూసేందుకు గ్రామీణ ప్రాంతంతో పాటు పట్టణ ప్రాంతం నుంచి పర్యాటకులు తరలివస్తున్నారు..









గ్రామీణ వైద్యం మరింత చేరువ

నవతెలంగాణ-తాడ్వాయి

సామాన్య ప్రజలకు సకాలంలో ఆరోగ్య సేవలు అందజేయడంలో ఆరోగ్య అధికారులు వైద్యులు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. మండల వ్యాప్తంగా 3 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 10 సబ్ సెంటర్లు ఉన్నాయి. వైద్యులు ఐదుగురు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఐదుగురు, స్టాఫ్ నర్సులు ఐదుగురు, ఏఎన్‌ఎంలు 11మంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ సీజనల్ వ్యాధుల సమయంలో జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిరంతరాయంగా ఆరోగ్య కేంద్రాల్లో ఉంటూ, ఏజెన్సీ ప్రజలకు నిత్యం వైద్యం అందిస్తున్నారు. మందులను అందుబాటులో ఉంచుకొని మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలతో ఇంట్లోనే ప్రసవాలు చేయకుండా సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు తీసుకుని వెళ్లేలా అవగాహన కల్పిస్తున్నారు.



పోచాపూర్‌లో కంటైనర్ హాస్పిటల్

మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామాలైన బంధాల, బొల్లెపెల్లి, అల్లిగూడెం, నర్సాపూర్(పిఎల్) పోచాపూర్ ఆదివాసి గిరిజన గుడాలలో మెరుగైన వైద్యం కోసం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, మంత్రి సీతక్క చొరవ మేరకు ప్రత్యేక దష్టి సారించి సుమారు రూ.7లక్షల విలువ చేసే నాలుగు పడకల కంటైనర్ హాస్పిటల్ ప్రారంభించారు. ఇక్కడ స్థానికంగా ఒక వైద్యురాలు, ఏఎన్‌ఎం, ఆశను నియమించి వైద్యం అందిస్తున్నారు. ఇప్పటి వరకు 2063 కేసులను పరీక్షించి వైద్య పరీక్షల ఆధారంగా ట్రీట్మెంట్ అందించారు. వారం రోజులకు ఒకసారి జిల్లా వైద్యాధికారి ఈ కంటైనర్ హాస్పిటల్‌ను మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సబ్ సెంటర్‌లను తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలిస్తూ పేద ప్రజలకు సేవలు అందించే విధంగా అహర్నిశలు కషి చేస్తున్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి

వర్షాకాలం అవడం వలన సీజనల్ వ్యాధులు ప్రబలి అవకాశం ఉన్నందున సీజనల్ వ్యాధులపై కలెక్టరేట్ దివాకర టిస్, డీఎంహెచ్ఓ అప్పయ్య ఆదేశాల మేరకు మండలంలోని వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు.

విధి నిర్వహణలో నీతి, నిజాయితీ, నిబద్ధతకు నిలువుటద్దం తాడ్వాయి తహసీల్దార్ తోట రవీందర్

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్

నవతెలంగాణ-తాడ్వాయి

మనిషన్నవాడు కష్టాలకు దూరంగా ఉండాలనుకుంటాడు.. మనసున్న వాడు కష్టాల్లో ఉన్న వరికి దగ్గరగా ఉండాలని అనుకుంటాడు. రెండో కోవకు చెందిన వారే తాడ్వాయి తహసీల్దార్ తోట రవీందర్. నీతి నిజాయితీతో, విధి నిర్వహణలో కచ్చితత్వంతో, సేవా దక్షతతో మండల ప్రజలకు సేవలందిస్తున్నారు. ప్రజలకు తనదైన శైలిలో సేవలందిస్తున్న తహసీల్దార్ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నారు. తహశీల్దార్ రవీందర్ విధి నిర్వహణలో నీతి, నిజాయితీ, నిబద్ధతకు నిలువుటద్దంగా ఉంటూ ప్రజల మనలను పొందు తున్నారు. వీరి సేవలను గుర్తించిన ప్రభుత్వం వారికి ఉత్తమ అవార్డు పథకాలను అందజేశారు. పనిలో నిబద్దత, మాటల్లో, చేతల్లో స్పష్టత ఉంటుందని ప్రజాతంత్రవాదులు, అభ్యుదయవాదులు, ప్రజలు కొనియాడుతున్నారు. ప్రతి ఒక్కరికి దిక్సూచిగా ఉంటూ ఉద్యోగంలో ఎలాంటి మచ్చలేని మానవతవాదులుగా ఉండటమే కాక ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కషి చేస్తున్నారని, వారి కషిని అభినందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారికి అవార్డులు ఇవ్వడం శుభపరిణామం అని ప్రజలు ప్రశంసిస్తూ,వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నారు. తమకంటూ ఏ స్వార్థం లేకుండా సమాజం కోసం పనిచేసే తత్వం, కష్టపడే వ్యక్తిత్వం గల తహసీల్దార్ తోట రవీందర్‌కు మున్ముందు ఉన్నత పదోన్నతులు పొందాలని మండల ప్రజలు ఆకాంక్షిస్తూ ఆశీర్వదిస్తున్నారు.





ఏజెన్సీ ప్రాజెక్టులపై పట్టింపేది..?

10,132ఎకరాలు...రూ.221కోట్ల ఖర్చు
పాలెం ప్రాజెక్టు పూర్తికాకుండానే ప్రారంభం
లైనింగ్ పగుళ్లు కాల్వలకు గండ్లు
2005లో రూ.120 కోట్లతో ప్రారంభం
రూ.700.21కోట్లకు చేరిన
మోడికుంట ప్రాజెక్టు అంచనా వ్యయం
తట్టమట్టి తీయకుడానే రూ.65 కోట్ల ఖర్చు
కష్టాల గ(గు)ండ్లవాగు

పాలకులు మారినా రైతుల తలరాతలు మాత్రం మారడంలేదు. తలాపునే గోదావరి నది ప్రవహిస్తున్నా రైతుల పొలాలకు చుక్కా నీరందించిన దాఖలాలు లేవు. సాగునీటి ప్రాజెక్టులను కడితే నీళ్లపారి రైతుల కష్టాలు తీరుతాయి. ఏజెన్సీ మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలోని కొన్ని ప్రాజెక్టుల్లో డబ్బులే పారుతున్నాయి. చుక్కనీరు ఇవ్వని ప్రాజెక్టు కోసం కోట్ల రూపాయలు కుమ్మరించినా ఇంత వరకు వాటిని సమీక్షించడానికి ప్రయత్నించలేదు. ఉన్నతాధికారులైనా కదులుతారనుకుంటే అది అత్యాశగానే మారింది. అనాలోచిత నిర్ణయాలు పర్యవేక్షణ లోపంతో చేపట్టిన పనులు అక్కరకు రాకుండా తయారయ్యాయి. ఎక్కడైనా నీళ్లవస్తాయనుకుంటే ఖర్చు పెడతారు. కానీ మధ్య తరహా ప్రాజెక్టుల్లో చుక్కా నీరు లేక పోయినా కోట్లాది రూపాయలు వ్యయం చేసిన తీరు విస్మయం కలిగిస్తోంది. దశాబ్దాల కాలంగా ప్రభుత్వం ఉదతా భక్తిగా ఎంతో కొంత వ్యయం చేయడమే తప్పా ఒక్క చుక్క నీటిని కూడా గిరిజన ప్రాంతాల ప్రజలకు అందివ్వలేదు. నిధులు వ్యయం చేసినా ఏమాత్రం అక్కరకు వచ్చేలా పనులు సాగడం లేదు. మూడు మధ్యతరహా ప్రాజెక్టులకు కోట్లల్లో ప్రజాధనం ఖర్చు పెట్టారు. మరో రూ.300 కోట్లకు రీడిజైన్ ప్రతిపాదనలు పంపారు.

నవతెలంగాణ-వెంకటాపురం

వెంకటాపురం మండలం మల్లాపురం వద్ద పాలెంవాగు పై 2005 సంవత్సరంలో రూ.70.99కోట్ల అంచనా వ్యయంతో పాలెం ప్రాజెక్టును ప్రారంభించారు. ఆ పనులను ఎల్ఎస్, కేవీఆర్ కంపెనీలు దక్కించుకున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే 10,132ఎకరాలు సాగునీరు అందుతుంది. వెంకటాపురం వాజేడు మండలాల్లో 13.5కిలో మీటర్లు కాలువ నిర్మాణం జరిగింది. అధికారుల ప్రణాళిక లేమి, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్మించిన మట్టికట్ట 2006, 2008లో రెండు ధపాలు గండి పడి కొట్టుకు పోయింది. దీంతో అప్పటి ప్రభుత్వానికి తీవ్ర అవినీతి విమర్శలు వచ్చాయి. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో అంచనా వేయకుండా ఇష్టారాజ్యంగా పనులు చేసిన కాంట్రాక్టర్‌పై గానీ, అధికారులపై గానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోగా తిరిగి ప్రాజెక్టు పనులను వారికే కట్టబెట్టారు. రూ.70.99కోట్ల



అంచనా వ్యయంతో ప్రారంభమైన ప్రాజెక్టు, అంచనా వ్యయం రూ.100.29కోట్ల అంచనా వ్యయం కాస్తా 2017నాటికి 221.48కోట్లకు చేరింది.. ఈ ప్రాజెక్టు పురోగతిని 2017 ఏప్రిల్ 17న పరిశీలించిన అప్పటి భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు త్వరలిగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాల్వల పనులు, ప్రాజెక్టు పనులు పూర్తిస్థాయిలో జరుగలేదు. పాలెం ప్రాజెక్టు నుంచి మరికాల పంచాయతి-రామకృష్ణాపురం మధ్యలో ప్రాజెక్టు ఎడమ కాలువ పనులు 5మీటర్లమేర జరగాల్సి ఉండగా ఆ పనులు జరుగకుండానే 2017లో హడావిడిగా ప్రారంభించారు. ప్రాజెక్టు పనులు జరుగనందువల్ల పూర్తి స్థాయిలో రైతులకు సాగునీరు అందించని పరిస్థితి నెలకొంది. దానికితోడు ప్రాజెక్టు పనుల్లో జాప్యం జరగడంతో కాలువ లైనింగ్‌లన్నీ శిథిలావస్తకు చేరుకున్నాయి. చిన్నపాటి వరుదులు వచ్చిన పాలెం ప్రాజెక్టు ప్రధాన కాలువకు గండ్లు పడటంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కాగితాలు దాటని మోడికుంట వాగు..

వాజేడు మండలంలోని కృష్ణాపురం మోడికుంట వాగుపై ప్రాజెక్టు నిర్మాణానికి 2005లో రూ.120కోట్ల అంచానా వ్యయంతో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. 2.142 టీఎంసీల నీటి మట్టం చేసి 13,591 ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యం. 0.12 టీఎంసీల నీటిని 35గ్రామాలకు తాగునీరు అందించేందుకు 1.2మీటర్ల పొడవు 44.315 మీటర్ల ఎత్తులో కట్ట నిర్మించాలని ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

తట్ట మట్టి తీయకుండానే రూ.65కోట్ల ఖర్చు..

మోడికుంట ప్రాజెక్టులో తట్ట మట్టి తీయకుండానే రూ.65కోట్లు ఖర్చు చేసింది. 2005లో రూ.118 .95 కోట్లకు గామన్ ఇండియా కంపెనీ టెండరు దక్కించుకుంది. అటవీ శాఖ అనుమతులకు రూ.62.34 కోట్లు, డీపీఆర్, భూసర్వేల ఖర్చుల కోసం రూ2.5 కోట్లు మొత్తం రూ65 కోట్లు ఖర్చు చేసింది. 2005లో రూ.118.95కోట్లు ఉన్న అంచనా వ్యయం 2018లో రూ425.16 కోట్లు, 2021లో రూ527.66 కోట్లు, ఇప్పుడు ఆ వ్యయం రూ.700.21 కోట్లకు చేరిందే తప్ప ప్రాజెక్టు పనులు నేటికీ ప్రారంభించిన దాఖలాలు లేవు. ప్రాజెక్టు పనులు ప్రారంభించి రైతులకు సాగునీరు, తాగునీరు అందించాలని వాజేడు మండల ప్రజలు కోరుతున్నారు.

కడగండ్లవాగు...

వాజేడు మండలంలోని గుండ్లవాగు వద్ద 2.580 ఎకరాల సాగునీరు అందించే లక్ష్యంతో 1977–79 మధ్య రూ.4.10 కోట్లతో పూర్తి చేసినా ఇప్పటి వరకు 100 ఎకరాలకు నీరు అందించిన దాఖలాలు లేవు 2013వరకు ఈ ప్రాజెక్టుకు రూ.30కోట్లు ఖర్చు పెట్టారు. ఈ ప్రాజెక్టులోకి వచ్చిననీరు రెండు రోజుల కంటే నీరు ఎక్కువగా నిల్వఉండదు. ఈ ప్రాజెక్టు పరిధిలో ఇప్పటికి 12 బుంగలున్నాయి. ప్రతివర్షాకాలం 100 నుండి 150 ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ప్రధాన కాల్వకు గండ్లు పడుతూనే ఉంటాయి.

పాలెం ప్రాజెక్టు పనులు పూర్తిచేయాలి

అసంపూర్తి పనులతో పనులు పూర్తి కాకుండానే ప్రాజెక్టును హడావుడిగా ప్రారంభించారు. కాలువలు అసంపూర్తిగా దర్శన మిస్తున్నాయి. ప్రతి ఏడాది కాలువకు ప్రాజెక్టు ప్రధాన కాలువలకు గండ్లు పడి రైతుల పంట పొలాల్లో ఇసుక మేటలు వేస్తున్నాయి. ప్రాజెక్టు కాలువ పనులు పూర్తి చేయాలి. కాలువ మరమ్మత్తులు చేపట్టి రైతులకు సాగు నీరు అందించాలి. ఇరిగేషన్ అధికారులు రైతులకు అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.



గ్యానం వాసు (వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షులు)

మోడి కుంట పనులు ప్రారంభించాలి

వాజేడు, వెంకటాపురం మండలాల్లో ప్రారంభించిన ఒక్క ప్రాజెక్టు పూర్తికాలేదు. పాలెం ప్రాజెక్టు పనులు పూర్తి కాకుండానే రాజకీయ లబ్ది కోసం హడావుడిగా ప్రారంభించారు. వాజేడు మండలంలోని మోడికుంట ప్రాజెక్టు పూర్తయితే గిరిజన రైతుల పొలాలు సస్యశ్యామలమవుతాయి. ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలి.



రైతుసంఘం జిల్లా అధ్యక్షులు .. చిట్టెం ఆదినారాయణ

తిరుగుబాటుకు ప్రతీక సమ్మక్క-సారక్క

నవతెలంగాణ-తాడ్వాయి

కాకతీయుల సైన్యాలతో వీరోచితంగా పోరాడి తిరుగుబాటుకు ప్రతికలుగా జాతి రక్షణ కోసం సమ్మక్క సారలమ్మ పోరాట చరిత్రను స్మరించుకోవడమే మేడారం జాతర విశిష్టత. కాకతీయ రాజులు ప్రతాపరుద్రుని కాలంలో దాని సామంత రాజ్యంగా ఉన్న మేడారం వెనక పగిడిద్దరాజు సామంత రాజుగా గిరిజనుల రాజ్యం సాగేదని, వరుసగా ఈడీళ్ల కరువు కాటకాలు రావడంతో సామ్రాజ్యమైన కాకతీయులకు కప్పం (పన్ను) చెల్లించలేమని గిరిజన రాజులు స్పష్టం చేయడంతో ఆగ్రహించిన ప్రతాపరుద్రుడు మేడారం సామంత రాజ్యంపై దండయాత్ర చేపడతాడు. యుద్ధ రంగంలో ఆరితేరిన కాకతీయ సైన్యాలను ఎదిరించడానికి పగిడిద్దరాజు నాయకత్వంలోని గిరిజన సైన్యాలు కాకతీయ సైన్యాలతో యుద్ధానికి తలపడతాయి.ప్రస్తుతం జంపన్న వాగుగా పిలవబడుతున్న నాటి సంపెంగ వాగును ఆనుకొని ఇరువైపులా వీకర పోరాటం 13వ శతాబ్దంలో జరిగినట్లు స్థల పురాణం చెబుతుంది. ఈ హెూరాహెూరీ యుద్ధంలో సర్వ సైన్యాధ్యక్షుడు అయినా పగిడిద్దరాజు సమ్మక్క భర్త కాకతీయ సైనికుల చేతిలో హతమయ్యాడు. ఇదే క్రమంలో సమ్మక్క కుమారుడైన జంపన్న కాక వికలం అవుతున్న గిరిజన సైన్యాలను చూసి భరించలేక వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు ఇదే క్రమంలో సమ్మక్క మేనల్లుడు గోవిందరాజు కూడా సైనికుల చేతిలో అర్థమవుతాడు కీలకమైన గిరిజన నేతలు నేలకొరవడంతో వీర వనితలైన సమ్మక్క సారలమ్మలు కత్తి పట్టి యుద్ధరంగంలోకి దిగుతారు.కాకతీయ సైన్యాలను చీల్చి చెండాడి రోజుల తరబడి యుద్ధాన్ని కొనసాగించారు. అయితే ధర్మ యుద్ధానికి కుడి కట్టిన కాకతీయులు సమ్మక్కను హతమార్చడానికి కుట్ర చేశారు. వెనక నుండి కత్తితో పొడుస్తారు. దీంతో కొన ఊపిరితో ఉన్న సమ్మక్క ఇద్దరు నుండి వైదొలిగి మేడారం సమీప నుండి చిలకల గట్టు పైకి వెళ్లి గుట్ట దగ్గర కుంకుమ భరిణ రూపంలో అదశ్యమైందని చరిత్ర చెబుతుంది. ఆమెను యుద్ధరంగం నుండి అనుసరించిన గిరిజన సైనికులు చెప్పినట్లు స్థల పురాణం చెప్తుంది. సమ్మక్క అదష్టమైన రోజును బండ గుర్తుగా మాఘశుద్ధ పౌర్ణమిగా భావించి ప్రతి రెండేళ్లకోసారి మేడారం జాతర నిర్వహిస్తారు.

రెండేళ్లకోసారి ఎందుకంటే..?

దేశంలో ఏ ఉత్సవానికి లేనివిధంగా కేవలం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి



రెండేళ్లకోసారి జరగడానికి కారణాలు ఏమిటని పరిశీలిస్తే పూర్వం లో గిరిజనుల ఆర్థిక స్థితిగతులు, వారి ఆచార వ్యవహారాలే కారణంగా తెలుస్తుంది. సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణ బాధ్యతను గిరిజనులు అర్తవాళ్లపై పెట్టారు. ఒక గిరిజన ప్రాంతంలో అతి వాళ్ళ నాయకుడిగా వ్యవహరించే వ్యక్తిని దౌడయ్య అంటారు. దౌడయ్య నాయకత్వంలోని పెద్ద వడ్డే దళపతి ఆర్టిబిడ్డలు డోలి వాళ్ల పాత మేడారం సామంతరాజ్యం పరిధిలోని గిరిజన దండకారణ్య ప్రాంతాల్లోని గిరిజన గ్రామాల్లోకి వెళ్లి అక్కడి గిరిజనుల వద్ద నుండి జోగురూపంలో వస్తువులు ధాన్యం, ఆవులు, గొర్రెలు, మేకలు, రూపాయలు పోగు చేసుకొని కాలినడకన తిరిగి రావడానికి కనీసం రెండేళ్లు పట్టేదని తెలుస్తుంది. తిరిగి వచ్చిన తర్వాత మాఘ శుద్ధ పౌర్ణమి రోజు జాతర నిర్వహించే వారిని గిరిజన పెద్దలు చెప్తున్నారు. ప్రస్తుతం దేశంలోని మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఛత్తీస్గఢ్ ఒరిస్సా ఆంధ్రప్రదేశ్ లోని గిరిజన ప్రాంతాలు ఒక సామంత రాజ్యంగా ఉండేవని, ఈ ప్రాంతాలలోని గిరిజన గ్రామాలన్నింటినీ సందర్శించి వారి నుండి పోగుచేసిన ధన వస్తువులతో జాతర నిర్వహించే వారిని తెలిసింది. జాతర నిర్వహించడానికి కూడా గిరిజన సాంప్రదాయం ప్రకారం ఐదో గొట్టు, మూడో గొట్టు, నాలుగో గొట్టుకు చెందిన వారు కలిసి ఈ జాతర నిర్వహించడానికి అర్హులుగా గిరిజన సమాజం నిర్దేశించింది. ఐదో కొట్టుకు చెందిన గిరిజనుల్లో ఇంటిపేర్లు ఈ విధంగా ఉంటాయి. చందా మల్యాల జజ్జన ఆలం చింత వాసం ఆగబోయిన వేంపల్లి, మూడో గొట్టు కు చెందిన గిరిజన ఇంటిపేర్లు ఈ విధంగా ఉంటాయి. సిద్ధ బోయిన, కొక్కెర, కాక తులం ఆలం దబ్బకట్ల ఇలాంటి పేర్లు వర్తిస్తాయి. ఈ పై మూడో గుర్తుకు చెందిన విరుద్ధమైన వ్యక్తుల కలయికతో అమ్మవార్లను ప్రతిష్టించే ప్రక్రియ నిర్వహిస్తారు.

1960లో రెవెన్యూ అధికారుల దాడి, జాతర స్వాధీనం

1960వరకు గిరిజన పెద్దలు దౌడయ్య నాయకత్వంలో మేడారం జాతర కొనసాగేది. గిరిజన ప్రాంతాల ప్రజల సహకారంతో వారు ఇచ్చిన ఆర్థిక విరాళాలతో గిరిజనులు జాతరను తమకు నచ్చిన పద్ధతుల్లో ఆచార సాంప్రదాయాల ప్రకారం జాతరను నిర్వహించుకునేవారు. అప్పట్లోనే ఈ జాతరకు పెద్ద ఎత్తున ఆదాయం వచ్చేది. మొత్తం ఆదాయాన్ని భాగాలుగా పంచి అన్ని గిరిజన గుడాలకు దౌడయ్య పంపిణీ చేసేవాడు. అయితే ఆదాయం వనరులు పెరుగుతుండడంతో 1960లో అప్పటి రెవెన్యూ తహసీల్దార్ తన సిబ్బందితో వెళ్లి మేడారం జాతరపై దాడి చేసి గిరిజన నుండి జాతర నిర్వహణను అప్పటి తాసిల్దారులు లాక్కున్నారు. అప్పటి నుండి 1986వరకు గిరిజనులు ఎలాంటి హక్కులు లేకుండానే రెవెన్యూ అధికారులు జాతర నిర్వహించేవారు. 1986 లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ రాష్ట్రంలోని దేవాల యాలను పూజారులకు వాటాలను చెల్లించే విధా నాన్ని రద్దు పరుస్తూ జీవిత బచ్చాలను చెల్లించే విధా నాన్ని అమలు చేయ డంతో దీనికి వ్యతి రేకంగా గిరి జన పూజా రులు సుప్రీం కోర్టుకు వెళ్లి 1 /3 వాటా ను కోర్టు డైరెక్షన్ ద్వారా సాధించుకున్నారు. అది 2002 నుండి అమలులోకి వచ్చింది.



ఐటీడీఏ పాలకమండలి జరిగేనా ?

అవినీతి అక్రమాలపై చర్యలేవి
నాలుగేండ్లు దాటినా సమావేశం ఊసేలేదు
మంత్రి ఆదేశించినా దృష్టి సారించని కలెక్టర్

నవతెలంగాణ-ఏటూరునాగారం (ఐటీడీఏ)

ములుగు జిల్లా ఏటూర్నాగారం మండల కేంద్రంలో 1986సంవత్సరంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)ను ప్రభుత్వం నెలకొల్పింది. పూర్వపు వరంగల్ జిల్లాలోని గిరిజనులను గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తున్నది. అయితే ఈ నిధులు సక్రమంగా ప్రభుత్వ పథకాలకు, గిరిజనుల అభివృద్ధికి వినియోగిస్తున్నారా, లేదా అనేది ప్రతి మూడు నెలలకు ఒకమారు నిధుల కేటాయింపు, జరిగిన అభివృద్ధి పనుల వివరాలను అధికారులతో చర్చించడానికి ఐటిడిఏ చైర్మన్ జిల్లా కలెక్టర్, మంత్రుల సమక్షంలో చర్చించడానికి పాలకమండలని ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. అయితే ప్రతి మూడు నెలలుకో మారు నిర్వహించాల్సిన పాలక మండలి రానురాను నెలలు, సంవత్సరాలు గడుస్తున్నాయి. చివరికి పాలక మండలి అనేది కనుమరుగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2019 డిసెంబర్ 20వ తేదీన ఐటీడీఏలో 60వ పాలక మండలి సమావేశాన్ని నిర్వహించారు. అధికారులు సమస్యలను పరిష్కరించాలని, సమావేశాలు మూడు నెలలకోమారు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ను మంత్రులు అప్పటి సమావేశంలో ఆదేశించారు. నాలుగేండ్లు అయినా ఇప్పటికీ కూడా అభివృద్ధిపై చర్చ సమావేశాలు జరగకపోవడం బాధాకరం. దీనివల్ల ఏ పథకం ఎటు పొతుందో తెలియని పరిస్థితి. లబ్దిదారుల సమస్యలు, వారికి అందే పథకాలు, గిరిజనుల గోడు పట్టింపులేని విధంగా మారింది. మళ్లీ అప్పటి



నుంచి ఇప్పటి వరకు సమావేశం ఊసేలేదు. సమగ్రంగా ఏ పథకం మీద కూడా చర్చలు లేవు. అధికారుల నిర్లక్ష్యంతో గిరిజన సంక్షేమశాఖ నుంచి పెద్ద మొత్తంలో నిధులు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. కనీసం వచ్చిన నిధులైన ఏ ప్రాంత గిరిజనులకు దక్కుతున్నాయో వాటి వివరాలు కూడా తెలియని పరిస్థితిలో ఉంది. అధికారులు రికార్డుల్లో మాయ లెక్కలు చూపి దోచుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అయినా ఉన్నతాధికారుల్లో స్పందన లేదు.ఐటీడీఏ పరిధిలోని 13ఏజెన్సీ మండలాలున్నాయి. అందులో 274పంచాయతీలు, 559రెవెన్యూ గిరిజన గ్రామాలుండగా 3.15లక్షల మంది గిరిజన జనాభా ఉంది. వాజేడు, వెంకటాపురం మండలాలు ములుగు జిల్లాలో కలిసినప్పటికీ గిరిజనుల విషయంలో ఐటీడీఏ భద్రాచలం నుంచి మానిటరింగ్ చేయడం జరుగుతుంది.

ఇంజనీరింగ్ శాఖలో కొనసాగుతున్న అడ్వాన్సుల పర్వం

ఐటీడీఏలో 2004లో నిధులు దుర్వినియోగం కావడంతో అప్పటి నుంచి అడ్వాన్సుల పర్వం తగ్గుముఖం పట్టింది. అడ్వాన్స్ డబ్బులు ఇవ్వరాదని పాలకులు, ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కానీ ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయకముందే కాంట్రాక్టర్లకు అడ్వాన్స్లు అందజేస్తున్నట్లు సమాచారం. అడ్వాన్స్లు ఎవరెవరికి ముట్టాయి అనే దానిపై అధికారులు విచారణ చేస్తే బట్టబయలు అవుతుంది. కానీ అది జరగడం లేదు .

ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలు

ఐటీడీఏలోని ఆయా విభాగాల్లో ఎకనామికల్ సపోర్ట్ స్కీం, డ్రైవర్అండ్ఓనర్ పథకం కింద గూడ్స్ వాహనాను సబ్సిడీ ద్వారా అందజేయడం, వైటీసీలో నిరుద్యోగులకు శిక్షణ, రైతుబంధు, ఆర్ఓఎఫ్ఆర్ హక్కు పత్రాల సమస్యల పరిష్కారం, గిరిజన పల్లెలకు కరెంటు సరఫరా, ఆశ్రమ పాఠశాలలు, వైద్య ఆరోగ్య సేవలను అందిస్తున్నారు. జీఎస్ఎం, డీఓటీ, డీఎల్ఎంఎన్టీలతో పాటు గిరిజన నిరుద్యోగులకు డ్రైవింగ్ శిక్షణ కూడా ఇస్తున్నారు. కానీ వీటిపై విచారణ లేకపోవడంతో అవినీతి అక్రమాలు ఆయా విభాగాల్లో కొనసాగుతున్నాయని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఆడిట్ లోపాలు

ఐటీడీఏ ద్వారా జమ, ఖర్చు వివరాలను ప్రతి ఏడాది అకౌంట్స్ జనరల్తో ఆడిట్ చేయించి అందులో అవినీతి అక్రమాలను సైతం బయటపెట్టాల్సి ఉంటుంది. కానీ అధికారులే చార్టెట్ అకౌంట్స్ వ్యక్తిని మాట్లాడుకొని వీరే అన్ని రికార్డులు తయారు చేసి వారికి మర్యాదలు చేసి ఫైల్స్పై క్లియర్గా ఉన్నట్లు సంతకాలు చేయించడం ఆనవాయితీగా వస్తుందని గిరిజనులు ఆరోపిస్తున్నారు.

అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి

ఐటీడీఏ పరిధిలోని ఆయా శాఖల అధికారులు గిరిజనులకు అందించే పథకాలపై సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. మంత్రులు ఐటీడీఏపై దష్టి పెట్టి గిరిజనులను అభివద్ధిలోకి తీసుకురావాలి. ఐటీడీఏలో అవినీతి అక్రమాలు కొనసాగుతున్న జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓలు స్పందించడం లేదు. దింతో నిధులు రికార్డుల్లో తప్పా క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు.

మైపతి అరుణ్కుమార్ (తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు)

శ్రమజీవుల పత్రిక నవతెలంగాణ



నేడు అనేక పత్రికలు పెట్టుబడిదారుల పత్రికలుగా ఉన్నాయి. కానీ 'నవ తెలంగాణ' శ్రమజీవుల కోసం స్థాపించిన పత్రిక, ప్రజల కోసం పోరాడే పత్రిక. వామపక్ష భావాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేసే పత్రిక, నాటి ప్రజాశక్తి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 'నవ తెలంగాణ'గా మారింది. ఈ పత్రిక శ్రమ జీవుల కూడు, గుడ్డ కోసం నిరంతరం శ్రమిస్తోంది. నవ తెలంగాణ 9ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పత్రికా యజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, విలేకరులకు, అధికారులకు శుభాకాంక్షలు.

- డాక్టర్ ధర్మ నాయక్ (మండల పశు వైద్యాధికారి)



ప్రజల పక్షాన నిలబడిన పత్రిక

ప్రజా జర్నలిజానికి కొత్త అర్థం చెప్పి ఊపిరి పోసిన పత్రిక 'నవతెలంగాణ'. ప్రజల సమస్యలను ఎలుగెత్తి పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పోరాటం చేస్తూ లక్షలాది కార్మిక, కర్షక రైతుల, పక్షాన నిలిచింది. ప్రజా పోరాట గాథలను నిజా యితీగా, నిర్భయంగా ప్రచు రిస్తుంది. నిత్యం ప్రజలను జాగతం చేస్తూ విజయ వంతంగా 9ఏండ్లు పూర్తి చేసుకుని పదో వసంలోకి అడుగిడుతున్న 'నవ తెలంగాణ' దినపత్రికకు ఉద్యమా భివందనాలు.

- అర్షం రాంకీ (కుల వివక్ష పోరాట సమితి ఆత్మకూరు మండల అధ్యక్షులు)

నికార్సైన వార్తలకు నీలువెత్తు రూపం 'నవతెలంగాణ'

నికార్సైన వార్తలకు నిలువెత్తు రూపం తెలంగాణ దినపత్రిక, ఎలాంటి ఒత్తిడికి తలోగద్దు , అవినీతి రాజకీయాలను ఎప్పటికప్పుడు ఎండు కడుతూ, న్యాయానికి ప్రాణంగా నిలిచింది. ప్రజా చైతన్యం ప్రజా పోరాటమే ప్రజల సమస్యలకు పరిష్కారం అను భావించే ప్రజా పత్రిక తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు శుభాకాంక్షలు

- ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి

నకిలీ పురుగుల మందులు విక్రయించిన షాపు లైసెన్స్‌ను రద్దు చేయాలి

ప్రతిపక్ష పార్టీల, రైతు సంఘాల డిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి

నకిలీ పురుగుల మందులు అమ్మిన యాకూబ్ షా వలీ ఆగ్రో ఏజెన్సీ లైసెన్స్ రద్దు చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంగళవారం స్థానిక తహసిల్దార్ టి.వెంకటస్వామికి ప్రతిపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అఖిలభారత రైతు సభ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ



పర్వతగిరి మండలం పెద్ద తండలోని యాకూబ్ షావలి ఆగ్రో ఏజెన్సీ నకిలీ పురుగుల మందులు అమ్ముతున్న స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే యాకుబ్‌షా వలి ఆగ్రో ఏజెన్సీ యజమాన్యం నకిలీ పురుగుల మందులు 15మంది రైతులు కొనుగోలు చేసేదాకా వ్యవసాయశాఖ అధికారులకు తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ షాపులో టీ ఫ్లవర్ చెందిన బయో కెమికల్ మందులు కొనుగోలు చేసిన రైతులు 45ఎకరాల పత్తిపై పిచ్చికారి చేస్తే ఆకులు కాయలు మాడిపోయిన పంట నష్టపోయిన రైతులకు యాకోబు షావలి ఆగ్రో ఏజెన్సీ ద్వారా ఎకరానికి ఐదు లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాకూబ్ షావలి ఆగ్రో ఏజెన్సీ యజమానిపై నామ మాత్రం కేసు పెట్టి చేతులు దులుపుకోవాలని అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జోక్యం చేసుకొని పర్వతగిరి మండలంలో ఇలాంటి సంఘటనలు పునరువత్తం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కట్ట వీరభద్రయ్య, బిసి నాయకులు దొమ్మటి వీరస్వామి, రైతు సంఘం నాయకులు కే నాగయ్య పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి : డీఐఈఓ

ఇస్లామియా కళాశాల టాపర్లకు సన్మానం

నవతెలంగాణ-వరంగల్

ఎయిడెడ్ విద్యార్థులు, అధ్యాపకులు అకాడమిక్ ప్లానింగ్‌ను పక్కాగా అమలు పర్చి ఉత్తమ ఫలి తాలు సాధించాలని వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. మంగళవారం వరంగల్ పట్టణంలోని ఇస్లామీయ ఎయిడెడ్ కళాశాలలను సందర్శించి రికార్డులను తనిఖీ చేపట్టారు. గత వార్షిక పరీక్షల్లో 80 శాతం పైగా మార్కులు సాధించిన విద్యార్థులను బహు మతులతో సత్కరించారు. మంచి మార్కులు



సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. పట్టణంలోని ఎయిడెడ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న తరగతులను, కార్యాలయ పని తీరును పరిశీలించారు. ఇంటర్ బోర్డు నిర్దే శించిన సూచనల మేరకు కళాశాల విధులు నిర్వర్తించాలని సకాలంలో సిలబస్ పూర్తి చేసేందుకుగాను తగు బోధనా సిబ్బంది నియామకం చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు ఉర్దూతో పాటు పోటీ పరీక్షల్లో సైతం శిక్షణ ఇవ్వాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. కళాశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు కోసం అధ్యాపకులు కషి చేయాలని అన్నారు. జూనియర్ కళాశాలల్లో కళాశాల టైం టేబుల్, విద్యార్థుల ఫలితాలు, అటెండెన్స్ తదితర రికార్డులను పరిశీలించారు. తనిఖీలో భాగంగా ఎయిడెడ్ కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలను సంఘాలుగా ఏర్పాటు చేయాలి

ఎంపీడీఓ శంకర్

నవతెలంగాణ-పర్వతగిరి

బాలికలను సంఘాలుగా ఏర్పాటు చేసి చైతన్యం వారిలో కల్పించాలని ఎంపీడీఓ శంకర్ అన్నారు. మండల కేంద్రంలోని మథర్ తెరిస్సా మండల సమాఖ్య అధ్యరంలో మంగళవారం కిషోర బాలికల సంఘాల గురించి వీఓఏలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.



15నుంచి19 ఏండ్లు వున్నా బాలికలను సంఘాలుగా ఏర్పాటు చేసి వారి హక్కులు, వారు పొందే విధంగా వారిని చైతన్య పరచాలని కోరారు. ఈ సంఘాలు బాల్య వివాహాలు అరికట్టడానికి, వారియొక్క ఆరోగ్య సమస్యలు పరిష్కారం కొరకు మరియు నైపుణ్యభివద్ధి శిక్షణలు పొందడానికి సంఘాల ద్వారా సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తోటకూరి క్రిష్ణమూర్తి, సిసిలు రమాదేవి, కాంతయ్య, రవీందర్ రాజు, సుధాకర్ విఓఏలు, ఎంఎస్ఓబిలు నాగమణి, భాగ్యలక్ష్మిలత పాల్గొన్నారు.

సాధారణ జ్వరాలను నిర్లక్ష్యం చేయొద్దు

నవతెలంగాణ-ఖానాపురం

వర్షాకాలంలో ప్రబులుతున్న డెంగ్యూ విషపూరిత జ్వరాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యశాఖ ఉపవైద్యాధికారి ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని అశోక్ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల, ఖానాపురం ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వైద్య శిబిరంలో ప్రభుత్వ వైద్య




కళాశాల నర్సంపేట లోని ప్రత్యేక స్త్రీలవైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు,ఎముకల వైద్య నిపుణులు, జనరల్ ఫిజిషియన్, శస్త్రవైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు పాల్గొని సుమారు 200 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అందుకు అనుగుణంగా మందులు అందించారు. గ్రామాలలో డెంగ్యూ విష జ్వరాలు ప్రబలుతున్న కారణంగా వైద్య శిబిరం ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.రాకేష్,డాక్టర్ సతీష్, డాక్టరు సునీత, ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్స్ రాంప్రసాద్ రెడ్డి, భాస్కర్,భద్రు, ఏఎన్ఎంలు విజయరాణి, రమ్య, రామ, భార్గవి, విజయ, ఆశ కార్యకర్తలతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కీస్ హై స్కూల్‌లో షీటీం అవగాహన

నవతెలంగాణ-వరంగల్

కీస్ హై స్కూల్ లో షీ టీము అవగాహన సదస్సు షీ టీం ఇన్స్పెక్టర్ సుజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ ఇన్స్పెక్టర్ అన్నారు. కీస్ హై స్కూల్, రామన్న పేట లో దాదాపు 150మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల



అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్ మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగా హన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మా యిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచు కోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యాసాగర్, వసంత లక్ష్మి, అనిస్, స్వాతి,భవ్యనాగు, షీ టీమ్ నుండి హెడ్ కానిస్టేబుల్ బి. సూర్యనారాయణ ,కానిస్టే బుల్ కే. వంశీకష్ణ ఉమెన్ కానిస్టేబుల్ సువార్త తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిసాయం

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని మరియపురం గ్రామానికి చెందిన బిట్ల మొగిలి ఇటీవల మరణించారు. అదే గ్రామనికి చెందిన రాంపీస శ్యామ్ ఇటీవలకాలంలో రోడ్ ప్రమాదంలో ఒక కాలు తొలగించారు. ఇరువురి కుటుంబాలకు సామాజిక వేత్త, కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్‌రెడ్డి ఆర్థిక సహాయాన్ని మండల నాయకులు అల్లం మర్రెడ్డి చేతులమీదుగా అందజేశారు. వీరితో పాటు మదాసీ రాంబాబు, కంధికొండ రాజు,తిరుమల రెడ్డి, దీలీప్ రెడ్డి, బిట్ల శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు గ్రామంలో యశోద కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పర్వతగిరి ఎస్సై భోగ ప్రవీణ్ కుమార్ వేడు కలను ప్రారంభించారు. ఈ క్రమంలో స్థానికులు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని చింతనెక్కొండ రాక్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోని దౌలత్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తుల వెంకన్న



ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రాజు, అశోక్, తరుణ్, తోకల అశోక్ బందేల వెంకన్న, దొనిక కొమురయ్య, ఐలేష్ యాదవ్, వడ్డే స్వామి, సాంబరాజు, శివ, విక్రమ్, శ్రీను పాల్గొన్నారు.

మహా అద్భుత కట్టడం రామప్ప దేవాలయం

రామప్ప శిల్ప సంపద రమణీయం
తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
నీటిపై తేలియాడే ఇటుకను ప్రత్యక్షంగా తిలకించిన గవర్నర్

నవతెలంగాణ-ములుగు

రామప్ప దేవాలయం మహాద్భుత కట్టడమని, దేవలయ శిల్ప సంపద రమణీయంగా ఆకర్షణీయంగా ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. మంగళవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ రామప్ప దేవాలయానికి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్,ఎస్పీ శబరిష్‌తో కలిసి రామప్ప దేవాలయానికి చేరుకున్నారు. మొదటగా రాష్ట్ర గవర్నర్ ఆలయ ప్రాంగణంలో పోలీస్‌ల గౌరవ వందనం స్వీకరించారు. దేవాలయ వేద పండితులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.రుద్రేశ్వరుడినీ దర్శించుకుని గవర్నర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ మండపంలో గవర్నర్ ను పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ప్రొఫెసర్ పాండురంగారావు రామప్ప దేవాలయం ప్రత్యేక విశిష్టత ఐనా నీటిపై తేలియాడే



ఇటుక ను ప్రత్యేకంగా గవర్నర్‌కు వివచించారు. ఆలయ చరిత్ర, శిల్పసంపద రమణీయత ఆలయ గైడ్ కూలంకషంగా గవర్నర్ కు వివరించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ మీడియా తో మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం కట్టడం, చరిత్ర, శిల్ప సంపద, ఎంతో రమణీయంగా ఉందని దేవాలయాన్ని సందర్శించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం రామప్ప హరిత కాటేజ్ లను, సరస్సును సందర్శించారు. నీటిపారుదల శాఖ ఈఈ రామప్ప సరస్సు విస్తీర్ణం ఆయకట్టు తదితర వివరాలను గవర్నర్ కు మ్యాప్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏటూరు నాగారం పిఓ చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, ఆర్డీవో సత్యపల్ రెడ్డి పాల్గొన్నారు.

మానవాళి విముక్తికి మార్క్సిజమే మార్గం

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-వరంగల్

రామన్నపేట ఏరియా రఘునాథ్ కాలనీ సీపీఐ(ఎం) కార్యాలయంలో మంగళవారం వరంగల్ జిల్లా సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. దీనికి ప్రిన్సిపాల్ గా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు బాబు వహించగా మొదటిరోజు గతి తార్కిక భౌతిక వాదం మొదటి అంశంపై సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, రెండో అంశాలపై శ్రమ దోపిడీ ఎండీ అబ్బాస్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బోధించారు. ఈ సందర్భంగా మిరియం వెంకటేశ్వర్లు అబ్బాస్ మాట్లాడుతూ సమాజంలో అనేక ఏళ్ల తరబడి ఉన్న ఈ దోపిడీ వ్యవస్థను శాస్త్రీయ పద్ధతిలో అర్థం చేసుకొని ఈ దోపిడీ వ్యవస్థను సమూలంగా నాశనం చేసి మానవాళి విముక్తి శ్రామిక జన విముక్తి చేసింది మార్క్సిజం ఈ మహాగొప్ప సిద్ధాంతాన్ని మార్క్స్, ఎంగిల్స్ అని మార్క్సిజమే ఈ మానవాళి మనుగడకు మార్గదర్శమని ప్రపంచమే చెప్పి అనేక రుజువులకు నిలబడి ఆచరణలో లెనిన్ మావో లాంటి వారు అనేక ప్రాంతాలు



విప్లవాన్ని సాధించి దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా సోషలిజాన్ని స్థాపించారని అన్నారు. సీపీఐ (ఎం) వరంగల్ జిల్లా శిక్షణ తరగతులను వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య ప్రారంభించగా ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల, ముక్కెర రామస్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, మాలోత్ సాగర్, ఎండి బషీర్ తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్

నవతెలంగాణ-పర్వతగిరి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కోల్ కత్తా డాక్టర్‌పై జరిగిన హత్యాచారం చేసిన నిందితులని తక్షణమే ఉరితీయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలో వి వాంట్ జస్టిస్ అనే నినాదాలతో విద్యార్థులతో, కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు 200మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బాగంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ పాల్గొన్నారు. అనంతరం చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ గత వారం ఆగస్టు 9వ తేదీన కోల్‌కత్తాలోని అత్యాచార ఘటన యావత్ దేశాన్ని షాక్‌కి గురిచేసిందన్నారు.ఆర్జీకర్ మెడికల్ కాలేజ్,ఆస్పత్రిలో ట్రైనీ పీజీ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న 31 ఏళ్ల యువతిపై అత్యంత దారుణంగా అత్యాచారం, చేసి హత్య చేశారన్నారు.ఈ కేసులో బెంగాల్ ప్రభుత్వం, కోల్‌కతా పోలీసులు నిర్లక్షం చేశారని,వెంటనే సిబిఐ కి అప్ప జెప్పి వైద్యురాలు కుటుంబానికి న్యాయం చేసి, దోషులను పట్టుకుని ఈ సంఘటన పై సమగ్ర విచారణ జరిపి, దోషులను



కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్, ఎస్ఎఫ్ఐ పర్వతగిరి మండల గర్ల్స్ కన్వీనర్ శ్రీజ, పర్వతగిరి మండల కమిటీ రమ్య శ్రీ,అద్విక, దీక్ష, నాయకులు సిద్ధు, దామసాని సంతోష్ కుమార్, రామసాని సుమంత్,రాచా ప్రదీప్, అఖి, వేల్పుల చరణ్, మండల రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

విధులకు హాజరుకాని డాక్టర్లపై చర్యలు తీసుకుంటా

- రాయపర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు వనజ
- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-రాయపర్తి

గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలో విధులు నిర్వహించే డాక్టర్లు అలసత్వం వహించి విధులకు గైర్హాజరు ఐతే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు వనజ అన్నారు. గత ఆదివారం మండలంలోని 11 పల్లె దవాఖానాలో డాక్టర్లు విధులకు హాజరు కాకపోవడంతో "పల్లె దవాఖానాలకు అస్వస్థత" అనే కథను "నవతెలంగాణ" పత్రికలో ప్రచురితమయ్యింది. దాంతో వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక వైద్యురాలు మండలంలోని ప్రతి పల్లె దవాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్ తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విధులకు హాజరుకాని డాక్టర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



నవతెలంగాణ ఎఫెక్ట్

దవాఖానాల్లో పనిచేసే సిబ్బంది విధులు నిర్వహించే విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యాన్ని అందించడానికి పల్లె దవాఖానాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సదుద్దేశంతో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలను ప్రజలు సైతం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమెతోపాటు డాక్టర్ మచ్చ సురేష్, తదితరులు ఉన్నారు.

మంత్రి సీతక్క స్ఫూర్తితో ప్రజాసేవ చేస్తా

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరసరి సూర్య

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర పంచాయతీరాజ్ గిరిజన అభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దానసరి అనసూయ సీతక్క తనయుడు ధనసరి సూర్య తల్లి మాటలు అనుసరిస్తూ అనేక సేవా కార్యక్రమంలో ముందు నిలుస్తున్నాడు. తల్లి గత 20ఏండ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమం దష్టిలో పెట్టుకొని తాను కూడా పేద ప్రజలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ములుగు జిల్లాతో పాటు ఇతర నియోజక వర్గాల్లో కూడా సేవా కార్యక్రమాలు చేస్తూ యువతను చైతన్య పరుస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నాడు. అందులో భాగంగానే ఇటీవల మంగపేటలో ఉన్న ఏజెన్సీ ప్రజలకు విష జ్వరాల బారిన పడుతున్నా నేపథ్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించి అక్కడి ప్రజలకు అండగా నిలిచాడు.ములుగులో యువకులకు క్రీడపరంగా రూరల్ టాలెంట్ హంట్ అనే క్రికెట్ టోర్నమెంట్‌ను మొట్టమొదటిసారిగా ములుగులో నిర్వహించి అందులో నుండి ఒక నలుగురు



యువకులకు హైదరబాద్ క్రికెట్ అసోసియషన్ లో సెలెక్ట్ అయ్యే విధంగా కృషి చేశారు. సూర్య సహకారంతో సమ్మర్ క్రీడా క్యాంప్ నిర్వహించి 150 మంది యువతీ యువకులను ప్రోత్సహించారు. గ్రామీణ యువతను ప్రోత్సహించే విధంగా క్రీడాకిట్లు అందించడం, వారిని చదువు పట్ల ప్రోత్సహించడం వారికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తూ తల్లి సీతక్క మార్గంలో నడుస్తున్నాడు.

అభివృద్ధి పనులను పరిశీలించిన సీడీఎంఏ

నవతెలంగాణ-వరంగల్

కుడా పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సీడీఎం ఏవీపీ గౌతం అన్నారు. కాకతీయ పట్టణాభివద్ధి సంస్థ (కుడా) ఆధ్వర్యంలో ఉనికి చెర్ల వద్ద ఏర్పాటు చేసిన యునీ సిటీ వెంచర్, మడిపల్లి వద్ద ఏర్పాటు చేసిన మా సిటీ వెంచర్, వరంగల్ నగరంలోని ఓ సిటీ వెంచర్‌తో పాటు ఇన్నర్ రింగ్ రోడ్డు, కాళోజీ కళా క్షేత్రంతో పాటు నయీంనగర్‌లో నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో రాష్ట్ర కమీషనర్ ఫర్ డైరెక్టరెట్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ)వి పి గౌతమ్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్(పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ డా.అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు.

రాష్ట్ర గవర్నర్ పర్యటనను స్వాగతిస్తున్నాం

తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్

నవతెలంగాణ-తాడ్వాయి

తెలంగాణ రాష్ట్రానికి గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించి మొదటిసారి ములుగు సమ్మక్క- సారలమ్మ జిల్లాని సందర్శిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ స్వాగతిస్తున్నామని అన్నారు. గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ములుగు జిల్లాకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పట్టవు ఉపేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోనే ఐదవ షెడ్యూల్డ్



ఆదివాసీల కోసం ప్రత్యేక రాజ్యాంగంగా గుర్తించే వారికి ప్రత్యేక హక్కులు, చట్టాలు భారత రాజ్యాంగంలో కల్పించిన ఆధారంగా 1/70 చట్టం (భూ బదలాయింపు నిషేధిత చట్టం), పేసా చట్టం, ఐదవ షెడ్యూల్డ్ ఏరియాలో విద్య, ఉద్యోగ,ఆర్థిక,సామాజిక, సేవా రంగాలలో స్థానిక ఆదివాసీలకు 100% రిజర్వేషన్ కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనీ సమీకత గిరిజన అభివద్ధి సంస్థలలో 29 ప్రభుత్వ శాఖలను బలోపేతం చేసి గిరిజన ప్రాంతాల అభివద్ధికి తోడ్పాటును అందించాలని తెలిపారు. 29 ప్రభుత్వ శాఖలలో సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ప్రాజెక్టు అధికారి(పిఓ) చేతిలో ఉండాలని కోరారు. సమీకత గిరిజన అభివద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి చేతిలో ఏజెన్సీ ప్రాంత సమస్యలపై, సివిల్ తగాదాలపై ఎగ్జిక్యూటివ్ జ్యూడిషియల్ పవర్ కూడా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, జాతీయ కో కన్వీనర్ పోడెం రత్నం, రాష్ట్ర మాజీ అధ్యక్షులు వట్టం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ ఉపాధ్యక్షులు కబ్బాక శ్రావణ్, రాష్ట్ర కార్యదర్శి వట్టం కన్నయ్య ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోటి రవి, ములుగు జిల్లా తుడుందెబ్బఅధ్యక్ష, కార్యదర్శులు వట్టం జనార్దన్, చందా మహేష్, తుడుందెబ్బ నాయకులు చింత శ్రావణ్ కుమార్, శ్రావణ్ కుమార్, సురేష్, సమ్మయ్య, సువర్ణపాక వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులదరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

రాష్ట్ర గవర్నర్ గ్రీవెన్స్‌సెల్ లో ములుగు జర్నలిస్టుల వినతి

నవతెలంగాణ-ములుగు

జర్నలిస్టుల సమస్యలపై ములుగు జిల్లా పాత్రికేయుల ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవావర్మకు మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన గవర్నర్ గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని విలేకరులు 15సంవత్సరాలకు పైగా ఇళ్లు,ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నారని, గత రెండేండ్ల క్రితం సుప్రీంకోర్టు జర్నలిస్టులకు సానుకూలంగా తీర్పు ఇచ్చిన ప్పటికీ గత ప్రభుత్వం ఇంటి



స్థలాలను ఇవ్వక పోవడంతో నిరాశ చెందామన్నారు. డిసెంబర్ 2023లో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులలో మళ్ళీ ఆశలు చిగురించాయని, ములుగు జిల్లా కేంద్రంలో, ఆయా మండల పరిధిలలో పని చేస్తున్న పాత్రికేయులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, అక్రెడిటేషన్లతో సంబంధం లేకుండా జే.హెచ్.ఎస్ పథకం కింద అర్హులైన జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులన్నింటిలోనూ వైద్య సేవలు అందించేలా కషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జంగిలి కోటేశ్వరరావు, పిట్టల మధుసూదన్, గుర్రపు శ్రీధర్, జినుకల ప్రభాకర్, ఎనగందుల కొమురయ్య, చుంచు రవి, గండ్రకోట విష్ణు,దూడబోయిన రాకేష్, జాలిగపు శ్రీనివాస్, నర్ర రఘువీర్, తిరుమల్ రెడ్డి, చుంచు రమేష్, సంఘ రంజిత్, ఆవుల వెంకన్న, చల్లగురుగుల రాజు, కోనూరు మహేందర్,గుగ్గిళ్ళ సజన్, పొన్నాల స్వామి, కంచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

పహాణి ఆధారంగా రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ములుగు జిల్లా మండలం ములుగు,జంగాలపెల్లి యూనియన్ బ్యాంకు ముందు రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా పహాణి నకల్ ఆధారంగా రెండు లక్షల లోపు రైతులందరికీ బ్యాంకు రుణాలు, పంట రుణాలు మాఫీ చేయాలని మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కన్వీనర్ ఎండి అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం




రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండులక్షల లోపు రుణాలన్నింటిని మాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించి ఎన్నికల తర్వాత కేవలం 40శాతం మంది రైతులకు మాత్రమే రుణాలు మాఫీ చేసి అందరికీ మాఫీ చేసినవని చెప్పుకుంటూ రైతులను మభ్యపెడుతూ రైతులను మోసం చేసినారు అని అన్నారు. యూనియన్ బ్యాంకు పరిధిలో ఎక్కువ పాని నకల్ ఆధారంగా తీసుకున్న రైతులు గిరిజన రైతులు అదేవిధంగా రెండు లక్షల లోపు తీసుకున్న రైతులు కేవలం 100కు 40 శాతం మంది మాత్రమే రైతుల రుణాలు మాఫీ అయినయ్ అన్నారు. రైతులను రైతుల రెండు లక్షల రూపు రుణాలు మాఫీ చేయాలని పహాని నకల్ ఆధారంగా రుణాలు మాఫీ చేయాలని మాఫీ మాఫీ చేయని యెడల రైతులందరినీ సమీకరించి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో సమరశీల పోరాటాలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించడం జరిగింది. అనంతరం బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రాజిరెడ్డి,సుంకరి రఘు, రహీం పాష,తోట శాంతమ్మ, వట్టం సమ్మయ్య,కొట్టెం లింగుస్వామి,చిడం లక్ష్మివాసం రమేష్,గాందర్ల లక్ష్మి,చిట్ల కుమారస్వామి, నారాయణ, నర్సయ్య, మరియు రైతులు పాల్గొన్నారు.

గవర్నర్ ములుగు పర్యటనలో అపశ్రతి

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తొలిసారి రాష్ట్రంలో అధికారిక పర్యాటన చేపట్టిన సంగతి తెలిసిందే. పర్యాటనలో భాగంగా మంగళవారం ఆయన ములుగు జిల్లాకు వెళ్లారు. అయితే అక్కడ ఓ అనుకోని సంఘటన చోటు చేసు కుంది. గవర్నర్ పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీ యమైన సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రే హౌండ్స్‌తో అధికారులు ముందస్తుగా భారీగా ఏర్పాట్లు చేశారు. భారీ సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు.



అయితే భద్రత నేపథ్యంలో వెంకటాపూర్ మండలంలోని దట్టమైన అడవిలో విధుల్లో ఉన్న గ్రేహౌండ్ పోలీస్ కానిస్టేబుల్ గుండ్ల ప్రశాంత్ అనే వ్యక్తిని పాము కాటు వేసింది. దీంతో అతను తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన తోటి సిబ్బంది హుటాహుటున కానిస్టేబుల్‌ను ములుగు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి వరంగల్‌కు తరలించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నవతెలంగాణ 10
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం ఆగస్టు 28, 2024 www.navatelangana.com



వరంగల్‌కు హైడ్రా లాగే వాడ్రా కావాలి

ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షుడు పుల్లూరు సుధాకర్

నవతెలంగాణ-సుబేదారి

హైదరాబాద్ లోని హైడ్రా వ్యవస్థలాగే వరంగల్ నగరానికి వాడ్రా వ్యవస్థను కోరుతూ హన్మకొండ టిజిఒ. భవన్‌లో ఫోరంఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షుడు పుల్లూరు సుధాకర్ ఆధ్వర్యంలో పౌర సంఘాలు, మేధావుల సమావేశం నిర్వహించారు. పుల్లూరు సుధాకర్ సభకు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నగరాల అస్తవ్యస్త విస్తరణ, చెరువులు, నాలాలలో వెలసిన అక్రమ నిర్మాణాలు నగర పర్యావరణ వ్యవస్థను ధ్వంసం చేసి వరదల వంటి పెను విపత్తులకు కారణమవుతుందన్నారు. వరంగల్ నగరంలో చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురయ్యాయని ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడానికి హైడ్రా లాంటి స్వతంత్ర వ్యవస్థ వరంగల్‌కు అవసరముందన్నారు. వరంగల్ నగర ప్రత్యేక పరిస్థితులకనుగుణంగా వాడ్రాలో నిబంధనలు పొందుపరచాలన్నారు. నాలాలపై పెద్ద ఆక్రమణల్ని తొలగిస్తూ అదే సమయంలో పేదల, మధ్య తరగతి ప్రజలకు ప్రయోజనాలకు భంగం కలగకుండా వాడ్రాలో నిబంధనలు రూపొందించాలన్నారు. వాడ్రా నివేదిక ఎలా ఉండాలో వివరిస్తూ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ ఉద్యమకారుల వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ రాజకీయ నాయకుల, అధికారుల ఒత్తిళ్లకు తలొగ్గని విధంగా వాడ్రా నిర్మాణం ఉండాలన్నారు. చట్ట వ్యతిరేకంగా అనుమతులిచ్చిన అధికారులను, వాటి వెనక ఉన్న రాజకీయకులపై కఠిన చర్యలుండాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం, జనవిజ్ఞాన వేదిక లక్ష్మారెడ్డి చెరువుల పరిరక్షణ పర్యావరణ అంశాలను వివరించారు. ఈ సమావేశం హైడ్రా ఏర్పాటుకు ముఖ్యమంత్రికి అభినందనలు తెలుపుతూ తమ మద్దతును ప్రకటించింది. ఈసందర్భంగా చేసిన తీర్మానాలను ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించారు. ఈసమావేశంలో తిరునహరి శేషు, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ప్రతినిధులు పెరుమాళ్ళ లక్ష్మణ్, శ్రవణ్ కుమార్, వేణు, ప్రొఫెసర్ విజయబాబు, అనుమాండ్ల విద్యాసాగర్, జి.యాదగిరి, రాజ్‌మోహన్‌రావు, మండల వరశురాములు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. ఇతర సమాచారం కోసం ఫోరం ఫర్ బెటర్ వరంగల్ హన్మకొండ హనుమకొండ జిల్లా. అధ్యక్షులు పుల్లూరు సుధాకర్ సెల్ నెం 9849455843, 2-7-272 ఎక్సైజ్ కాలనీ హనుమకొండ లో సంప్రదించాలని కోరారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

ఎంపీడీవో ఫణీచంద్ర

నవతెలంగాణ-శాయంపేట:



మహిళలు సామాజిక, రాజకీయ రంగాలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీవో ఫణీచంద్ర అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో వివోఏ, డ్వాక్రా మహిళలకు సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. మహిళలు పలు అంశాలలో అభివృద్ధి చెంది తగిన గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. సామాజిక కార్యకర్త అనితారెడ్డి మాట్లాడుతూ గతంలో వివక్షతకు గురైనటువంటి మహిళలు ఎంతోమంది ఉండేవారని, ఇప్పుడు వివక్షత అనేది లేదని, అందరం సమానమనే భావనతో ముందుకు సాగాలని సూచించారు. పురుషులతో సమానంగా ఉంటూ, మహిళా సాధికారతతో ముందుకు సాగాలన్నారు. ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం భాగస్వామ్యంతో వివిధ సంస్థల సహకారంతో సంయుక్తంగా అనేక అంశాలతో మహిళలు అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు. కుటుంబ పోషణలో ముఖ్యపాత్ర పోషించేది కేవలం మహిళలని, గ్రామాలలో, మండలాలలో, జిల్లాలలో కూడా మహిళలు మగవారితో పాటు సమాన స్థాయిలో చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఏపీవో కీర్తి అనిత, ఏపీఎం శ్రీధర్ రెడ్డి, టీసీఐ ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ప్రాజెక్టు మేనేజర్ అనుముల శ్రీనివాస్, కోఆర్డినేటర్ అక్కల రమేష్, పీయూ మేనేజర్ మానస చౌదరిలు పాల్గొన్నారు.

గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలి

ఎస్సై ఎ.సురేష్

నవతెలంగాణ-వేలేరు:



గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని వేలేరు ఎస్సై ఎ.సురేష్ తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లా డుతూ రోడ్ మీద, ప్రజలు నడిచే దారిలో ఇరుకైన వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేయరాదన్నారు. మండపం వద్ద కనీసం ముగ్గురు వాలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని, గణేష్ మండపం వద్ద నిర్వహించే వాలంటీర్ల పేర్లను మండపం వద్ద ఒక పుస్తకంలో నమోదు చేయాలని, మండపాలను గాలి, వానకు కూలిపోకుండా పకడ్బందీగా నిర్మించాలన్నారు. మండలంలో ఎలాంటి మండే పదార్థాలు టపాసులు ఉంచరాదని, మండపం పక్కన ఒక డ్రమ్ములో నీటిని అందుబాటులో ఉంచాలన్నారు. మండపం వద్ద కేవలం చిన్నపాటి ఒకటి, రెండు బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని, డీజేలకు అనుమతి లేదని, చిన్న బాక్సులు, మైకు కొరకు స్థానిక ఏసీపీ అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. మండపం ఏర్పాటు చేసిన స్థలం యొక్క యజమాని అనుమతి, విద్యుత్ శాఖ అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. అధిక శబ్దం వచ్చేలా పాటలు పెట్టరాదని, అలాగే భక్తి పాటలను మాత్రమే ప్లే చేయాలన్నారు. రాజకీయ ప్రసంగాలు, స్లోగన్స్ లేదా ఏవ్యక్తిని, వ్యక్తుల సమూహాన్ని రెచ్చగొట్టేలా లౌడ్ స్పీకర్లను ఉపయోగించకూడదన్నారు. మండపం వద్ద మద్యపానీయాలు, జూదం లేదా ఏదైనా ఇతర చట్టవిరుద్ధమైన సంఘ వ్యతిరేక పనులకు అడ్డాగా ఉపయోగించరాదని, మండపం పైకప్పును టార్పాలిన్లతో కప్పాలన్నారు. జంతువులు మండపాలలోకి ప్రవేశించకుండా ఉండాలి. మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ టీవీలు అమర్చుకోవాలని, ఏదైనా అత్యవసరం నిమిత్తం డయల్ 100కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలన్నారు. పై నిబంధనలు అతిక్రమించిన వారికి చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కేయూకి రెగ్యులర్ వీసీని నియమించాలి

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

ఎబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించి కాకతీయ యూనివర్సిటీలో ఉన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు కాకతీయ యూనివర్సిటీలో మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీకి రెగ్యులర్ వీసీని నియమించి యూనివర్సిటీలో ఉన్న సమస్యలనీ పరిష్కరించాలన్నారు కాకతీయ యూనివర్సిటీలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. అ పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిదంగా వివిధ డిపార్టుమెంట్లలో ఉన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. విద్యార్థులు ఉంటున్న హాస్టల్స్‌లో అనేకమైన సమస్యలు ఉన్నాయని ఎన్నోసార్లు యూనివర్సిటీ అధికారులకు విన్నవించినా యూనివర్సిటీ అధికారులు స్పందించడం లేదన్నారు. హాస్టల్స్ లో ఉన్న సమస్యలన్ని పరిష్కరించాలన్నారు ఈ సమావేశంలో ఏబిఎస్ఎఫ్ కేయూ నాయకులు భరత్ రాజ్, అశోక్, రత్నాకర్, కిరణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

నందనం సొసైటీలో మొబైల్ ఎటీఎంను ప్రారంభించిన మార్నేనీ

నవతెలంగాణ- ఐనవోలు



మండలంలోని నందనం రైతు సేవా సహకార సంఘంలో మంగళవారం నిర్వహించిన పాలక వర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా బ్యాంక్ ఆవరణలో ఏర్పాటు చేసిన మొబైల్ ఏటీఎంని నాబార్డ్ సీజీమ్ సుశీల చింతలతో చైర్మన్ ప్రారంభించి మొదటిసారిగా నందనం సొసైటీకి విచ్చేసిన నాబార్డ్ సీజీమ్ సుశీల చింతలని పాలకవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సంఘం యొక్క లావాదేవీలు లోన్ రికవరీ, బంగారం రుణాలు డిపాజిట్లపై, ఎస్ఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన ఫంక్షన్ హాల్ పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంక్ సీఈఓ వజీర్ సుల్తాన్, సొసైటి సీఈఓ సంపత్, పాలక వర్గం సభ్యులు బుచ్చిరెడ్డి, పద్మ,ఎలేంద్ర, రామచంద్రయ్య, ఎశాబ్, కుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



చెక్కుల పంపిణీ కార్యక్రమంలో. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ- ఆత్మకూరు

పార్టీలకతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆత్మకూరు మండలానికి చెందిన 52 మంది లబ్ధిదారులకు రూ.52 లక్షల 6 వేల 32 విలువ గల కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను, 18 మంది లబ్ధిదారులకు రూ.4 లక్షల 22వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను, దామెర మండలానికి చెందిన 16 మంది లబ్ధిదారులకు రూ.16 లక్షల 1856 విలువగల కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు,18 మంది లబ్ధిదారులకు రూ.5 లక్షల 40 వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ సీఎం అర్ఎఫ్ పేద ప్రజలకు వరమని, గతంలో ఎమ్మెల్యే, ఎంపీల కార్యాల యాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని. నేడు లబ్ధిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందన్నారు. పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలు నిలుస్తున్నాయన్నారు. . కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా 814 మంది లబ్ధిదారులకు రూ.8 కోట్ల 14 లక్షల 94 వేల424 కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కులను, 609 మంది లబ్ధిదారులకు రూ.కోటి 93 లక్షల 61 వేల 600 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పంపిణీ చేశాన్నారు. ఇప్పటివరకు పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1423 మంది లబ్ధిదారులకు రూ.10 కోట్ల 8 లక్షల 56 వేల 249 విలువ గల చెక్కులను పంపిణీ చేశామన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం సహాయ నిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ, అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం, సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రతి పేదవాడిని ఆదుకోవాలనే సంకల్పంతో గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా మంజూరు చేసి అందించిన సీఎం రేవంత్‌రెడ్డికి లబ్ధిదారుల తరపున ధన్యవాదాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ జడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్లు పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు జయపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎండి ఖాజా, సోషల్ మీడియా కన్వీనర్ ఉడుత రాజేందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు ఇన్సూరెన్స్ సంస్థలకు ఇవ్వరాదు

హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా

అడ్వయిజరీ కమిటీని నియమించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్

నవతెలంగాణ-సుబేదారి



తెలంగాణ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డులో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను టెండర్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలనే ప్రతిపాదనను విరమించుకోవాలని, వెల్ఫేర్ బోర్డు అడ్వయిజర్ కమిటీని నియమించి నిధులు దుర్వినియోగం కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు భవన నిర్మాణ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. నిర్మాణ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. సీఐటీయూ జిందాబాద్, అడ్వయిజరీ కమిటీని ఏర్పాటు చేయాలి, ఇన్సూరెన్స్ కంపెనీలను టెండర్లకు పిలవరాదు అంటూ పెద్ద ఎత్తున దారి పొడుగున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట గంటపాటు నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. ఈ ధర్న కార్యక్రమానికి హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది భవన, ఇతర నిర్మాణ కార్మికులు 54 వృత్తుల్లో పనులు చేస్తున్నారని, వీరంతా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన అట్టడుగువర్గాలకు చెందిన పేదలని తెలంగాణ రాష్ట్రంలో 2007లో వెల్ఫేర్ బోర్డును ప్రకటించి 2009 నుండి భవన నిర్మాణ కార్మికులకు 11 రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, వీరికి చెందిన సంక్షేమ పథకాల అమలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలనే ప్రయత్నం చేస్తూ టెండర్లకు ఆహ్వానిస్తున్నారని, ఆప్రతిపాదనలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది పేర్లు నమోదు చేసుకుంటే 15 లక్షల మందిని మాత్రమే రెన్యూవల్ చేయడం ద్వారా మిగతా పది లక్షల మంది సంక్షేమ పథకాలకు దూరం చేయడమే ప్రభుత్వ ఉద్దేశంగా కనబడుతుందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్మికులకు కొత్త పథకాలు ప్రవేశపెడతారని ఆశపడ్డారని, కాని ఉన్న పథకాలను ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టి ప్రభుత్వం బాధ్యతల నుండి తప్పుకోవాలని చూడడమేంటని ఆయన ప్రశ్నించారు. నిర్మాణ కార్మికులతో ఎటువంటి సంబంధం లేనటువంటి గిగ్ వర్కర్స్ పదివేల మందిని భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డులో మెర్జ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, తక్షణమే దాన్ని ఉపసంహరించుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు. లేబర్ అడ్డాలలో మౌళిక వసతులను కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌ని పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డీఆర్‌వోకు అందజేశారు. ఈధర్నా కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న, ఆఫీస్ బేరర్స్ పుల్ల అశోక్, ఆలకుంట యాకయ్య, కూస రాజేష్, లింగమూర్తి, ఆలకుంట మల్లయ్య, వల్లెపు రాజు, సుధాకర్, రాసమల్ల వెంకటేష్, ప్రభాకర్, సూర్యనారాయణ, ఆర్.వెంకటేశ్, బొమ్మగాని వనజ, ఉడుత శ్రీవాణి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



విధులకు హాజరు కాని హాస్టల్ వార్డెన్స్‌ను సస్పెండ్ చేయాలి: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-నయీంనగర్

హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ, బీసీ హాస్టల్ వార్డెన్లు రెగ్యులర్‌గా విధులకు హాజరు కాని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్‌లు అన్నారు. మంగళవారం నగరంలోని రామ్‌నగర్ లో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ హాసళ్ల వార్డెన్లు విధులకు రెగ్యులర్‌గా హాజరు కావడం లేదన్నారు, పొద్దున వచ్చి 30 నిమిషాలు 20 నిమిషాలు ఉండి మళ్లీ వెంటనే ఇంటికి వెళ్తున్నారన్నారు, విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలోని కొన్ని హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదన్నారు. విద్యార్థులు కొత్త అడ్మిషన్ల కోసం హాస్టల్‌కు వస్తే వార్డెన్స్ అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాయంత్రం వేళ కూడా సరిగా వార్డెన్‌లు విధులకు హాజరు కావడం లేదన్నారు, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ హాస్టల్స్ ను సర్వే చేసినప్పుడు ఎవరు కూడా అందుబాటులో లేరని, హాస్టళ్లలో ఉన్నటువంటి సమస్యలను వార్డెన్లకు చెప్పుదామంటే కూడా వారు స్పందించకుండా రెగ్యులర్‌గా హాస్టల్‌కి రావడం లేదన్నారు. ఈ విషయంపై గతంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అయినా కూడా వార్డెన్ల తీరు మార్చుకో లేదన్నారు. ఈవిషయంపై తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్‌ను సందర్శించి విధులకు హాజరు గాని వార్డెన్‌లను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. లేదంటే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈసందర్భంగా వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బి.రెడ్డి జశ్వంత్, పురుషోత్తం, సాయికుమార్, సాయి, సందీప్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

లబ్దిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-నయీంనగర్

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ నివాసంలో మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. హనుమకొండ కుమార్ పల్లికి చెందిన మోహినమ్మకు రూ.40 వేలు, పాలకుర్తి మండలం, గూడూరు కు చెందిన మారేపల్లి ప్రభాకర్ కు రూ.60వేలు, రఘునాథపల్లి మండలానికి చెందిన హైమకు రూ.48 వేలు, కాజీపేట మండలం, రాంపూర్ కు చెందిన అశోక్‌కు రూ.20 వేలు, జనగామ జిల్లా నడిమెట్ట మండలం, గండిరామారానికి చెందిన రజితకు రూ.10,500 చెక్కులను ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వయంగా బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధితో నేడు నిరుపేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ప్రాణాలు కాపాడుకుంటున్నారని తెలిపారు. నిరుపేదల ఆరోగ్యం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలను సందర్శించిన నోడల్ ఆఫీసర్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కడిపికొండ హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను మండల నోడల్ ఆఫీసర్ మనోజ్ కుమార్ మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా ఎఫ్ఎల్ఎన్ కనుగుణంగా పాఠ్యాంశాల బోధనకు తగు టిఎల్ఎంను ఉపయోగించి చేస్తున్నారా లేదా విద్యార్థుల చేత వర్క్ బుక్స్ పూర్తి చేపిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకొని పరిశీలించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చి విద్యార్థుల వర్క్ బుక్స్ పాఠశాల ఎఫ్ఎల్ఎన్ రికార్డ్స్‌ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో పాంశాల ప్రధానోపాధ్యాయురాలు కె.మంజుల పాఠశాల ఉపాధ్యాయులు చుంచుకాల లింగారావు పాల్గొన్నారు.

పోచమ్మతల్లీ బోనాలకు ఎమ్మెల్యే నాయినికి ఆహ్వానం..

ఆహ్వానించిన 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు

నవతెలంగాణ-సుబేదారి



న్యూ శాయంపేట బోనాల పండుగకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆహ్వానించారు. ఈనెల 29 గురువారం 31వ డివిజన్ న్యూశాయంపేటలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించ బడుతుందని, కావున పోచమ్మ తల్లి బోనాల మహోత్సవానికి స్థానిక శాసనసభ్యులు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ని స్థానిక 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆహ్వానించారు. తెలంగాణ లో దసరా పండగ తర్వాత అతి పెద్ద పండుగ బోనాలు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో పోచమ్మ బోనాల పండుగ నిర్వహించడం వరంగల్ జిల్లాలో అనాదిగా వస్తున్నది. న్యూశాయంపేటలో ఊరంతా ఒకటే రోజు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. సాయంత్రం డప్పు చప్పుళ్ళతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఆడ బిడ్డలు, కొత్త అల్లులు, బంధువులు పోచమ్మ బోనాల పండుగకు పిలుచుకొని సంతోషంగా జరుపుకుంటారు. యాటలు, కోళ్లు, కల్లు, బెల్లం శాకం తో మొక్కులు చెల్లిస్తారు. బోనం నైవేద్యంగా తల్లికి సమర్పిస్తారు. చిన్న పిల్లలకు అనారోగ్యం కల్గినప్పుడు మొక్కిన మొక్కులు తొట్లెలు, పొర్లు దండాలు చెల్లిస్తారు. ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ న్యూ శాయంపేట బోనాలు పండుగకు ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని తప్పకుండా హాజరై తల్లిని దర్శించుకుంటానన్నారు. ఈకార్యక్రమంలో న్యూశాయంపేట కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రోన్ల ద్వారా రైతు ఉత్పత్తి దారుల సంఘాల బలోపేతం

టీస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్‌రావు

నవతెలంగాణ-ఐనవోలు:



మండలంలోని రాంనగర్ రైతు వేదికలో నాబార్డ్ ఆధ్వర్యంలో పైలట్ ప్రాజెక్టు లో భాగంగా వివిధ రైతు సంఘాల పంటలకు పిచికారి చేసే వ్యవసాయ డ్రోన్స్‌ని తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, నాబార్డ్ సీజీమ్ సుశీల చింతలలు మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పిచికారి చేసే సమయంలో రసాయనాలకు రైతులు గురై అనారోగ్య ప్రమాదాలు ఎదుర్కుంటున్నారని అది దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ మిషన్‌లో భాగంగా వ్యవసాయ మౌళిక సదుపాయాల నిధి ద్వారా 3 శాతం వడ్డీ రాయితీ రుణాలను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు వ్యవసాయ డ్రోన్ లను అందజేస్తున్నారన్నారు. నాబార్డ్, ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ వారి సహకారంతో పైలట్ ప్రాజెక్టు లో భాగంగా రైతు ఉత్పత్తి దారుల సంఘంను ఎంచుకొని 34.8 లక్షల రుణాలను అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈకార్యక్రమంలో నాబార్డ్ డీజీమ్ స్వాతి తివారి, నాబార్డ్ డిడిఎం చంద్ర శేఖర్, ఏపీజీవిబి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ఏడీ, ఆర్ఏఆర్ఎస్ ఉమారెడ్డి, సీసీఎస్‌కే సీఈఓ నీరజ్, సీఎస్‌డీఎఫ్ రాజేశ్వర్, వివిధ సంఘాల రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



డ్రాపౌట్ విద్యార్థులకు సార్వత్రిక విద్య వరం

కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని, డ్రాపౌట్ విద్యార్థులకు వరమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యతపై అవగాహనలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, బ్రోచర్, ప్రాస్పెక్టస్‌ను జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్, ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు, వివిధ వృత్తి పనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవు దినాలలో ముఖా ముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చని అన్నారు, జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్ మాట్లాడుతూ ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు పొందాలనుకునే వారు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి ఆన్లైన్‌లో ప్రవేశాలు పొందాలన్నారు. ఓపెన్ స్కూల్ వరంగల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మురాల శంకర్‌రావు మాట్లాడుతూ ప్రవేశాలకు సెప్టెంబర్ 10వ తేది వరకు అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిజిఈ మందల రవిందర్ రెడ్డి, డిసిఈబి అసిస్టెంట్ కార్యదర్శి శనిగరం భద్రయ్య, మండల నోడల్ అధికారి అశోక్, పరీక్షల సహాయకులు కుసుమ కష్ణమోహన్ ఎంఈఓ సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం బుద్ధారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా గ్రామంలోని పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రూ.5లక్షలతో నూతనంగా నిర్మించిన రజక కమ్యూనిటీ భవనంను ప్రారంభించారు. అనంతరం రూ. 14.1లక్షలతో నూతనంగా నిర్మించనున్న యాదవ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.25లక్షలతో నూతనంగా నిర్మించనున్న ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.970లక్షలతో బుద్ధారం గ్రామం నుండి రామన్నగూడెం తండా వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణం రూ.297 లక్షలతో రోడ్డు వద్ద కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజాపాలనలో అన్ని గ్రామాల సమగ్రాభివద్ధే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అందుకు కట్టుబడి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. సదరు గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, నాయకులు, ప్రజలు ఉన్నారు.

అలకనంద రాథోడ్‌కు నాట్య మయూరి అవార్డు



నవతెలంగాణ-మల్హర్‌రావు

విజయవాడ లోని హనుమంతరాయ గ్రంథాలయంలోఆంధ్రప్రదేశ్ సోమవారం ఎక్స్-రే సాంస్కృతికశాఖ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మధర్ థెరిసా జన్మదిన వేడుకలు జరిగాయి. మల్హర్‌రావు మండలం ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన వర్ధమాన నత్య కళాకారిణి బానోత్ అలకనంద రాథోడ్ పాల్గొని తన నత్య ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుని నాట్య మయూరి అవార్డు అందుకున్నారు. ముఖ్య అతిథులు విజయవాడ డిప్యూటీ కలెక్టర్ కొమ్మెర్ల క్రిష్ణవేణి, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, విజయవాడ జెడ్పీ చైర్మన్ గద్దె అనురాధ హాజరై అవార్డు ప్రదానం చేశారు. భవిష్యత్ లో మరెన్నో జాతీయ అంతర్జాతీయస్థాయిలో అవార్డులు అందుకోవాలని అలకనంద రాథోడ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్-రే సాంస్కృతిక శాఖ అధ్యక్షులు కొల్లూరి, సంస్థ నిర్వాహకులు, నృత్యకళాకారిని తల్లిదండ్రులు, మధర్ థెరిసా అవార్డు గ్రహీతలు,తదితరులు పాల్గొన్నారు.

యువతకు బహుమతుల ప్రదానం



నవతెలంగాణ-మల్హర్‌రావు

కష్ణాష్టమి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని మండలంలోని కొయ్యుర్ గ్రామంలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన ఇప్పలపల్లి గ్రామానికి చెందిన గండ్రకోట స్వామియాదవ్ కు రూ. 2016 నగదు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ఆత్మకూరి స్వామి యాదవ్, యాదండ్ల రామన్నయాదవ్, బోయిని రాజయ్యయాదవ్, కొడారి చిన మల్లయ్యయాదవ్, సిద్ది లింగమూర్తి యాదవ్,పంచిక మల్లేష్ యాదవ్,రవి యాదవ్, కోడారి బాపు యాదవ్, పర్వతాలుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

'కళాశాల' సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు గోమాస నరేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు గోమాస నరేష్ అన్నారు. మంగళ వారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో కాలేజ్ ఎదుట నిర సన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సౌకర్యాలు ఫ్యాన్స్ వాష్ రూమ్స్ కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సమస్యలను ఇంటర్మీడియట్ విద్యాధికారి కలెక్టర్ లు తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాలేజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చరణ్ గణేష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటనలో పోలీసుల అత్యుత్సాహం

పంచాయతీ కార్యదర్శిని బయటికి వెళ్లగొట్టిన ఎస్సై

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని కోటగుళ్ల కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రానున్న సందర్భంగా కోటగుళ్ల గేటు సమీపంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఎవరిని లోనికి అనుమతించకుండా బయటికి గెంటేశారు. ఐడి కార్డు ఉన్నప్పటికీ భూపాలపల్లి రెండో ఎస్సై సంధ్య అత్యుత్సాహం ప్రదర్శించారు. గణపురం పంచాయతీ కార్యదర్శి విజేందర్ కు ఐడి కార్డు ఉన్నప్పటికీ. గేటు లోపలికి వెళ్ళనీయకుండా బయటికి పంపించారు. గత వారం రోజుల నుండి ఎంతో కష్టపడి కోట గుళ్లలో పారిశుధ్య పనులు తన సిబ్బందితో కలిసి సుందరీకరంగా తీర్చిదిద్దాడు. తన సిబ్బందితో మరింత పనులు చేపించేందుకు లోపలికి వెళుతుండగా సిబ్బందిని, పంచాయతీ కార్యదర్శి విజేందర్‌ను బయటికి పంపించడంతో అసహనానికి గురై వెనుదిరిగి వెళ్లిపోయాడు.

అభివృద్ధికి సహకరించాలి

గవర్నర్‌కు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ వినతి







నవతెలంగాణ-గణపురం

కోటగుళ్ల అభివృద్ధికి సమహకరించాలని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కోరారు. మంగళవారం జిల్లా పర్యటనలో భాగంగా గణపురం మండలంలోని కోటగుళ్లకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వచ్చారు. ఆలయం మొత్తం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం కోటగుళ్ళు, పాండవుల గుట్ట,మైలారం గుహలు, బుగులోని వెంకటేశ్వర స్వామి, నాపాక, కొడవటంచ దేవాలయం, భూపాలపల్లి లోని రెడ్ క్రాస్ బిల్డింగ్ నిర్మాణానికి అవసరమైన పరికరాల మంజూరు కోసం గవర్న ర్‌కు ఎమ్మెల్యే వినతి పత్రాన్ని అందజేశారు.

గణపేశ్వరాలయంను

టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేస్తా

- ఎంపీ పోరిక బలరాంనాయక్

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం కోట గుళ్లను టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చే స్తానని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ అ న్నారు. మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావుతో కలిసి కోటగుళ్ల సందర్శన అనంతరం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి చేస్తున్నారన్నారు. నియోజక వర్గానికి నిధులు సాధించేందుకు సీఎం, మంత్రులతో ఎమ్మెల్యే జీఎస్ఆర్ అనేక పోరాటాలు చేస్తున్నారని కొనియాడారు. మంత్రి సీతక్క, మంత్రి శ్రీధర్ బాబు, టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు, వరంగల్ ఎంపీ కావ్య సహకారంతో అభివృద్ధి కోసం పరితపిస్తున్నారన్నారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కూడా టూరిజం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కోరారన్నారు. కేంద్ర టూరిజం శాఖలో అనేక నిధులు ఉన్నాయని నవంబర్‌లో జరిగే పార్లమెంట్ సమా వేశాల్లో తెలంగాణ ఎంపీలం మనకు రావాల్సిన నిధులను తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

కోటగుళ్లను పర్యాటక ప్రాంతంగా

అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే జీఎస్సార్


నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని గణపేశ్వరాలయం కోటగుళ్లను పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం కోటగుళ్ల సందర్శన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని తన సొంత మండలం లో గణపేశ్వరాలయం ఉండడం సంతోషకరమన్నారు. గ ణప సముద్రం చెరువును కోటగుళ్లకు భారీ నిధులు తీసుకువచ్చి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానన్నారు.గణప సముద్రం చెరువులో బోటింగ్, గెస్ట్ హౌస్, చెరువు కట్ట ను సుందరీ కరంగా తీర్చిదిద్దుతూ కోటగుళ్లను అభివృద్ధి చేస్తాన న్నారు. పర్యాటకులు ఆకర్షించే విధంగా సుందరీకరంగా తీర్చి దిద్దుతానన్నారు. కాకతీయులు నిర్మించిన కోటగుళ్ళ శిల్ప సంపదను కాపాడుకునే బాధ్యత మనపై ఉందన్నారు.

రన్ ఫర్ మారథాన్‌లో మెరిసిన మోతె సమ్మయ్య

నవతెలంగాణ-మహదేవపూర్



ఇటీవల హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్ఎండిసి మారథాన్ 13వ ఎడిషన్ నిర్వహించారు. హైదరాబాద్ లోని మారేడుపల్లి శ్రీ రాఘవ లక్ష్మీదేవి జూనియర్ కాలేజీ లెక్చరర్ మోతె సమ్మయ్య పాల్గొని 5గంటల37 నిమిషాలలో 42 కిలోమీటర్ల పరుగు పూర్తి చేశారు. కాగా మోతె సమ్మయ్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన వాడు. గత ఆదివారం జరిగిన మారథాన్ పోటీలో ఆయన ప్రతిభ చాటాడు. గత ఏడాది ఇదే 42 కిలోమీటర్ల దూరాన్ని 6గంటల 37 నిముషాల సమయంలో పూర్తి చేశారు. ఈసారి ఒక గంట ముందుగానే లక్ష్యాన్ని పూర్తిచేసి ఔరా అనిపించాడు. ఈ మారథాను పరుగు విజయాన్ని తన తల్లిదండ్రులైన మోతె బుచ్చయ్య-దుర్గమ్మ లకు అంకితం ఇస్తున్నట్లు ఆయన మంగళవారం తెలిపారు. మారథాన్‌లో విజయం సాధించిన సమ్మయ్యను రాఘవ లక్ష్మీదేవి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామానుజాచారి, తోటి అధ్యాపకులు, వారి స్నేహితులు కుటుంబసభ్యులు, గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

పలిమెల మండలంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-పలిమెల/మహాదేవపూర్

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి వలస వచ్చిన గొత్తి కోయలు పలిమెల మండల కేంద్ర సమీపంలో 20 వరకు గుడిసెలు వేసుకొని దాదాపు పిల్లలతో సహా 70 మంది వరకు నివాసం ఉంటున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత లోపించడంతో సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారు. గొత్తికోయగూడెంను అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య సిబ్బంది విడతల వారీగా సందర్శిస్తూనే ఉన్నారు. వారికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. అయినా లాభం లేకుండా పోతోంది. ఈక్రమంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించి వారిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ప్రతి మంగళ శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, అంబటిపల్లి హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సోనా జి, హెల్త్ విజిటర్ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



'విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-గణపురం

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జన్కో ఉద్యోగులు మంగళవారం జెన్కో సీఈ సిద్ధయ్యకు వినతిపత్రం అందజేశారు. ఏడు సంవత్సరాల నుండి విద్యుత్ సంస్థలో ప్రమోషన్లు ఇవ్వకుండా కాలయాపనచేస్తున్న సందర్భంగా జెన్కో ఉద్యోగులందరూ సీఈ సిద్దయ్యను కలిశారు. పెండింగ్ ఇంజనీర్ల ప్రమోషన్లు, రివర్టెడ్ ఇంజనీర్లకు 2010-2012 బ్యాచ్‌కు చెందిన సివిల్ ఇంజనీర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. రామగుండం లోని థర్మల్ పవర్ స్టేషన్ కాలం చెల్లిన కారణంగా ఆ స్థలంలో జెన్కో సారథ్యంలో కొత్త పవర్ ప్లాంట్ నిర్మించాలన్నారు. రామగుండం పవర్ ప్లాంట్ స్థలంలో సింగరేణి నిర్మించ తలపెట్టిన ప్రయత్నాలు విరమింప చేయాలన్నారు. జెన్కో ఉద్యోగులతో పవర్ ప్లాంట్ నిర్మించి ఆపరేషన్ మెయింటెనెన్స్ ఇవ్వాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యుత్ సంస్థల్లో అన్ని జనరేటింగ్ సెక్టార్‌లలో పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పుట్ట మధుపరామర్శ

అండగా ఉంటామని భరోసా

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని బెగ్లూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ప్రముఖ లాయర్ ఆకుల రాములు తండ్రి ఆకుల పోషన్న కుటుంబాన్ని మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధు పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి అండగా ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతిబాబు, మాజీ ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జి గీత బాయ్ మండల యూత్ అధ్యక్షులు హలీమ్ ఖాన్, బీఆర్ఎస్ నాయకులు సుంకే మధుతో పాటు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు సంఘంకు

గుర్తింపు ఇవ్వడం లేదా ?తీసుకోవడం లేదా?

సీఐటీయూ నాయకులు కంపేటి రాజయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సింగరేణి గుర్తింపు సంఘంగా గెలిచిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటీయుసి) కి యాజమాన్యం గుర్తింపు పత్రం ఇవ్వడం లేదా ? లేక ఏఐటియుసి తీసుకోవడం లేదా? అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య సం దేహం వ్యక్తం చేశారు. సీఐటీయూ సంతకాల సేకరణ కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కార్మికులను కలిసి కరపత్రాలు పంచి , సంతకాలు సేకరిస్తూ మాట్లాడారు. ఏఐటియుసి గుర్తింపు సంఘం పత్రం తీసుకోకపోవడం ద్వారా కార్మికుల అనేక విధాలుగా నష్టపోతున్నారని రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తింపు సంఘం బాధ్యతగా కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కోలిండియాలో 30 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తున్నట్లుగా సింగరేణిలోనూ ఇస్తే కార్మికులు రిటైర్డ్ నాటికి సింగరేణి పేరుతో ఇల్లు కట్టుకొని నివసించే అవకాశం ఉంటుందని అలా కాక దిగిపోయే నాటికి వచ్చిన డబ్బులతో కనీసం ఫ్లాట్ కూడా కొనుక్కోలేని పరిస్థితిలో ఉంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సొంత ఇంటి కలతో పాటు అలవెన్సులపై ఐటి మాఫీ ఒప్పందం అమలు కాకపోవడం వల్ల ప్రతి సంవత్సరం లక్ష రూపాయల పైన నష్టపోతున్నారన్నారు. రిటైర్డ్ అయిన కార్మికులు 11వ వేజ్ బోర్డు ప్రకారం రావాల్సిన పెన్షన్ 20 లక్షల కన్నా తక్కువ తీసుకున్న గ్రాట్యుటి వారికి రివైజ్డ్ గ్రాట్యుటీ కొరకు ఎదురుచూస్తున్నా పట్టించుకునే వారు లేరని, రిటైర్డ్ కార్మికుల పట్ల కనికరం చూపి వారికి రివైజ్డ్ పెన్షన్ గ్రాట్యుటీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ఆర్థిక సంవత్సరం లాభాల గురించి యాజమాన్యం ఇప్పటివరకు ఎంత, ఎన్ని వచ్చాయో కార్మికులకు చెప్పకపోవడం సరైన విధానం కాదని , వెంటనే సంస్థకు వచ్చిన లాభాలను కార్మికులకు తెలుపాలని, అందులో నుండి గత నాలుగైదు సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నట్లు 35 శాతం వాటాను ఈసారైనా మార్పు కోసం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి మార్పు చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ , రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయూసీ

నవతెలంగాణ -కోల్ బెల్ట్

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసి 2 లో అపరిష్కతంగా ఉన్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంగళవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నాయకులు గని మేనేజర్ కష్ణ ప్రసాద్ ను కలిశారు. ముందుగా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేశ్ లు గని కార్మికులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓ సి గనిలో ఉన్న పెండింగ్ సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరారు. గుర్తింపు సంఘంగా గెలిచిన నాటినుండి ఇప్పటివరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులకు సంబంధించిన అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు.ఓసి గనిలో ప్లే డే విషయంలో ఓసి కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, డంపర్ షెడ్ కార్మికుల కు యాక్టింగ్ విషయంలో అన్యా యం జరుగు తున్నందున యాక్టింగ్ విషయంలో న్యాయం చేయాలని మేనేజర్ కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి గురిజేపల్లి సుధాకర్‌రెడ్డి, ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి మాతంగి రాంచందర్, బ్రాంచ్ నాయకులు సింగ్, పిట్ కార్యదర్శి యండీ కరిముల్లా, సహాయ కార్యదర్శి సామ కష్ణ, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
బుధవారం ఆగస్టు 28, 2024 www.navatelangana.com



మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ..

నీరు వృధాగా పోతున్నా.. పట్టించుకోని మునిసిపల్ అధికారులు

3వ డివిజన్ సమస్యలు పరిష్కరించాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి

నవతెలంగాణ-జనగామ

గత నెల 15 రోజులుగా జనగామ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులో మిషన్ భగీరథ పైపు లీకేజీ అయి నీరు వృధా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి విమర్శించారు. జనగామ పట్టణ బాలాజీ నగర్ 3వ వార్డ్ ప్రజలు వార్డు ప్రజా సమస్యలను సీపీఐ(ఎం)జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి దృష్టికి తీసుకురాగా వారితో కలిసి మంగళవారం ఉదయం వారు సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా గోపి మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పట్టణంలోని మూడో వార్డు సమస్యలపై జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ దృష్టి పెట్టాలని కోరారు. జనగామ బస్టాండ్ చౌరస్తాను ఆనుకుని కలెక్టరేట్ కూత వేటు దూరంలో ఉన్న అందమైన పెద్ద పెద్ద బంగ్లాలతో ఉన్న మూడో వార్డు అభివృద్ధిని ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. నెలల తరబడి సైడ్ డ్రైనేజీల్లో మురికి చెత్త తీయక, వర్షాలు కురిస్తే గుంతల్లో నీళ్ల నిలిచి దోమలు పందుల బెడద అధికమయిందన్నారు. అలాగే అంతర్గత రోడ్లు లేక ఉన్న రోడ్లన్నీ మిషన్ భగీరథ నల్లా కలెక్షన్లతో ఎక్కడికక్కడ పగుళ్లు బట్టి గుంతల మయంగా ఉండి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. పైపెచ్చు జనగామ పట్టణానికి దిగువగా ఉండడంవల్ల పట్టణ ప్రజలు విసర్జించిన, వాడిన మురుగునీరు అంతా ఈవార్డు నుండే కిందికి పోతుందని తెలిపారు. నాలాలపై గడ్డి పెరిగి మురికి నీరు ఎక్కడికి అక్కడ నిలిచిపోతుందని తెలిపారు. ఈఅవస్థలు సరిపోవు అన్నట్లు గత నెల 15 రోజులుగా మిషన్ భగీరథ పైపులైన్ నీళ్లు లీకై పైకి ఉబికి పడుతున్నాయని, మున్సిపల్ వాటర్ సప్లై అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రివర్స్ ఎయిర్ ద్వారా మిషన్ భగీరథ పైప్ లైన్ లోకి పోయి కలుషిత నీరు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు డయేరియా లాంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా వెంటనే వార్డు సమస్యలపై మున్సిపాలిటీ అధికారులు దృష్టి సారించి వార్డులో ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

బెల్టు షాపులను అరికట్టాలి

ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అహల్య, షబానా



నవతెలంగాణ-జనగామ

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండి షబానాలు డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జనగామ జిల్లా కమిటీ సమావేశం స్థానిక జిల్లా ఆఫీసులో జిల్లా ఉపాధ్యక్షురాలు పందిళ్ళ కళ్యాణి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇర్రి అహలియా కార్యదర్శి ఎండి. షబానాలు పాల్గొని మాట్లాడారు.జనగామ పట్టణంలో గల్లి గల్లికి ఉన్నటువంటి బెల్ట్ షాపులు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బెల్టు షాపులు మూసివేయాలని డిమాండ్ చేశారు. కానీ ఎక్సైజ్ అధికారులు, సివిల్ పోలీసులు మామూళ్ల మత్తులో మునిగిపోతూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడవాళ్లను తాగి నానా ఇబ్బందులు పెడుతున్న పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.

ఏకిరణషాపులో చూసినా మందు దొరుకుతుంది తప్ప పాల ప్యాకెట్ దొరుకుత లేదన్నారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తామని, వాగ్దానం చేశారుని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు కాని బస్సుల సంఖ్య మాత్రం పెంచడం లేదన్నారు. దీనివల్ల బస్సుల్లో మహిళల రద్దీ పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారన్నారు. దీనికి మహిళల్ని బాధ్యులను చేస్తూ హేళనగా మాట్లాడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ సబ్సిడీ అందరికీ రావడం లేదు అని, జీరో కరెంట్ బిల్లులు అర్హులైన వారందరికీ అమలు చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్స్ అర్హులైన మహిళలకు రూ.2500 ం ఇస్తామని వీటిని అమలు చేయకుండా కాలయాపన చేయటం తగదన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి రేషన్ కార్డులు రాక కొత్త పెన్షన్స్ రాక మీరు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఓటు వేశారన్నారని తెలిపారు. వెంటనే హామీలను అమలు చేసి మాట నిలబెట్టుకోవాల నీ డిమాండ్ చేశారు. లేనిచో మహిళలే తగిన గుణపాఠం చెప్తారన్నారన్నారు. ఈసమావేశంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు పందిళ్ళ కళ్యాణి, జిల్లా సహాయ కార్యదర్శి మోకు భవాని, పట్టణ అధ్యక్షురాలు కొండ వరలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్. రజిత, చింతల శ్రీలత, దైద రాములమ్మ, ఎర్ర అనిత తదితరులు పాల్గొన్నారు.

న్యాయం ధర్మం గెలిచింది

బిఆర్ఎస్ నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



లిక్కర్ పాలసీతో ఏ మాత్రం సంబంధం లేకున్నా తమ పార్టీ ఎమ్మెల్సీ, కల్వకుంట్ల కవితపై ఈడీ అక్రమంగా కేసు బనాయించి 168 రోజులు అన్యాయంగా జైల్లో వేయించడం తీవ్ర బాధాకరమని బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లిక్కర్ పాలసీతో ఆమెకు ఎటువంటి ప్రమేయం లేదని కుట్ర పన్నీ అన్యాయంగా, అక్రమంగా కేసులు బనాయించారన్నారు. కవితకు బెయిల్ మంజూరు కావడం పట్ల తెలంగాణ ప్రజలు, మహిళామణులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. జనగామ ఎమ్మెల్యే పై తెలంగాణ ప్రభుత్వం కావాలనే అక్రమ కేసులు పెట్టినా, ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే నాయకుడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరెడ్డి అని అన్నారు. రాజేశ్వర్ రెడ్డి వెంట జనగామ ప్రజానీకం ఎల్లవేళలా అండగా ఉంటారన్నారు.

రాజకీయ కక్ష సాధింపు మానుకోవాలి

బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పడిగల కరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై తప్పుడు కేసులు పెట్టడం జరుగుతుందని, ఇప్పటికై సీఎం రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ పడిగల కరుణాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా పల్లా రాజేశ్వరెడ్డి ఆధ్వర్యంలో ధర్నాలు చేయడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి కలుగుతుందన్న ఇంటలిజెన్స్ నివేదిక ఆధారంగా పల్లాపై తప్పుడు కేసులు నమోదు చేయడం జరగిందన్నారు. హైడ్రా చర్యలతో ప్రజలను హై డ్రామా గురిచేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. పల్లా కేసులు కొత్తేమి కాదని తెలంగాణ ఉద్యమ సమయంలోనే ఎన్నో కేసులు నమోదు కావడం జరిగిందని ఇప్పటికైనా సీఎం రేవంతర్రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

చిల్పూరుగుట్ట ఆలయంలో మాజీ చైర్మన్ పొట్లపల్లి దంపతుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



రెండో తిరుపతి పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి గాంచిన చిల్పూర్ గుట్ట శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు శ్రావణ మాసం, క్రిష్ణాష్టమి పర్వదిన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో విశ్వక్సేన పూజ, పంచామృత వివిధ ఫల పుష్పాదులతో అభిషేక సేవ, శ్రీక్రిష్ణావతార అలంకరణ సేవ, ఆరగింపు ప్రబోధిక నక్షత్ర హారతి, అష్టదళ పాదపద్మారాధన సేవ, సాయంకాలపు శ్రీక్రిష్ణ ఉయ్యాల సేవ కార్యక్రమాలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇంచార్జీ ఈఓ. ఎస్.మోహన్ బాబు, కె.మోహన్, ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కిరణ్మయి, ప్రధాన అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రిశ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

ఈ నెల 29న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జిల్లా పర్యటన సందర్భంగా జనగామ మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్ గ్రామంలోన వేంకటేశ్వర స్వామి దేవాలయం పరిధిలో గల మినీ స్టేడియంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్రనాయక్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా రూఓం మ్యాపు ప్రకారంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్ల మరమ్మత్తులు వెంటనే పూర్తిచేయాలని, చెత్తా, చెదారం లేకుండా చూడాలన్నారు. ఆలయ ప్రాంగణంలో పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. పరిశుభ్రత చర్యలు తీసుకోవాలన్నారు. స్టేడియంలో తాగునీరు, తదితర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. గవర్నర్ చే మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. గవర్నర్‌ను స్వాగతించే ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈపర్యవేక్షణలో కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో సరిత, డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

రైతుల ధాన్యాన్ని మార్కెట్ కేంద్రంగా కొనుగోళ్లు చేపట్టాలి

వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు రైతు సంఘం నాయకుల వినతి

నవతెలంగాణ-జనగామ

రైతులు పండించిన ధాన్యాన్ని వ్యాపారస్తులు అర్హీదారులు మార్కెట్ కేంద్రంగా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం జనగాం మార్కెట్ యార్డును వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి పరిశీలన కోసం వచ్చారు. జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా చందు నాయక్ మాట్లాడుతూ రైతులు ఆరు గాలం కష్టపడి పండించిన పంటను నేరుగా వ్యాపారస్తులకు, అధికారులకు అమ్మేందుకు వీలు కల్పించాలన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైస్ మిల్లర్స్ అందరూ వ్యవసాయ మార్కెట్ కేంద్రంగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, లేనియెడల మిల్లులను సీజ్ చేసి రైతులకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని, అలాగే మార్కెట్‌లో సరుకులు తెచ్చే రైతులకు కనీస అవసరాలు మంచి నీరు మరుగుదొడ్లు, రైతు విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారినందున వాటిని అరికట్టడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న మార్కెట్‌ను ధాన్యం తెచ్చినప్పుడు ఆకలితో అలమటిస్తున్నందున ఐదు రూపాయల భోజనం సీజన్‌ల వారీగా మార్కెట్‌లో క్యాంటీన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఉర్సుల కుమార్, మంగ బీరయ్య, హమాలీ యూనియన్ మార్కెట్ అధ్యక్షులు గుండెల్ని రాజు, నాయకులు కర్రె బీరయ్య తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించిన రీజనల్ డిప్యూటీ డైరెక్టర్

ఖరీఫ్ పంటల కొనుగోళ్లకు సంబంధించి మంగళవారం జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డును రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు, మార్కెట్ శాఖ అధికారులతో పంటల కొనుగోలు విషయంపై మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఆగస్టు నెలలోనే కత్తెర పంట దాన్యం జనగామ మార్కెట్ లో కొనుగోలు ప్రారంభమయ్యాయి. అందుకు సంబంధించిన వివరాలను మార్కెట్ శాఖ అధికారులను రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే ఖరీఫ్ పంటలు కొనుగోలు గురించి ఏర్పాట్లను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ తో జిల్లా మార్కెటింగ్ అధికారి బి నరేంద్ర, జనగామ మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్, సూపర్వైజర్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అందరి ఆదరణతోనే సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు



సాయి కృష్ణ నర్సింగ్ హోం అధినేత డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లాలోని గ్రామాల ప్రజలందరికీ సహకారంతోనే తాను 25 సంవత్సరాల క్రితం స్థాపించిన సాయి కృష్ణ నర్సింగ్ హోం నేడు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరుపుకుంటుందని ఆస్పత్రి అధినేత డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. మంగళవారం ఆస్పత్రి ఆవరణలో ఉమ్మడి జిల్లా మాజీ పరిషత్ చైర్ పర్సన్, ఆయన సతీమణి లకావత్ ధన్వంతి, ఇతర కుటుంబ సభ్యులు, ఆస్పత్రి సిబ్బందితో కలిసి సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ 1999లో ఇదే రోజున బస్టాండ్ సమీపంలో జనగామలో ఆస్పత్రిని ప్రారంభించినట్లు తెలిపారు. ఆస్పత్రి ప్రారంభించినప్పటి నుండి తాను వెనుతిరిగి చూసుకోలేదని, అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నామని, ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి చెందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎముకల వైద్యనిపుణులు డాక్టర్ వినయ్ కుమార్, డ్యూటీ డాక్టర్ విక్రమ్ కుమార్, ఇతర సిబ్బంది తనకు ఆసుపత్రి నిర్వహణలో చేదోడు వాదోడుగా ఉంటున్నారని చెప్పారు.

గిరిజన జాతి వెంటే సేవాలాల్ సేన

సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

దేశంలోని గిరిజన జాతి వెంట సేవాలాల్ సేన ఉంటుందని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక కెమిస్ట్రీ భవన్ లో సేవాలాల్ సేన రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. సన్మాన మహోత్సవ సంకల్ప సభ సేవాలాల్ సేన వ్యవస్థాపక ప్రణాళిక త్రిసభ్య కమిటీ చైర్మన్ దరావత్ ప్రేమ్ చంద్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర అధ్యక్షులతో పాటు కార్యవర్గ సభ్యులు, అనుబంధ కార్యవర్గ సభ్యులు, తెలంగాణలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, ఇతర జిల్లాల కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా వారందరిని సన్మానం చేశారు. సేవాలాల్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజన జాతికి ఏ చిన్న సమస్య వచ్చినా వారి వెంట సేవాలాల్ సేన ఉంటుందన్నారు. బంజారా జాతి ప్రయోజనాల కోసం సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ నాయకులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఇంతవరకు గిరిజన సంక్షేమ శాఖకి మంత్రి కూడా నియమించలేదని ఆరోపించారు. ఇది గిరిజన జాతికి అవమానంగా భావిస్తున్నామన్నారు. వెంటనే గిరిజన శాఖ మంత్రి నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న పోడు భూముల పట్టాలు ఇవ్వాలని, గోర్ భాషను



ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చాలని కోరారు. సేవాలాల్ సేన ఆధ్వర్యంలో రాజాధికారం సాధిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లక్ష్మణ్ నాయక్‌ని, సేవాలాల్ సేన రాష్ట్ర అధికార ప్రతినిధిగా అభిరామ్ నాయక్‌ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ సభ్యులు ప్రొఫెసర్ జాటోద్ రాజారాంనాయక్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ మూడ్ కృష్ణనాయక్, గౌరవాధ్యక్షులు మూడ్ బాలాజీ నాయక్, సేవాలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ నాయక్, ప్రత్యేక అతిధులుగా ఆల్ ఇండియా బంజారా సంఘం భూక్య వాసు నాయక్, బంజారా నాయకులు మూడ్ లక్షల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పీవీఆర్ విద్యార్థిని దీపికకు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి

నవతెలంగాణ-లింగాలఘణపురం



త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళా శాసనములతో, ప్రజ్ఞా వికాస్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో నిర్వహించిన పాఠశాల, జిల్లా స్థాయి వ్యాస రచన, చిత్ర లేఖన పోటీ పరీక్షల ఫలితాలు మంగళవారం ముచ్చింతల్ లో త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామిజీ చేతుల మీదుగా ఫలితాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా మాతృభూమికి కృతజ్ఞత విభాగంలో పీవీఆర్ పాఠశాల విద్యార్థిని గూడ దీపికా తొమ్మిదవ తరగతి జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. 33 జిల్లా ల నుండి ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల నుండి సంయుక్తంగా చిత్ర లేఖనం , వ్యాస రచన పోటీల్లో జిల్లా స్థాయి లో మొదటి , రెండవ స్థానం పొందిన విద్యార్థులకు 02.09.2024 వ తేదీన రాష్ట్ర స్థాయి పోటీ పరీక్ష ముచ్చింతల్ లో జీయర్ స్వామి వారి ఆశ్రమంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారు . అదే రోజున వ్యాస రచన పోటిలలో బహుమతి పొందిన వారికి జిల్లా స్థాయి మొదటి స్థానం పొందిన వారికి రూ.6000, నగదు ప్రశంసా పత్రాన్ని , వ్యాస రచనలో జిల్లా స్థాయి లో మొదటి స్థానం కోసం రూ.6000, రాష్ట్ర స్థాయి లో విజేతలకు మొదటి స్థానం కోసం రూ.10,000 నగదు ప్రశంసా పత్రాన్ని , రెండవ స్థానం పొందిన వారికి రూ.5000/- నగదు ప్రశంసా పత్రాన్ని అందజేస్తారు అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పప్పు వెంకట్ రెడ్డి, చైర్మన్ శ్రీలతరెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మల్లారెడ్డి

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన కొయ్యడ వెంకటేశ్వర్లు అనారోగ్యం తో మంణించారు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి భరోసా ఇచ్చి అన్ని విధాలు ఆదుకుంటానని జడ్పీటీసీ కాంటెస్టెడ్ అండ్ దీప్తి గ్రూప్స్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి హామీ ఇచ్చారు. మండలం లోని కిష్టగూడెం గ్రామానికి చెందిన తాటికాయల ఏమల్యా అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యాభై కిలోల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింగా రమేష్, సీనియర్ నాయకులు కొయ్యాడ రామలింగం, కొయ్యడా చంద్రం, కడకంచి గట్టయ్య, ఎనగందుల భాస్కర్, తుపాకుల వెంకటేష్, కొయ్యాడా సుమన్ , బొజ్జం లక్ష్మన్, శివరాత్రి ఎల్లన్న, బర్ల అంజయ్య , కొమ్మరాజుల కొమురయ్య, బండి పాపయ్య, బూడిద వెంకటేష్, బత్తిని వేణు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బంద్రు శ్రీకాంత్, మరబోయిన మహేష్, పెరబోయిన తిరుమలేష్, బంద్రూ నరేష్, తిరుమలరెడ్డి, అశోక్ రెడ్డి, చిరంజీవి తదితర గ్రామస్థులు పాల్గొన్నారు..

భద్రత మెరుగుపరిచేందుకు చర్యలు

ఆస్పత్రులను సందర్శించి పరిశీలించిన డీసీపీ

నవతెలంగాణ-జనగామ



కలకత్తా వైద్య కళాశాలలో జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకుని జనగామ వైద్య కళాశాలతో పాటు పలు ఆసుపత్రులలో భద్రత చర్యలపై మంగళవారం జనగామ డిసిపి, వైద్య అధికారులు పరిశీలించారు. మంగళవారం జనగామ పట్టణ సమీపంలోని చంప హిల్స్‌గల ప్రభుత్వ వైద్య కళాశాలతో పాటు ఎంసీహెచ్, జిల్లా ఆస్పత్రులను వరంగల్ వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపాల్, వైద్య సిబ్బందితో కలిసి సందర్శించి పరిశీలించారు. భద్రతకు సంబంధించి ముందస్తుగా సీసీ టీవీ ఎలా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సెక్యూరిటీ గార్డుల విస్తరణ అంశాలను చర్చించారు. భద్రతకు సంబంధించిన తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు భారీకేడ్ల ఏర్పాటు

సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘణపురం



హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిలోని రఘునాథపల్లి మండలం నిడిగొండ, కోమల్ల, గోవర్ధనగిరి గ్రామాల్లో తంచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో అనేకమంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోతున్నారు. దీంతో రోడ్డు ఎక్కాలంటేనే ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే రఘునాథపల్లి పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఈతరుణంలో మంగళవారం నిడిగొండ గ్రామం వద్ద భారీకేడ్లను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సిఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అందులో భాగంగానే ఇటీవల చిన్న పెండ్యాల, నిడిగొండ గ్రామాల వద్ద ప్రమాదాలు తరుచుగా జరగడంతో వాటిపై దృష్టి కేంద్రీకరించి భారీకేడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో మరిన్ని భద్రత ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రఘునాథపల్లి సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ యాదవ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతో అత్యాచారాలను అరికట్టవచ్చు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



ప్రస్తుతం ఎక్కడపడితే అక్కడ మహిళలపై దాడులు జరుగుతున్నాయని, మహిళలు తమ హక్కులను కాపాడుకోవడంలో చైతన్యవంతంగా ఉంటే మహిళల అత్యాచారాల్ని అరికట్టవచ్చని మహిళా సాధికారిత కేంద్ర ప్రతినిధులు పవిత్ర, హేమలతలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్ వాడీ కేంద్రంలో ఆడపిల్లల రక్షణపై వివరించారు. ఆడపిల్లల్ని చదివించి, సమాజంలో రక్షణ కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ మునిగెల రాణి, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ వైస్ ఎంపీపీ ఆర్థిక సాయం

నవతెలంగాణ- స్టేషన్‌ఘనపూర్



మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన బలిజ శ్రీను అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. మంగళవారం మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక స్తోమత లేని శ్రీనుకు మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సాయంగా రూ. 10వేలు అందించి తన ఔదార్యం చాటుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని చాగల్లు గ్రామానికి చెందిన గాండ్ల సోమమ్మ మరణించగా, మంగళవారం కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు పోగుల సారంగపాణి నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు చేపూరి ప్రభాకర్, సారయ్య, పొన్న రాజేష్, ఆకుల శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ బహుకరణ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం లోని కుందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాటర్ ఫిల్టర్ ను మంగళవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు బిట్ల బాబు పాఠశాలకు అందజేశారు. విద్యార్థులు నాణ్యమైన మంచి నీటిని అందించాలనే లక్ష్యంతో వాటర్ ప్యూరిఫైర్ ఫిల్టర్‌ను అందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త తుంగ రాణి భర్త తుంగ నర్సింగరావు అకాల మరణం చెందారు. మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు బి.శ్రీనివాస్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు .వీరితోపాటు మండల నాయకులు భాగ్యలక్ష్మి, శ్రీవారి, విష్ణు, విజయ ,కన్నయ్య, తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన బొడ్డు కరుణాకర్ ఆకస్మికంగా మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను మంగళవారం చేర్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేత వెంకన్న పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా రూ.ఐదువేలు అందజేశారు. కరుణాకర్ పిల్లల చదువుల నిమిత్తం భవిష్యత్తులో సాయం చేస్తానని హామీ ఇచ్చాడు. ఇతని కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చేది ఏవైనా సహాయం ఉండవలసిన వాటి విషయంలో నావంతు సహాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ గ్రామ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆయన కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు.

కాలియా చిట్టిబాబుకు బియ్యం అందజేత..

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని వీఎస్ నగర్ గ్రామానికి చెందిన కాలియా చిట్టిబాబు భార్య శాంతమ్మ ఆనరోగ్యంతో మరణించడంతో అదే గ్రామానికి చెందిన గొడుగు సతీష్, సందీప్ బ్రదర్స్ కాలియా చిట్టి బాబులు పరామర్శించి 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలియా చిట్టిబాబు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
బుధవారం ఆగస్టు 28, 2024
www.navatelangana.com

మహబూబాబాద్ డీఈవోగా వి రాజేశ్వర్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ డీఈవోగా వి రాజేశ్వర్‌ను నియమిస్తూ విద్యా శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు బాధ్యతల్లో ఉన్న డీఈఓ రామారావు గత ఏడాది కొత్తగూడెం నుంచి అసిస్టెంట్ డైరెక్టర్‌గా వచ్చి మహబూబాబాద్ డీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. కాగా ఆయన పని తీరుపై కొంతకాలంగా విమర్శలు వచ్చాయి. ఉపాధ్యాయుల బదిలీలు, కౌన్సిలింగ్‌లలో వివాదాలు నెలకొన్నాయి. అలాగే డీసీఈవో కమిటీ ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగినట్లు ఆరోపణలొచ్చాయి. ఉపాధ్యాయ సంఘం యూటీఎఫ్, విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రామారావు కు వ్యతిరేకంగా అనేక ఆందోళనలు నిర్వహించారు. దీంతో వి రాజేశ్వర్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు సంవత్సరాలుగా మహబూబాబాద్ విద్యాశాఖలో రామారావు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

కరాటేలో 'హోలీ వర్డ్స్' విద్యార్థినికి గోల్డ్ మెడల్



నవతెలంగాణ-మహబూబాబాద్

హైదరాబాద్ బాలాపూర్‌లో జరిగిన ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్-2024లో హెూలీ వర్డ్స్ హైస్కూల్ 7వ తరగతి విద్యార్థిని మదిహ ఫిర్దోస్ రాణించి గోల్డ్ మెడల్ సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ బాషికార్ల అనుదీప్ తెలిపారు. మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థినిని ఘనంగా సన్మానించి ఆయన మాట్లాడారు. విద్యార్థిని మదిహఫిర్దోస్ కృషి, పట్టుదలను అభినందించారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా రాణించాలని సూచించారు. సాధనతో దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ ఎస్తేరు జయశ్రీ, ప్రిన్సిపాల్ ఉదయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ సాహితి, డైరెక్టర్ అనుదీప్, అభిషేక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ మోడల్ స్కూల్‌లో మంగళవారం ఆంగ్లోపాధ్యాయులు లూనావత్ శంకర్‌ని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు షీల్డు సర్టిఫికెట్స్ బహూకరించి ఘనంగా సన్మానించారు. అనంతరం సన్మాన గ్రహీత శంకర్‌ను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎలియట్ ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీ ఎన్‌రెడ్డి, టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాను గంటి హనుమంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జిల్లా వాణీదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు సభాధ్యక్షులు జంజిరాల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయొద్దు : వైద్యాధికారి



నవతెలంగాణ-పెద్దవంగర

జ్వరం వస్తే ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించాలని వడ్డెకొత్తపల్లి పల్లె దావఖాన వైద్యాధికారి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం బొత్తలతండాలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సీజన్‌లో వైరల్ ఫీవర్ విజృంభిస్తుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రెండు రోజులుగా జ్వరం ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం బూబ, ఆశా కార్యకర్త రజిత, తదితరులు పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌కు సన్మానం



నవతెలంగాణ-గార్ల

రాంపురం మాజీ వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్‌ను మద్దివంచ గ్రామంలో మంగళవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఎంపీటీసిగా, మండల వైస్ ఎంపీపీగా 5 సంవత్సరాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సర్వసభ్య సమావేశంలో శ్రీనివాస్ తన గళాన్ని వినిపించాడని గుర్తు చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఐదేండ్లు సేవ చేసే అవకాశం కల్పించినందుకు రాంపురం-మద్దివంచ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సురేందర్, స్పెషల్ ఆఫీసర్ సీతారామయ్య, మాజీ సర్పంచ్ కెబాబురావు, సీపీఐ నాయకులు భీముడు, జె. వెంకన్న, డి. జనార్దన్, పుల్లయ్య, భిక్షమయ్య, మల్లేశం, పుల్లయ్య, ఉప్పయ్య, పురుషోత్తం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-తొర్రూరు

కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కల్చరల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, స్నాక్స్ బౌల్స్ పంపిణీ చేశారు. కాసోజు సాయినాథాచార్యులు సౌజన్యంతో 10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేసినట్లు ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు విక్రమ్‌కుమార్ తెలిపారు.



వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే మురళినాయక్ ప్రారంభం

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండలంలోని చిన్ననాగారం గ్రామంలో బండారి శ్రీనివాస్‌గౌడ్ ఏర్పాటు చేసుకున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బైరు అశోక్‌గౌడ్, తుమ్మనపల్లి సతీష్, తమ్మడపల్లి కుమార్, చిన్నాల కట్టయ్య, కదిర జగన్, రావుల మల్లేశం, కొయ్యండి యాకాంతం, చెడుపాక వెంకన్న, గుగులోతు శంకర్, శ్రీను, శివాజీ, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలి

- రైతు సంఘం జిల్లా నిర్మాణ బాధ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎలాంటి షరతులు విధించకుండా ప్రతి రైతు కుటుంబానికి రూ.2లక్షల రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నిర్మాణ బాధ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం సంఘం మానుకోట జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నెల్లూరి నాగేశ్వరరావు, మేక వీరన్నతో కలసి ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో మాఫీ చేస్తానన్న హామీని అమలు పరచకుండా కేవలం 50 నుండి 60 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి కొర్రీలు విధించడం శోచనీయమన్నారు. సాంకేతికపరమైన అంశాలను సాకుగా చూపెట్టి ఎగనామం పెట్టే ఆలోచనను విరమించుకోవాలని అన్నారు. ఖరీఫ్ సీజన్ పూర్తి కావస్తున్న రైతు భరోసాను రైతులకు అందించకుండా విధి విధానాల పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు వెంటనే పెట్టుబడి సాయన్ని రైతులకు అందించాలని కోరారు. అనంతరం పలు డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతకుంట్ల వెంకన్న పెరుగు కుమార్, నవీన్, రషీద్, పోలేపాక వెంకన్న, వెంకట నారాయణ, నక్క నాగార్జున, నారాయణ శ్రావణ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసం పని చేయకుంటే సస్పెండ్ తప్పదు

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



అధికార యంత్రాంగం ప్రజల కోసం పనిచేయాలని, లేదంటే సస్పెండ్ చేయక తప్పదని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ హెచ్చరించారు. మంగళవారం మహబూబాబాద్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతినెల సంబంధిత అధికారులు రివ్యూ మీటింగ్‌లో పాల్గొనాల్సిందేనని, లేదంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య, కొరత ఉండొద్దని అన్నారు. వైద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని చెప్పారు. నియోజకవర్గంలో విష జ్వరాలు విజృంభిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. రెవెన్యూ అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫాలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలు ఫోన్ చేస్తే స్పందించాలని, లేదంటే వేటు తప్పదని హెచ్చరించారు. ఏ ఒక్క అధికారి అయినా విధులకు రాకుండా కిందిస్థాయి అధికారులకు ఫోన్ చేసి పనులు చేపి స్తానంటే ఆయా అధికారులను శాశ్వతంగా ఇంట్లోనే కూర్చోబెడతానన్నారు. ప్రతి ఒక్క అధికారి నిత్యం ప్రజలకు అం దుబాటులో ఉండాలన్నారు. అధికారులకు ఎలాంటి సమస్యలున్నా తనకు తెలియజేయాలని పరిష్కారం చూపుతానన్నారు. అధికారులు ప్రజలను ఇబ్బంది లకు గురిచేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అలివేలు, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, వివిధ శాఖల ఉద్యోగులు, మాజీ సర్పంచులు, జెడ్పీటీసీలతోపాటు పలువురు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

- జేవీవీ జిల్లా కార్యదర్శి లింగంపల్లి దయానంద్

నవతెలంగాణ-మరిపెడ



విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక మరిపెడ మండల కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులుగా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్, కోశాధికారి సాహితి శ్రీనివాస్ వ్యవహరించారు. ప్రత్యేక అతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతారాంపురం ప్రధానోపాధ్యాయులు రామచంద్రు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ ప్రధానోపాధ్యాయులు అనంతరావు హాజరయ్యారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢనమ్మకాలను తొలగించేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతూ ప్రజలను విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో చెకుముకి టాలెంట్ పరీక్ష నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ జనవిజ్ఞాన వేదికలో పాల్గొని జ్ఞాన సముపార్జనను పొంది, ప్రజలకు, విద్యార్థులకు ఫలాలను అందజేయాలని వివరించారు. అనంతరం మరిపెడ మండల అధ్యక్షులుగా బయగాని రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా అయినాల నవీన్, కోశాధికారిగా లాల్ చంద్, ఉపాధ్యక్షులుగా అనుముల సుధాకర్, జనార్ధనాచారి, గౌరవ సలహాదారుగా జర్పల కాలు నాయక్, గౌరవ అధ్యక్షులుగా మందాడి రామచంద్రు, అనంత రావు, ఊరుకొండ శ్రీనివాస్, కార్యదర్శులుగా శ్రీనివాస్, స్వప్న, దూకొండ వెంకన్న, విద్యా కన్వీనర్‌గా బోడ వీరస్వామి, ఆరోగ్య కన్వీనర్‌గా రాజేశ్వరరావు, సైన్స్ కమ్యూనికేటర్‌గా ఉదయ్, పర్యావరణ కన్వీనర్‌గా మంగు, చెకుముకి కన్వీనర్‌గా సుభాన్, ఆడిట్ కన్వీనర్‌గా రాయని యాకయ్య, సమతా కన్వీనర్‌గా రాజకుమారి, సోషల్ మీడియా కన్వీనర్‌గా తిరుమలరావు, సోషల్ జస్టిస్ కన్వీనర్‌గా శ్రీశైలంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ఇంటి నెంబర్ వేయాలి : సీపీఐ(ఎం)


నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న ప్రతి ఇంటికి ఇంటి నెంబర్ వేయాలని, విద్యుద్దీపాలు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు రావుల రాజు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు అందజేశారు. ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా మండల ప్రజలు మహబూబాబాద్ పట్టణంలో ఇల్లు కట్టుకొని నివసిస్తున్నారని, కొంతమంది పేద ప్రజలు కూలి పనుల కోసం పిల్లల చదువుల కోసం పట్టణానికి వచ్చి జీవనం సాగిస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. పట్టనంలో ఆక్రమనకు గురైన ప్రభుత్వ భూమిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వెలికితీసి గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని అన్నారు. 2014లో ఇంటి నెంబర్లు కేటాయించారని, నేటికి పదేండ్లు అయినా ఇంటి నంబర్లు వేయడం లేదని విమర్శించారు. దీంతో పిల్లల చదువులకు కుల ధృవీకరణ పత్రం, ఆదాయం ఇతర సర్టిఫికెట్లు అధికారులు ఇవ్వడం లేదని అన్నారు. విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదని అన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ఇంటి నెంబర్లు, విద్యుద్దీపాల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చీపిరి యాకయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, బానోతు వెంకన్న, మచ్చ వెంకన్న, కోటి, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బేడ బుడగజంగాలకు ఇండ్లు నిర్మించివ్వాలని ధర్నా

నవతెలంగాణ-గార్ల



వృత్తి రీత్యా అనేక ప్రాంతాలలో తిరుగుతూ సంచారం జీవితం గడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్న బేడ బుడగజంగాలకు గృహలక్ష్మి పథకం కింది ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని బేడ బుడగ జంగాల కుటుంబాలకు చెందిన ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ముల్కనూరు లోని బుడగ జంగాల కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు, మంచినీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. బుడగ జంగాలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి జీవనభృతి కల్పించాలని, ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో బుడగ జంగాలకు సముచిత స్థానాన్ని కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ రవీందర్‌కు అందజేశారు. అంతకుముందు సీపీఐ(ఎం) కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు భూక్య హరినాయక్, గడ్డిపాటి రాజారావు, విపి వెంకటేశ్వర్లు, జి వీరభద్రం, ఆర్ సాయిరాం, వీరన్న, లింగరాజు, చిరంజీవి, లక్ష్మయ్య, కొండయ్య, కోటయ్య, రాము, వెంకటేశ్వర్లు, శ్రీను, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూతో మరొకరు మృతి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



తొర్రూర్ డివిజన్ కేంద్ర ప్రజలు విషజ్వరాలతో బాధపడుతున్నారు. ఇటీవల పట్టణానికి చెందిన బీటెక్ విద్యార్థి డెంగ్యూతో మృతిచెందగా తాజాగా తొర్రూర్ పట్టణానికి అనుకొని ఉన్న వెంకటాపురం గ్రామ శివారు కేబుల్‌తండాకు చెందిన బానోతు లచ్చిరాం తీవ్ర జ్వరంతో బాధపడుతూ వర్ధన్నపేట లో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. దీంతో ప్రభుత్వ వైద్య అధికారులు హుటా హుటిన వెంకటాపురం గ్రామ కేబుల్‌తండాను సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో జ్వరపీడితుల వివరాలు తెలుసుకుని రాపిడ్ టెస్టులు చేశారు ఒక్క గ్రామ పరిస్థితే ఇలా ఉంటే తొర్రూర్ డివిజన్‌వ్యాప్తంగా ఎలా ఉందోనని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





రోడ్డు పనులు త్వరతగతిన పూర్తి చేయాలి

ఎంపీ బలరాంనాయక్

నవతెలంగాణ-గూడూరు

కొన్ని సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న నేషనల్ హైవే-365 రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ పోరికే బలరాం నాయక్ అన్నారు. మంగళవారం రెండు జిల్లాల సరిహద్దు భూపతి పేట, గూడూరు వద్ద అసంపూర్తి పనులను ఆయన పరిశీలించి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి పనులను పూర్తి చేయాలని, లేదంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, మండల సీనియర్ నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, మండల నాయకులు చల్ల వెంకట్‌రెడ్డి, పెసర శివ, భూపతిపేట నాయకులు ఆవుల అశోక్ కుమార్, ఏకాంబరం, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ, యువ నాయకులు బండారి యుగంధర్, ఇనుముల శ్రీనివాస్, మండల మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్



నవతెలంగాణ-గూడూరు



జర్నలిస్టుల సంక్షేమంతోపాటు అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో గూడూరు మండల ప్రథమ మ హాసభ మండల అధ్యక్షులు గుర్రపు యాకాం బరం అధ్యక్షతన జరిగింది. ము ఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేసే జర్నలిస్టు సేవలను కొనియాడారు. ఏజెన్సీ ప్రాంత జర్నలిస్టులకు మండల కేంద్రంలో ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కే రామ్‌నారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారా నికి కృషి చేయాలని కోరారు. ఇందుకు తమవంతు కృషి చేస్తున్నామని అ న్నారు. అనంతరం ఎమ్మెల్యేను, ముఖ్య అతిథులను, గూడూరు కమిటీ బాధ్యులను స న్మానించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, రవి, వేణు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహరి, రాష్ట్ర అధ్యక్షులు వెంకన్ననాయక్, జిల్లా అధ్యక్షులు రవినాయక్, గూడూర్ కార్యదర్శి భూక్య మంగీలాల్, గూడూరు ఇన్‌చార్జి తాసిల్దార్ కోమల, ఎంపీడీవో వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితపై ఈడీ కేసు అక్రమం

బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రవిచంద్ర


నవతెలంగాణ- ఇనుగుర్తి



ఢిల్లీ లిక్కర్ పాలసీతో ఏ మాత్రం సంబంధం లేకున్నా తమ పార్టీ మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఈడీ అక్రమంగా కేసు బనాయించి 168 రోజులు అన్యాయంగా జైల్లో వేయించడం బాధాకరమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కవితకు బెయిల్ మంజూరైన సందర్భంగా మంగళవారం ఎంపీ వద్దిరాజు సుప్రీంకోర్టు వద్ద మీడియాతో మాట్లాడారు. సర్వోన్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించడంతో బెయిల్ మంజూరు చేసి ఊరట కల్పించడం సంతోషకరమన్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్న కవితను ఇతర సామాన్య ఖైదీల మాదిరిగా చూడడం పట్ల తప్పుబట్టారు. ఈ కేసులో కవిత కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తారని ఆయన స్పష్టం చేశారు. బెయిల్‌కు సహకరించిన న్యాయవాదులు, ప్రెస్ అండ్ మీడియా, పార్టీ ప్రముఖులకు ఎంపీ వద్దిరాజు ధన్యవాదాలు తెలిపారు.

రుణమాఫీ కానీ రైతుల కోసం 'కౌంటర్లు'

నవతెలంగాణ-గూడూరు



వివిధ కారణాలతో రుణమాఫీ కానీ రైతుల కోసం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో కౌంటర్ ఏర్పాటు చేసినట్లు గూడూరు వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు. మండలంలోని రుణమాఫీ కానీ రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పట్టా పాస్ బుక్, జిరాక్స్ కాపీలతో రుణ మాఫీ దరఖాస్తు పూర్తిచేసే వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని రుణమాఫీ కానీ రైతుల ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు.



తక్కల్లపల్లి శ్రీనివాస్‌రావుకు సన్మానం

నవతెలంగాణ కాశిబుగ్గ

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన తక్కల్లపల్లి శ్రీనివాసరావును మంగళవారం సిపిఐ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శివనగర్‌లోని తమ్మెర భవన్ లో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినంగా చేసుకొని పేదల అభ్యున్నతి కోసం పాటుపడతానని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివద్ధి కోసం ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తానని,రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ అభివద్ధి కోసం త వంతు కషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, సహాయ కార్యదర్శి పనస ప్రసాద్, కార్యవర్గ సభ్యులు బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, గుండె బద్రి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ జిల్లా కౌన్సిల్ సభ్యులు జన్ను రవి, తాళ్లపల్లి జాన్ పాల్, గోవర్ధన చారి, రమేష్‌పాల్గొన్నారు.



ఏనుమాముల మార్కెట్ వద్ద బీఆర్ఎస్ సంబరాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం బెయిల్‌పై విడుదల కావడం పట్ల బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కేతిరి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద టపాసులు కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి వరంగల్ జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఎల్లావుల లలిత కుమార్‌యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితను పార్లమెంటు ఎన్నికల ముందు కుట్రపూరితంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకే కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కై ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులు బనాయించి ఐదు నెలలు జైల్లో ఉంచారన్నారు. బిజెపి కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే కవిత మీద చేసిన ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు పత్రి రాజపోశాలు, పస్తం యాదగిరి, జంగం రాజు, కొత్తపల్లి యాదగిరి, బొల్లె సాంబయ్య, సౌరం కళ్యాణ్, భూక్య శంకర్, ఎస్డి అఫ్జల్, ఎండి సలీం, కొత్తపల్లి అనిల్, పున్నం ప్రభాకర్, కేతిరి సమ్మక్క, రంగరాజు విజయ, సరోజన, రాజేష్, అజయ్, మధు, వినమాల, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ కు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు నూతనంగా వచ్చిన సూపరెండెంట్ కె.రామ్మూర్తిని మంగళవారం వర్ధన్నపేట బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమార స్వామి, మాజీ జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, వర్ధన్నపేట మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల ఎలేందర్‌రెడ్డి, అయినవోలు దేవస్థానం మాజీ చైర్మన్ యాదవ్, మండల బీఆర్ఎస్ నాయకులు పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ఎస్సై బి ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి

నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పర్వతగిరి ఎస్సై బి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామంలో మంగళవారం జాగతి పోలీస్ కళాబందం వారిచే కళాజాత కార్యక్రమ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాగంగా గంజాయి, డ్రగ్స్ వలన కలిగే అనర్దాల గురించి పాటల ద్వారా అర్థమయ్యే విధంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా నేర రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలనే ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, పోలీస్ కళా బందం సభ్యులు ఉన్నారు. అవగాహన కల్పించారు.



షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

బాధితులకు మంత్రి సీతక్క ఆర్థికసాయం

నవతెలంగాణ-ములుగు

మంగపేట మండలం కొత్త మల్లూరు గ్రామానికి చెందిన రెబ్బల రాములు ఇల్లు కరెంట్ సర్క్యూట్ తో ఇల్లు మొత్తం పూర్తిగా కాలిపోగా విషయం తెలుసుకున్న సీతక్క స్పందించారు. మంగళవారం తక్షణ సాయం క్రింద ఎమ్మెల్యే క్యాం కార్యాలయంలో రూ.10వేలు ఆర్థిక సాయం అందచేశారు. ప్రభుత్వం తరుపున ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీతక్క అభిమానులు పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటనకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.రాష్ట్ర గవర్నర్ పర్యటనలో భాగంగా ఖిలా వరంగల్ సందర్శించ నున్న నేపథ్యంలో చేస్తున్న ఏర్పాట్లను మంగళ వారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖిలా వరంగల్ ప్రాంత పరిసరాలు శానిటేషన్ , పరిశుభ్రంగా ఉంచాలని, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు స్టేజి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత మధ్య ఏర్పాట్లు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి సలిమ, ఆర్డీవో కష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా పర్యటనకు మంగళవారం వచ్చిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్‌రావు, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ డాక్టర్ పి శబరిష్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ, తదితరులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. సంప్రదాయ నత్య ప్రదర్శనలతో మహిళలు, చిన్నారులు గవర్నర్‌కు స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ తొలి సారి జిల్లా పర్యటనకు గవర్నర్ రావడం పట్ల జిల్లా ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ... జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితంగా మాత మరణాల రేట్, శిశు మరణాల రేటు తగ్గాయని పేర్కొన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ తో గోదావరి ముంపు ప్రభావిత ప్రాంతాలను తగ్గించినట్లు తెలిపారు. సమ్మక్క, సారలమ్మ యూనివర్సిటీ అడ్మిషన్స్ ప్రారంభం అయ్యాయని తెలిపారు. జిల్లాలో అడవులు సంరక్షణ కు అన్ని తీసుకొంటున్నామని, క్రైమ్ రేట్ తగ్గిందని పేర్కొన్నారు. ములుగు జిల్లా సమగ్ర అభివద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ముందుకు పోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు అధికారులు కషి చేస్తున్నట్లు తెలిపారు.. మంత్రి సీతక్క గవర్నర్, ప్రిన్సిపాల్ సెక్రటరీలను శాలువాతో సత్కరించారు. ఆదివాసీ చిత్రాలకు సంబంధించిన జ్ఞాపకాలను బహుకరించారు. అనంతరం ఆర్ అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో రాష్ట్ర గవర్నర్ జిల్లాకు చెందిన రచయితలు, కవులు, కళాకారులు, జాతీయ, అంతర్జాతీయ క్రీడా అవార్డు గ్రహీతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులలు (ప్రొఫెసర్ పాండురంగారావు) ఇన్ టాక్ , డాక్టర్ రాచర్ల గణపతి, (రచయిత) డాక్టర్ అంబటి శ్రీజన్, అసిస్టెంట్ ప్రొఫెసర్, చల్ల మౌనిక, (రెజ్లింగ్ క్రీడాకారిని,) పి రజిత, (జిమ్నాస్టిక్,) పాలడుగు వెంకటేశ్వరరావు, (వాలీబాల్ గోల్డ్ మెడలిస్ట్) కాజంపురం దామోదర్, (ఎన్విరాన్మెంట్ సైన్టిస్ట్) కొమరం ప్రభాకర్, (సోషల్ వర్కర్) నేషనల్ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, డాక్టర్ కందాల రామయ్య (మ్యాథమెటిక్స్ టీచర్) తదితరులతో సమావేశం ఐయ్యారు. జిల్లా కు జాతీయ అంతర్జాతీయ స్థాయి లో పేరు ప్రాఖ్యతులు తీసుకురావడం పట్ల వారిని అభినందనలు తెలిపారు. ప్రొఫెసర్ పాండు రంగా రావు రామప్ప దేవాలయం, నిర్మాణం, సాండ్ బాక్స్ టెక్నాలజీ, ఆలయ విశిష్టత వివరించారు.

గవర్నర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు

ములుగు జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర



గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ రామప్ప దేవాలయానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పి షభరిష్ లతో కలిసి రామప్ప దేవాలయానికి చేరుకున్నారు. రామప్ప ఆలయ ప్రాంగణంలో పోలీస్‌ల గౌరవ వందనం స్వీకరించారు.రాష్ట్ర గవర్నర్ దేవాలయ వేద పండితులు సంప్రదాయ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ రుద్రేశ్వరుడినీ దర్శించుకుని గవర్నర్ ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు గవర్నర్ ను పట్టు వస్త్రాల తో సత్కరించి , ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు రామప్ప దేవాలయ ప్రత్యేకత అయిన నీటిపై తేలియాడే ఇటుక గూర్చి ప్రత్యక్షంగా ప్రొఫెసర్ పాండురంగరావు వివరించారు. అనంతరం ఆలయ చరిత్ర , శిల్ప సంపద విశిష్టత గూర్చి ఆలయ గైడ్ విజయ్ కూలంకషంగా గవర్నర్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏటూరు నాగారం పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ సత్య పాల్‌రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జిల్లా పర్యటనలో భాగంగా సాయంత్రం గోవిందరావుపేట మండలంలోని లక్నవరం సరస్సుకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం, టూరిజం ఎం.డి. ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్,ఎస్పీ శబరిష్ లతో కలిసి చేరుకున్నారు.. స్థానిక అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గవర్నర్ కు స్వాగతం పలికారు ముందుగా వేలాడే స్పెషన్స్ వంతెన పైనుండి లక్నవరం అందాలను గవర్నర్ వీక్షించారు.



ఆటో కార్పొరేషన్ ఏర్పాటుకు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి

మృతి చెందిన ఆటో డ్రైవర్ల కుటుంబానికి రూ.25లక్షల చేసి చెల్లించాలి

తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవి కుమార్

నవతెలంగాణ-ములుగు

ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు కేటాయించాలనీ తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ రాష్ట్ర పర్యటనలో బాగంగా మంగళవారం ములుగు జిల్లాకు రాగా రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నరేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద రవికుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ ఫ్రీ బస్ వల్ల ఆత్మహత్య చేసుకున్న ప్రతి ఆటో డ్రైవర్ల కుటుంబానికి 25లక్షల రూపాయల నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, ప్రత్యేక ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని, ఆటో భీమాను ఏర్పాటు చేసి చనిపోయిన ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.5లక్షలు ఇన్సూరెన్స్ వచ్చేలాకార్యక్రమాలు చేపట్టాలని తదితర డిమాండ్స్‌తో సమావేశం కొనసాగింది. అనంతరం ములుగు జిల్లా ఆడహాక్ కమిటీని నియమించారు. జిల్లా గౌరవాధ్యక్షులు గండ్రకోట సుధీర్,ముఖ్య సలహాదారులు గట్ల వీరస్వామి, జిల్లా ఇన్చార్జి వేల్పుల నరేష్, జిల్లా అదనపు ఇంచార్జి పెండ్యాల మహేందర్, జిల్లా కన్వీనర్ ఎండి హైమద్ (లారా), కొ కన్వీనర్లు కోరబోయిన హరీష్, గుంటి మల్లేష్, రెడ్డి తిరుపతి, పులి భద్రయ్యలను సమావేశంలో నియమించారు.



ములుగు జిల్లాలో హైడ్రాను తీసుకురావాలి

ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా అధ్యక్షులు పాల్తీయ రాజశేఖర్ నాయక్

నవతెలంగాణ-ములుగు

జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో (ఎన్హెచ్ఆర్సి) జిల్లాల్లో హైడ్రా కొనసాగించాలని జిల్లా కలెక్టరేట్ ఏవో రాజకుమార్ కు మంగళవారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాల్తీయ రాజశేఖర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి పూర్తి మద్దతు తెలుపుతూ ఎన్హెచ్ఆర్సి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో హైడ్రా రావాలని హైడ్రాకు మద్దతుగా, జిల్లా కలెక్టరేట్ ఏఓ ని కలిసి సంస్థ గురించి వివరించి, ములుగు జిల్లా లో జరిగే అవినీతి కబ్జా కుంటల కోరుల మీద చెరువులను ఆక్రమించి మైనింగ్ భూములుగా మార్చి వారు చేస్తున్న వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అక్రమ కట్టడాల నిర్మాణాలపై ఉక్కుపాదంతో చర్యలు తీసుకోవాలని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టి కి కూడా తీసుకుని వెళ్లి సమస్యలను తీర్చాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర నాయకులు చల్లూరి మహేందర్, పోలోజు రామ్మూర్తి, ఎలకంటి రాజు, జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, ఎండి రాజ్ మహమ్మద్, మండల అధ్యక్షులు అజ్మీర దేవ్ సింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న కాకులమర్రి లక్ష్మణ్‌బాబు

నవతెలంగాణ-మంగపేట

అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి వీధిన పడ్డ మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన రెబ్బల రాములు కుటుంబానికి మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు 23వేల రూపాయల విలువచేసే గహ నిర్మాణ సామాగ్రిని అందించి మానవత్వం చాటుకున్నారు. షార్ట్ సర్క్యూట్‌తో రాములు ఇల్లు దగ్ధమైన విషయాన్ని పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న లక్ష్మణ్‌బాబు తనవంతు సహాయంగా సుమారు 23వేల రూపాయల విలువ చేసే రేకులు ఐరన్ పైపులు సిమెంట్ స్థంబాలను మంగపేట బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ కోట రమేష్‌లతో బాధితుడు రాములు కు అందేలా కషి చేశాడు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యల్లో పాలు పంచుకోవడమే ప్రధాన అజెండగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే స్పందించి 23వేల రూపాయల విలువైన వస్తువులను అందించి ఫోన్లో రాముల కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి మనోధైర్యాన్ని నింపి తన సహదయతను చాటుకున్నాడని తెలిపాడు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కోరిక గోవిందనాయక్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు తాటి కష్ణ, స్థానిక నాయకులు చిలకమర్రి రాజేందర్ గాదే శ్రీనివాసచారి, సిద్ధంశెట్టి లక్ష్మణరావు, అల్లే జనార్దన్ మునియాల సాంబులు, గుడివాడ శ్రీహరి గుడారపు రవి పాల్గొన్నారు.

జంగాలపల్లి క్రాస్ రోడ్డును ఒకే గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి

మంత్రి సీతకు వినతి అందించిన క్రాస్ రోడ్ గ్రామస్తులు

నవతెలంగాణ-ములుగు

జంగాలపల్లి ఎక్స్ రోడ్డు గ్రామం మూడు గ్రామ పంచాయతీలో ముడిపడి ఉండడంతో ఎలాంటి అభివద్ధికి నోచుకోవడ లేదని, చాలా ఇబ్బందులతో ఎదుర్కొంటున్నామని జంగాలపల్లి ఎక్స్ రోడ్డును ఒకే గ్రామపంచాయతీ కిందికి తీసుకురావాలని గ్రామస్తులు మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి సీతక్క ను కలిసి వినతి పత్రం అందించారు. ఒక గ్రామ పంచాయితీగా చేయాలని లేదా పక్కనే ఉన్న బంజరు పల్లి గ్రామ పంచాయతీ లో నైనా కలపాలని ఇంచర్ల ఎక్స్ రోడ్, జంగాలపల్లి ఎక్స్ రోడ్, బంజరుపల్లి ఎక్స్ రోడ్ ప్రజలందరం కలిసి కోరారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామానికి వద్దుల పెన్షన్ కావాలన్నా, రేషన్ కావాలన్న,విద్యార్థులకు విద్య కావాలన్నా, విద్యార్థులకు సర్టిఫికెట్లు కావాలన్నా, గ్రామానికి నల్లాలు సరి అయిన టైం కు రాకపోవడం. రోడ్డుపైన చెత్తాచెదారం రోడ్డుపై కుక్కలు చనిపోయి ఉన్న ఏ గ్రామ పంచాయతీకి ఫోన్ చేయాలో అర్థం కాని పరిస్థితి, చేసిన స్పందించకపోవడం మా పరిధి కాదని దాటవేత ధోరణి అవలంబించడం జరుగుతుందన్నారు. కనీసం స్మశాన వాటిక కూడా లేదనీ, ఏదో గుట్ట పక్కకు ఖననం చేసే పరిస్థితి కానీ మూడు ముక్కలుగా ఉన్న క్రాస్ రోడ్డును ప్రజలు మాత్రం ఒకటే గుడి ఒకటే బడి ఒకటే బొడ్రాయి ఒకటే పోచమ్మ ఒకటే బతుకమ్మ ఒకటే దసరా పండుగలు జరుపుకుంటున్నాం అన్నారు. కానీ మాపై యజమాయిషి మూడు గ్రామ పంచాయతీ లు చలాయిస్తున్నాయనీ ఈ దుర్భర పరిస్థితి నుండి బయటికి రావాలంటే ప్రత్యేక గ్రామపంచాయతీ గా నైనా చేయాలి లేదా నూతనంగా ఏర్పడ్డ బంజరు పల్లెలో కలుపుతేనే క్రాస్ రోడ్ ప్రజలకు రాష్ట్ర



ప్రభుత్వం కల్పించే మౌలిక సదుపాయాలు అందుతాయి అన్నారు. వచ్చిన మాకు తెలియడం లేదనీ,సంత (అంగడి ద్వారా వచ్చే ఆదాయం రెండు గ్రామపంచాయతీలు. ఇంచర్ల జంగాలపల్లి, గత పాలకుల కుట్రలు చేసి రాత్రికి రాత్రి జంగాలపల్లి గ్రామంలో కలిసి ఉన్న కొత్త గడ్డ ను తెచ్చి బంజరు పల్లి లో కలిపినా తక్కువ ఓటర్లు ఉన్న కారణంగా క్రాస్ రోడ్ నుండి సుమారు 95 ఓటర్లను కలుపుకొని బంజరుపల్లి గ్రామపంచాయతీని చేయడం జరిగిందన్నారు. తమ గ్రామానికి జరుగుతున్న అన్యాయాన్ని సీతక్క వివరించారు. మంత్రి సీతక్క స్పందించి సమస్య పరిష్కారం చేసేందుకు కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు భూరం చేరాలు, వీరగోని భాస్కర్ జినుకల కష్ణకర్రరావు. సామల రమేష్, వీరగోని రవి, సంగారవేణి లక్ష్మయ్య, సిరికొండ రమేష్, నాగపురి హరి, జినుకల క్రిష్ణాకర్, గని శెట్టి రాజు, రాగుల ప్రణయ్, పంపు రమేష్, బొల్లెపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డు గ్రహిత ఉప్పలయ్య హోటల్ యజమానికి సన్మానం

నవతెలంగాణ-నర్సంపేట

జాతీయ అవార్డుకు ఎంపికైన ఉప్పలయ్య హెూటల్ యజమాని జెల్ల శ్రీనివాస్ దంపతులను అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, సుధాకర్ రెడ్డి దంపతులు అభినందించారు. మంగళవారం నల్లా భారతి, సుధాకర్‌రెడ్డి దంపతులు కలిసి శ్రీనివాస్ దంపతులకు నూతన వస్త్రాలు బహుకరించి శాలువతో సన్మానించారు. 30 యేండ్లగా పట్టణంలో ఉప్పలయ్య హోటల్ నిర్వహిస్తూ రుచికరమైన భోజనాలను అందించడం అభినందనీయమన్నారు. ఇటివల మినిస్ట్రీ ఆఫ్ స్టాటిస్టిక్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ రీజనల్ హెడ్ ఆఫీస్ హైదరాబాద్ సభ్యులు హోటల్‌ను సందర్శించారని తెలిపారు. హెూటల్‌లో రుచికరమైన వంటకాలతో భోజనం అందించడం పరిశీలించి అభినందించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం నర్సంపేటకు గర్వకారణమన్నారు. శ్రీనివాస్ తండ్రి ఉప్పలయ్య తన కుటుంబ సభ్యులు కలిసి వంట చేసి వడ్డించేవారని అదనంతరం అదే తీరులో శ్రీనివాస్ జీవనోపాధికై తన కుటుంబ సభ్యులు కలిసి తక్కువ ధరకు బోజనం అందిస్తున్నారన్నారు. ఎంచుకున్న



మార్గంలో కష్టపడితే ఎదో రోజు గుర్తింపు వస్తుందనడానికి ఈ జాతీయ అవార్డు నిదర్శనమన్నారు. భవిష్యత్‌లోనూ హోటల్‌లో నాణ్యమైన భోజనం అందించి వినియోగదారుల మన్నలను చూరగొనాలని సూచించారు.

జనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఆందోళన చెందొద్దు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దనీ,సీజనల్ వ్యాధుల పట్ల వైద్యశాఖ అప్రమత్తంగా ఉందనీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య తెలిపారు.ఈ మధ్యకాలంలో కొన్ని వార్తాపత్రికలలో తరచుగా సీజనల్ వ్యాధుల పట్ల, బాధపడుతున్న గిరిజన గ్రామాలు అని, ప్రచురితమైనందున జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ అప్పయ్య మంగళవారం స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు గత జులై 15 నుండి మొదలవడం వాస్తవమే, వాటి నివారణకై ఆరోగ్య శాఖ ప్రతి 15 రోజులకు ఒకసారి ఇంటింటి ఫీవర్ సర్వే, ఆశాలతో ,ఒక్కొక్క ఆశ రోజుకి 20 ఇండ్లను చొప్పున ,చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో ఒక దఫా, మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగిందన్నారు. ఇకముందు అవసరం ఉన్న చోట పరిస్థితులను బట్టి, నిర్వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలలో గల మొత్తం ప్రజలను దాదాపుగా 2లక్షల 80 వేల జనాభాను, 72 వేల ఇళ్లలో, ఆశాల ద్వారా ఫీవర్ సర్వే ద్వారా ,జల్లెడ పట్టి 56వేల మలేరియా టెస్టులను, 6,380 డెంగ్యూ రాపిడి టెస్టులను, 2 వేల పైచిలుకు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి డెంగ్యూ టెస్ట్ కొరకు శాంపిల్స్ సేకరించి ,తెలంగాణ హబ్ కి పంపించి,



టెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఇంటింటా సర్వే లో 72 వేల గహాలకు గాను దాదాపు 50 వేల గహాలలో గల ,గోళాలలో ,డ్రమ్ములలో లార్వా ఉండడం గమనించడం జరిగిందన్నారు. అలాగే కరపత్రాలను ,పంచి లార్వ నిర్మూలనకై అవగాహన కల్పిస్తున్నాము. దానితోపాటు వాట్సప్ గ్రూపులలో ,కూడా ప్రజలను, ప్రజాప్రతినిధులను ,యువతను ఉద్యోగస్తులను ,దోమల నిర్మూలన కొరకు సహాయం చేయడానికి, వారంలో రెండు సార్లు పోస్ట్ చేస్తున్నామన్నారు.

నేడు హనుమకొండ జిల్లాలో గవర్నర్ పర్యటన

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఉదయం 9 గంటలకు నిట్ క్యాంపస్‌కు చేరుకుంటారు. 10 గంటలకు ఐడిఓస్ కి చేరుకుంటారు. 10 గంటల నుంచి12:15 గంటల వరకు వరంగల్ కలెక్టర్, హనుమకొండ కలెక్టర్‌లతో, అధికారులతో ఇంటారక్షన్ అవుతారు. టిజిఓ, టిఎస్‌జిఓ లతో మాట్లాడుతారు. 12:15 నుంచి 2:30 వరకు కవులు, కళాకారులు, వరంగల్, హనుమకొండ జిల్లా 40 మంది అవార్డు గ్రహీతలతో మాట్లాడుతారు.3 గంటలకు రెడ్ క్రాస్ కువెళ్తారు.సాయంత్రం 4:40 నుంచి పద్మాక్షి టెంపుల్, వేయి స్తంభాలు దేవాలయం, భద్రకాళి ఆలయం, ఖిలా వరంగల్ కోటలను సందర్శించారు.. సాయంత్రం6:40 నిట్ కు చేరుకుంటారు. 29న ఉదయం 9గంటలకు జనగామ పర్యటనకు బయల్దేరి వెళ్తారు. 12:30 దాకా కౌలు కళాకారులు అవార్డు పొందిన 40 మందిని ఇంట్రడక్షన్ అవుతారు. మూడు నుంచి నాలుగు గంటల మధ్యలో రెడ్ క్రాస్, పద్మాక్షి టెంపుల్ 1000 పిల్లర్స్ భద్రకాళి, వరంగల్ కోర్టుకు 6:40 చేరుకుంటాడు 29న ఉదయం 9 గంటలకు జనగామ పర్యటనకు వెళ్తారు. బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో పాటు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జరిగే సమావేశంలో పాల్గొంటారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | ఆగస్టు 28, 2024 | www.navatelangana.com

హైడ్రాను రాష్ట్రమంతా విస్తరింప చేయాలి

నవతెలంగాణ-ఐనవోలు



హైడ్రాను రాష్ట్రమంతా విస రింపచేయాలని జీఎంపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నలబెట్ట చిన్నరాజు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీఎంపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నలబెట్టా చిన్న రాజు మాట్లాడుతూ హైదరాబాద్ పట్టణంలో హైడ్రా సంస్థ చేస్తున్న పని చాలా బాగుందన్నారు. ఈ హైడ్రాను ఒక హైదరాబాదులోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి హైడ్రాను విస్తరింప చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే రంగనాథ్ లాంటి మంచి ఆఫీసర్‌ని జిల్లాకు ఒకరిని నియమించి కబ్జాలకు గురైనటువంటి చెరువులను, అక్రమాలకు గురైనటువంటి ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా ఐనవోలు మండల కేంద్రానికి సంబంధించిన కక్కిరాలపల్లి శివారులోని మాచినపల్లి చెరువు భూమి 34.21 ఎకరాల లో పది ఎకరాల భూమిని కబ్జాదారులు ఆక్రమించారని గొర్రెలకు మేకలు, పశువులకు మేత లేకుండా ప్రభుత్వ భూములను ఆక్రమించారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వైద్య విద్యార్థినికి న్యాయం జరగాలి

ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆధ్వర్యంలోర్యాలీ నిరసన



నవతెలంగాణ-ఎల్కతుర్తి

కలకత్తా ఆర్‌జికర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ మౌనిత పై జరిగిన అత్యాచార బాధితురాలికి న్యాయం జరగాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆధ్వర్యంలో, మంగళవారం ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కలకత్తా ఆర్జీకర్ మెడికల్ కాలేజ్ ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచార ఘటన పై దేశవ్యాప్తంగా ధర్నాలు నిరసనలు జరుగుతున్న విషయం తెలిసిందే. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన తెలియజేశారు. అనంతరం ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షురాలు గుగులోతు కమలాబాయి మాట్లాడుతూ, అత్యాచార నిందితున్ని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొట్టే రేణుక, చిలుముల భాగ్య, మేరీ, సాతూరి రాజమౌళి, గొడిశాల యాదగిరి, గొర్రె మహేందర్ ,దగ్గు గోపాలరావు, గొర్రె కొమురయ్య ,తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ స్వాముల అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-శాయంపేట:



మండల కేంద్రంలోని మచ్చర్లయ్యగుట్ట వద్ద హనుమాన్‌స్వాములు శ్రావణ మాసం నాలుగవ మంగళవారాన్ని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా గణపతి, హనుమాన్, కాలభైరవ విగ్రహాలకు చందనాభిషేకం చేశారు. మచ్చర్లయ్యగుట్టపై వెలసిన శ్రీ మత్స్యగిరి స్వామికి దీపారాధన చేసి పుష్పాలంకరణ చేశారు. హనుమాన్ స్వాములు భజనలు చేయడం, భక్తి గీతాలు ఆలపించడంతో ఆప్రాంతం రామనామస్మరణతో మారుమోగింది. అనంతరం హనుమాన్ స్వాములు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది లెక్కల ప్రకాష్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, హనుమాన్ స్వాములు గిద్దెమారి సురేష్, తట్ల రాజశేఖర్, చల్ల నాగరాజు, ఉప్పు రాజు, నీల రంగారెడ్డి, కూరాకుల మొగిలి, భాస్కర్ రెడ్డి, మురారి, అఖిల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కందగట్ల కోటేశ్వర్, పత్తిపాక భజన మండలి అధ్యక్షులు మాందాడి రాజు, తడక సదానందం, పోలేపల్లి అరవింద్, గజ్జి మహేందర్ పాల్గొన్నారు.

ఆకర్షణీయమైన ఆఫర్లతో జెమ్‌స్టోన్ జ్యూవెలరీ ఫెస్టివల్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



అంతర్జాతీయంగా అతి పెద్ద ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ డైమండ్స్ జెమ్స్‌స్టోన్ జ్యూవెలరీ ఫెస్టివల్ ప్రకటించి తమ వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తుంది. సునితమైన హస్తకళలతో, కళలకు అతీతంగా నిలిచిపోయే ఈఆభరణాల వేడుకలో బంగారంలో పొదిగి, అద్భుతంగా రూపొందించబడిన ఆభరణాల శ్రేణి ధరించే అవకాశాన్ని వినియోగదారులకు అందిస్తుంది. జెమ్స్టోన్ జ్యూవెలరీ ఫెస్టివల్ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు చేసే రత్నాభరణాలు డైమండ్ ఆభరణాల తరుగుపై ఫ్లాట్ 25 శాతం తగ్గింపును, ఆభరణాల స్టోన్ వాల్యూపై ఫ్లాట్ 25 శాం తగ్గింపును పొందవచ్చని తెలిపారు. సంప్రదాయం సమకాలీన డిజైన్లతో అత్యంత జనాదరణ పొందిన మలబార్ బ్రాండ్లు ఆభరణాల సేకరణలపై ఈ ప్రతేకమైన ఆఫర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అదనంగా, పాత బంగారం మారెడ్డిపై తగ్గింపును, హామీతో కూడిన అద్భుతమైన షాపింగ్ అనుభూతిని అందిస్తుందన్నారు. మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆఫర్లు సెప్టెంబర్ 8, 2024 వరకు అందుబాటులో ఉంటాయని, కేవలం 10 శాతం ముందుగా చెల్లించడం వినియోగదారులు తమకు కావాలిన ఆభరణాలను అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఆభరణాలను అడ్వాన్స్ బుకింగ్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసే రోజు ధర, ఈ రెండింటిలో ఏ ధర తక్కువవగా ఉంటే అదే ధరను చెల్లించి ఆభరణాలు కొనుగోలు చేయవచ్చు. ఈకార్యక్రమంలో అజిష్ హైమద్, మార్కెటింగ్ డైరెక్టర్ పిట్ట వంశీ, స్టోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బిజెపి కుమ్మక్కుతోనే కవితకు బెయిల్

మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



బీఆర్ఎస్ కేంద్రంలోని బిజెపి పెద్దలతో కుమ్మక్కు కావడం వల్లే ఢిల్లీ లిక్కర్ కేసులో తిహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించిందని మాజీ వరంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎన్ఎస్‌యూఐ మాజీ జిల్లా అధ్యక్షులు వీసం సురేందర్ రెడ్డి ఆరోపించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులో కలిసి బిజెపి పెద్దలతో కుమ్మక్కయ్యారని, దీంతో 163 రోజులపాటు తీహార్ జైల్లో ఉన్న కవితకు బెయిల్ మంజూరు అయిందని మండిపడ్డారు. తరచూ కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీ వెళ్తూ ప్రధానమంత్రి మోడీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి పెద్దలను కలుస్తూ కాళ్ళ వేళ్ళపై పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్‌ను బిజెపికి తాకట్టు పెట్టారని, ఈ విషయం ప్రజలందరికీ అర్థమైందని పేర్కొన్నారు. మొన్నటి వరకు బిజెపి బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని చూశారని ధ్వజమెత్తారు. ఈ వ్యూహరచన అమలు కాలేదని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు అయ్యి బిజెపికి బిఆర్ఎస్ దాసోహం అయిందని, అందుకే వారి ఓట్లన్నీ బిజెపికి వేయించారని, కవితకు బెయిల్ కోసమే ఇలా చేశారని ఆరోపించారు.హరిశ్, కేటీఆర్ లు ఢిల్లీలో బీజేపీ నేతల చుట్టూ తిరుగుతూ ఆపద మొక్కులు మొక్కారనీ పేర్కొన్నారు. బిజెపి నేతల ఇండ్ల చుట్టూ తిరిగి కాళ్ళ మీద పడి కవితకు బెయిల్ తెచ్చుకు న్నారని, బీఆర్ఎస్‌ను ఢిల్లీ పెద్దల వద్ద తాకట్టు పెట్టారని తెలిపారు. ఈ విషయాలన్నింటిని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని, బీజేపీ, బిఆర్ఎస్‌లు కుమ్మక్కు రాజకీయాలు బయట పడ్డాయని విమర్శించారు. ప్రజలు బీఆర్ఎస్, బిజెపి ట్రాప్‌లో పడ కుండా ఉండాలని సూచించారు. బీజేపీలో బిఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలవుతుందని, ఇంకా బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఒక్కటే మిగిలిందని పేర్కొన్నారు. ప్రజలు వీటన్నింటిని గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆరెండు పార్టీల వలలో చిక్కుకోవద్దని వీసం సురేందర్ రెడ్డి సూచించారు.

సెప్టెంబర్ 1న అండర్-11 ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి చదరంగా ఎంపిక పోటీలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సహకారంతో వరంగల్ జిల్లా చదరంగం సమాఖ్య ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హనుమకొండ లోని పబ్లిక్ గార్డెన్ ఎదురుగా ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం నందు అండర్-11 బాల బాలికలకు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి చదరంగా ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహణ కార్యదర్శి కన్నా ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి ఒకటి 2013న ఆ తరువాత జన్మించిన వారు ఈ పోటీలకు అర్హులన్నారు. ఇందులో గెలుపొందిన బాలుర నుండి నలుగురు బాలికల నుండి నలుగురు సెప్టెంబర్ లో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని కన్నా తెలిపారు ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి బాల బాలికలకు ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేయబడుతాయన్నారు. క్రీడాకారులు తమ వెంట చెస్ బోర్డును జనన ధ్రువీకరణ పత్రం, గ్రామ లేదా మున్సిపాలిటీ నకలును తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు మొబైల్ 9059522986 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.



డ్రగ్స్ కంట్రోల్ టీం విస్తృత తనిఖీలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణ కోసం వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రగ్స్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో మంగళవారం రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్స్, బస్సుల్లో జాగిలాలతో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో అనుమానస్పదంగా ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు.

కవితకు బెయిల్ రావడం పట్ల స్వీట్లు పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టీఆర్ఎస్ మైనారిటీ నాయకులు నయీ ంమోద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ చౌరస్తాలో మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు మహిళలు సంతోషం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో నయీంమోద్దిన్, జనార్ధన్ గౌడ్, అబ్దుల్ కలామ్, ఇస్మాయిల్, నాయిని సరస్వతీ, ఆకుల విజయ, రాశచ్, మున్నీర్, సలీం, యాకూబ్, సుధాకర్, దేవి, కె.రమ, హైమవతి, ఎ.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-శాయంపేట.



బిఆర్ఎస్ పార్టీ ఎ మ్మెల్సీ, మాజీ ఎంపీ కల్వ కుంట్ల కవితకు బెయిల్ మంజూరి చేయడంపై హర్షిస్తూ బిఆ ర్ఎస్ నాయ కులు మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, మాజీ ఎంపిటిసి గడిపే విజయ్‌కుమార్, టిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, భారత జాగృతి రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్, నాయకులు మారేపల్లి మోహన్, కుతాటి రమేష్, ఆదిరెడ్డి, దేవయ్య, వెంకట్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ

16

జయశంకర్ భూపాలపల్లి

బుధవారం ఆగస్టు 28, 2024

www.navatelangana.com

పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలి



నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. మహదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు సరిగా లేవని, వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. తాగునీరు. తరగతి గదుల్లో ఫ్యాన్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాలేజీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సందేశ్, హర్షిత్, గర్ల్స్ కమిటీ కన్వీనర్ కో కన్వీనర్ మౌనిక ఆయేషా, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి: సీపీఐ



నవతెలంగాణ-మహబూబాబాద్

సీఎం రిలీఫ్ ఫండ్ స్వాహా పై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం మహబూబాబాద్ నెహ్రూ సెంటర్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ స్వాహా చేసిన అధికారులు కొన్ని హాస్పిటల్‌లు, బీఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధి ఇతర ప్రజాప్రతినిధులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. ఆపదలో ఉండే నిరుపేదలకు ఉపయోగపడేదిగా ఉండే సీఎం రిలీఫ్ ఫండ్‌ను అక్రమంగా ఫోర్జరీ దొంగ సర్టిఫికెట్ల ద్వారా స్వాహా చేసిన అధికారులు, కొన్ని ప్రైవేట్ హాస్పిటల్‌ల మాజీ ప్రజా ప్రతినిధులను వెంటనే అరెస్టు చేసి సమగ్ర విచారణ జరిపి శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ రేషపల్లి, నవీన్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి, వెలుగు శ్రవణ్, మాలోతు రవీందర్, చిదిరాల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పిఓడబ్ల్యు మహా సభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

ప్రగతి శీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర 7 వ మహాసభలను హైదరాబాదులో ఆగస్టు 31 న బహిరంగ సభ సెప్టెంబర్ 1, 2 తేదీలలో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మండలంలోని వెంకట్రాంపురంలో దొరన్న స్మారక భవనంలో గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ మండల అధ్యక్షురాలు బొల్లం సోమక్క మాట్లాడుతూ.. పితస్వామ్య ఆది పత్యాన్ని వ్యతిరేకంగా మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుదామని అన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కై సమరశీల పోరాటాలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండ సాయమ్మ, రావుల వెంకటమ్మ, పోలబోయిన అనసూయ, కన్యబోయిన లత, ఆత్మకూరు విజయ, కన్నెబోయిన సుజాత, జంగిలి సుజాత, లక్కం కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఒద్దిరాజులకు తగిన గుర్తింపు రాలేదు

మన తెలంగాణ దినపత్రిక సంపాదకులు దేవులపల్లి అమర్

నవతెలంగాణ -ఇనుగుర్తి

నైజాం సర్కార్ పాలనలలో అకృత్యాలను ఎదిరించి నిలిచేందుకు వార్తల ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చిన ఇంతటి చరిత్ర గ్రామానికి చెందిన కవులు రచయితలు ఒద్దిరాజు సోదరులు సీతారామ చంద్రరావు, రాఘవరంగారావులకు కావలసిన గుర్తింపు రాలేదు అని మన తెలంగాణ దినపత్రిక సంపాదకులు దేవులపల్లి అమర్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో తొలి తెనుగు పత్రిక శత సంవత్సరాల వేడుకను ఒద్దిరాజు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు బద్దిరాజు సుభాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా దేవులపల్లి అమర్ పాల్గొని మాట్లాడుతూ నైజాం సర్కార్ పాలనలో అకత్యాలను ఎదిరించి నిలిచిందుకు ఒద్దిరాజు సోదరులు వార్తలు, కవిత్వాలు మరియు పద్యాల ద్వారా ప్రజలకు చైతన్యం తెచ్చి పోరాడే శక్తిని ఇచ్చారన్నారు. అంతటి మహనీయులకు కావలసిన గుర్తింపు రాలేదన్నారు. ఒద్దిరాజు సోదరుల విగ్రహాలను హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకు వెళ్తాను అన్నారు. అనంతరం పలు పత్రికల సీనియర్ జర్నలిస్టులకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి వద్దిరాజు కిషన్, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, మాలోత్ మంగ్యనాయక్, సీనియర్ జర్నలిస్ట్ బండి సంపత్, రాజమల్లు, ఒద్దిరాజు వసంతరావు, రాంబాబు, సీతారామచందరావు, వేణుగోపాల్, వినయ్ బాబు, అనిల్ కుమార్, సతీష్, చంద్ర ప్రకాష్, కళ్యాణ్ చంద్ర మరియు జిల్లా, వివిధమండలల విలేకరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మభ్యపెట్టె విధానాలు మానుకోవాలి : టీపీటీఎఫ్

నవతెలంగాణ- ఇనుగుర్తి

యూనిఫైడ్ పెన్షన్, గ్యారంటీ పెన్షన్ల పేరుతో ఉద్యోగ, ఉపాధ్యాయులను మభ్యపెట్టే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకొని పాత పెన్షన్ విధానాన్ని భేషరతుగా అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం డిమాండ్ చేశారు. ఇనుగుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాలల సందర్శన, సమస్యల సేకరణ, సంఘ బలోపేతం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించారు. ఇనుగుర్తి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీశైలం మాట్లాడుతూ కేంద్రం ఇటీవల ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయులను మరోసారి మోసం చేయడానికేనని, పాత పెన్షన్ తప్ప మరే ఇతర ప్రత్యామ్నాయాన్ని అంగీకరించేది లేదని తేల్చి చెప్పారు.నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని, పెండింగ్ బిల్లులను, డిఏలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కుల, మతాలకు అతీతంగా విద్యార్థులను సమీకరించాల్సింది పోయి సమీకత గురుకులాల పేరుతో వేర్వేరు కులాల పాఠశాలలను ఒకే ఆవరణలోకి చేర్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, అన్ని కులాల పిల్లలు ఒకే బడిలో చదువుకునే విధానం అమలు చేయాలని సూచించారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుక్క ఉప్పలయ్య, కదిరె ప్రభాకర్, గుండు సురేందర్, రాజు, కోటేశ్వర్ పాల్గొన్నారు.

లబ్ధిదారుకు ఎల్ఓసి అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంజూరైన రూ. 1,50,000 విలువైన ఎల్ఓసి ని మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి సమతకు మంగళవారం అందజేశారు. మంత్రి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎల్ఓసీ అందజేశారు.

పెద్దవంగరలో కృష్ణుడి విగ్రహ ఊరేగింపు

నవతెలంగాణ-పెద్దవంగర

త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక తొర్రూరు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెద్దవంగర మండల కేంద్రంలో కృష్ణుడి విగ్రహం ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో అంగరంగ వైభవంగా కోలాటాలు వేస్తూ, ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సంస్కృతిని కాపాడాలన్నారు. కార్యక్రమంలో కైతోజ్ గణేష్, ఉడుత సంపత్, జమ్ముల యాకయ్య, తమ్మి అశోక్, దారం మధు, సైదులు, రాజు, శ్రీనివాస్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాల స్పాట్ అడ్మిషన్స్

ప్రిన్సిపాల్ ఎస్ దయాకర్

నవతెలంగాణ - మరిపెడ

మరిపెడ సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల బాలురు లో 2024-25 ఇంటర్ మొదటి సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సామల దయాకర్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లకై మొదటిసారి 10 వ తరగతి తీర్ణులైన విద్యార్థులకు మాత్రమే అర్హులన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు ఈనెల29 వ తేదీన విద్యార్థులు వ్యక్తిగతంగా హాజరై దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. మధ్యాహ్నం2 గంటల తరువాత లిస్టు ప్రకటిస్తామని అడ్మిషన్లు కావాల్సిన వారు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో హాజరు కావాలని ఆయన కోరారు.

బెంబేలెత్తిస్తున్న వీధి కుక్కలు

వాహనదారులకు, పాదచారులకు దడ పుట్టిస్తున్న గ్రామ సింహాలు

అశ్రద్ధ వహిస్తే ప్రాణాలకే ప్రమాదం అంటున్న వైద్యులు

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల బెడద రోజురోజుకు తీవ్రమవుతోంది. మున్సిపాలిటీ లనే కాకుండా మండలంలోని గ్రామాల్లో ఎక్కడ చూసినా వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తూ ఆందోళన కలిగిస్తున్నాయి. పగలు రాత్రి లేకుండా పాదచారులు, బైకులపై వెళ్తున్న వారిపై దాడులు చేస్తున్నాయి. ద్విచక్ర వాహనదారుల వెంబడి పడటంతో వారు బైక్ పైనుంచి అదుపుతప్పి కింద పడి గాయాల పాలవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వీధి కుక్కల సమస్య మరింత ఎక్కువగా ఉంది. వీటిని నియంత్రించడంలో అధికారులు విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

నెలకు 160 కుక్కకాటు కేసులు....

తొర్రూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మున్సిపాలిటీతో సహా మండలంలోని 29 గ్రామపంచాయతీలలో నెలకు 160 కేసులు నమోదు అవుతున్నాయి. అంటే రోజుకు సరాసరి 10 కేసులు నమోదు అవుతున్నాయి. నిత్యం చిన్నపిల్లలు పాఠశాలలకు వెళుతుంటారు. వారిపై దాడి చేసే ప్రమాదం ఉండడంతో చిన్నారులను బయటికి పంపాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారు. అధికారులు స్పందించి కుక్కలను నియంత్రించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

రేబిస్ సోకితే లక్షణాలు...

ఇంట్లో పెంచుకున్న కుక్కకు రేపిస్ వ్యాధి సోకితే కుటుంబీకుల మాట వినదు. ఆహారం సరిగా తీసుకోదు. తరచూ నోటి నుండి సొంగ కారుస్తుంది. రెండు కాళ్ల మధ్యలో తోక ముడుచుకు ఉంటుంది. ఇలా 14 రోజుల పాటు వ్యాధి లక్షణాలను పరిశీలించి వ్యాధి నిర్ధారణ చేసిన తర్వాత పశు వైద్యులను సంప్రదించి చికిత్స చేయించాలి.

కుక్క కాటుకు గురైతే తీసుకోవాల్సిన చర్యలు

కుక్క కరిచిన వెంటనే నీటితో బట్టలు ఉతికే సబ్బుతో కడగాలి. దీంతో 90 శాతం వైరస్ శోకకుండా ఉంటుంది. గాయానికి కట్టు కట్టవద్దు. దీంతో వైరస్ మరింత వ్యాపించే ప్రమాదం ఉంటుంది. వెంటనే డాక్టర్ను సంప్రదించి రేపిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలి. కుక్క కరిచిన చోట, కరిచిన విధానాన్ని పరిగణలోకి తీసుకొని రేబిస్ సోకిన కుక్క అయితే ఐదు నుంచి ఏడు ఇంజక్షన్లు చేయించుకోవాలి. కుక్క కాటుకు సంబంధించిన మందులు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటాయి.

వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి

డాక్టర్ బి జ్వలిత, మెడికల్ ఆఫీసర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొర్రూరు



తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిధిలో రోజుకి 10 కేసులు నమోదు అవుతున్నాయి. నెలకు 160 కేసులు నమోదు అయినాయి. కుక్క కాటు చికిత్సకు కావాల్సిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. కుక్క కాటుకు ఐదు రకాల డొ సులు చికిత్స అందించాల్సి ఉంటుంది. కుక్క కాటుకు గురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలి. లేదంటే ప్రాణానికే ప్రమాదం.

తగిన చర్యలు చేపడతాం...

పి శాంతి కుమార్, కమిషనర్, మున్సిపాలిటీ తొరూరు.



కుక్కల నియంత్రణకు సాధ్యమైనంత తొందరలో చర్యలు చేపడతా%శీ%. ఖమ్మం ఎబిసి సెంటర్ ఏజెన్సీస్ తో సంప్రదింపులు జరిపామన్నారు. ఒక కుక్కకు 1600 రూపాయలు ప్రభుత్వం రేట్ ఫిక్స్ చేసింది. కుక్కను పట్టుకొని ఆపరేషన్ చేసి తిరిగి యథా స్థానంలో చేర్చాలి. నాలుగు రోజులపాటు కుక్కకు అవసరమైన ఫుడ్ పెట్టాలి. ఇది ఏజెన్సీ బాధ్యతగా ఉంటుంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.

దాతల సహకారంతో సిసీ రోడ్డు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయం అనుబంధ దేవాలయం కట్ట మైసమ్మ ఆంజనేయస్వామి దేవాలయం చుట్టూ అర్చ గేటు నుండి దాతలు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. కాళేశ్వరం గ్రామానికి చెందిన గంధసిరి మధుసూదన్ మంచిర్యాలకు చెందిన సంతోష్ దాతల సహకారంతో సిమెంట్ రోడ్ నిర్మాణం మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఏ మారుతి, ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ గౌడ్, కాంట్రాక్టర్ మల్లారెడ్డి పాల్గొన్నారు.



కేటీఆర్ సేన భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా పిన్నింటి మణిదీప్‌రావు

నవతెలంగాణ-గణపురం

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ కేటీఆర్ సేన అధ్యక్షులుగా పిన్నింటి మణిదీప్‌రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర శాఖ అధ్యక్షులు మెంగాని మనోహర్ నియామక పత్రాన్ని అందజేశారు. చెల్పూర్ గ్రామానికి చెందిన మణిదీప్‌రావు అంచెలంచెలుగా ఎదిగారు. మణిదీప్‌రావు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తనను నమ్మి నియోజకవర్గ కేటీఆర్ సేన అధ్యక్షులుగా నియమించినందుకు కతజ్ఞతలు తెలిపారు.

కలిసిరాని కౌలు ?



ఏటా పెరుగుతున్న కౌలు ధరలు

ప్రభుత్వం నుంచి అందని సాయం

నష్టాల ఊబిలో కూరుకుపోతున్న కౌలు రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

పంట రుణాలు, సబ్సిడీపై ఎరువులు, బ్యాంకుల్లో రుణాలు, ప్రభుత్వం నుంచి అందని సాయంతో కౌలు రైతులు కష్టాల కడలిలో ఉన్నారు. పట్టాదారుల వద్ద భూములు కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్న కౌలుదార్లకు ప్రభుత్వం నుంచి ఎలాంటి చేయూత అందడంలేదు. దీంతో ఎన్నో ఏళ్ల నుంచి వ్యవసాయాన్నే నమ్ముకున్న కౌలురైతులు ఈ ఏడాది కాకపోతే వచ్చే ఏడాదైనా కాలం కలిసిరాకపోతుండా అని వ్యవసాయాన్నే నమ్ముకుని అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కౌలుకోసం తెచ్చిన అప్పులు కట్టలేక కొంతమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడి తనువు చాలిస్తున్నారు.

ఏటా పెరుగుతున్న కౌలు.

కౌలు ధరలు ఏటా పెరిగిపోతున్నాయి. గతంలో ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.8 వేల వరకు ఉండేది. కానీ ప్రస్తుతం కౌలుధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఎకరాకు రూ.12 వేల నుంచి రూ.20 వేల వరకు తీసుకుంటున్నారు. బోర్లు, బావులు ఉన్నభూములకు మరికొంత ఎక్కువే చెల్లించాల్సి ఉంటుంది. కౌలు రైతులు లక్షల్లో ఖర్చు చేసి పంటలు సాగు చేస్తుంటారు. కానీ కాలం కలిసివస్తే సరే.. లేదంటే అప్పుల ఊబిలో కూరుకుపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అప్పులు తీర్చలేక కొంతమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి జూలై వరకు నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటే అందులో ఇద్దరు కౌలురైతులే ఉన్నారు.

అందని ప్రభుత్వ సాయం...

కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందడంలేదు. కౌలు రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం చెప్తున్నా ఆచరణలో పెట్టకపోవడంతో వారికి కన్నీరే మిగులుతోంది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని ప్రకటించింది. కానీ ఎన్నికల తర్వాత దాని ఊసే ఎత్తకపోవడంతో కౌలు రైతులు మరోసారి భంగపాటుకు గురికాక తప్పలేదు.

రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

ఆత్మహత్య చేసుకున్న కౌలురైతులకు ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. త్రీసభ్య కమిటీ ద్వారా విచారణ జరిపించి కౌలురైతులను అదు కోవాలి. 194 జీవో ప్రకారం మరణించిన రైతుకు రూ.5 లక్షల నష్టపరిహారం అందించి అదుకోవాలి.

-అక్కల బాపుయాదవ్,

రైతు సంఘం నాయకుడు

ఎదురెదురుగా ఢీకొన్న ద్విచక్ర వాహనం బస్సు

ఇద్దరికి గాయాలు



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని నామలపాడు వద్ద ఇల్లందు - మహబూబాబాద్ ప్రధాన రహదారి పై ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇల్లందు నుండి మహబూబాబాద్ కు ద్విచక్ర వాహనం పై తాపీ మేస్త్రి పనులకు పెద్దిరెడ్డి, భుక్యా నరేష్ వెళుతుండగా మహబూబాబాద్ నుండి భద్రాచలం వెలుతున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న పెద్దిరెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు, భూక్యా నరేష్ గాయపడటంతో స్థానికులు 108 అంబులెన్స్ లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

అదనపు కట్నం కోసం వేధిస్తున్న ముగ్గురి పై కేసు

ఎస్సై జీనత్ కుమార్

నవతెలంగాణ-గార్ల

అదనపు కట్నం కోసం వేధిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన పుప్పాల నవ్య అనే యువతికి 2021లో కొరివి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన పుప్పాల చంద్ర ప్రకాశ్‌తో వివాహం జరిగిందని తెలిపారు. పెళ్లి సమయంలో కట్నం గా కొంత డబ్బు లు ఇవ్వగా, కొంత కాలం కాపురం సజావుగా నే సాగిం దని భర్త చంద్ర ప్రకాష్, అత్త జ్యోతి, మామ బిక్షమయ్య లు ఇంకా 20 లక్షల అదనపు కట్నం కావాలని కోడలైన నవ్వను వేధిస్తున్నారని నవ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

'పీఏసీఎస్‌లో అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి'

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న పిఎసిఎస్ కార్యాలయం ముందు రైతులతో కలిసి మల్లేష్ మాట్లాడారు. రైతులను మోసంచేసి రైతుల పేర్లను ఫోర్జరీ చేసి అక్రమంగా రుణాలు మంజూరు చేసుకున్న సిబ్బందిని అధికారులను సస్పెండ్ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. బ్యాంకు ఖాతాదారుడైన కొత్తూరి చంద్రయ్య అనే రైతు గతంలో రుణం తీసుకున్న రూపాయలను 2016లో రూ.1,62,92 సహకార పరపతి సంఘం లో అప్పుగా తీసుకున్న మొత్తం డబ్బులు కట్టినట్టు తెలిపారు. 2024లో మళ్లీ తాను అప్పు ఉన్నట్టుగానే చూపెట్టడం పట్ల అవినీతి జరిగినట్లు విమర్శలు ఉన్నాయన్నారు. బ్యాంకు అధికారులు రైతుకు సంబంధం లేకుండా రుణాలు పొందాలని ఆరోపించారు. సభ్యత్వం కోసం కొంతమంది రైతులు సంఘంలో సభ్యత్వం తీసుకుంటే తీసుకున్న రైతుల ఆధార్ కార్డు ఒకే ఇంటి పేరు ఉండడం వల్ల ఒకే ఆధార్ కార్డు పై మరో రైతుకు అక్రమంగా రుణాలు మంజూరు చేశారని అన్నారు. వందల మంది రైతు ల రుణాలు విషయంలో వారికి సంబంధం లేకుండా రుణాలు తీసుకోవడం వల్ల సభ్యత్వం తీసుకున్న అసలైన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయం సహకార పరపతి సంఘం అధికారులను అడిగితే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కందుల రవీందర్ అనే రైతుకు సహకార సంఘంలో సభ్యత్వం ఉందని, ఈ రైతు సభ్యత్వం ఆధార్ కార్డు పై ఇంకొకరికి రూ.46 వేల రుణ ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో ఇతనికి ఇంకొక బ్యాంకులో రూ. 1లక్షా57వేల రుణం పొందాడని, రెండు లక్షల పైన రుణం ఉండటంవల్ల ఇతని రుణం మాఫీ కాలేదని వాపోయారు. అలాగే చింతగుంట రామయ్యపల్లి గ్రామానికి చెందిన రైతు నరసింహారెడ్డి గతంలో రూ.96,000 రుణం తీసుకొని 2016లో పూర్తిగా చెల్లించాడని, ఇతనిపై మళ్లీ రుణం మంజూరైనట్లు బ్యాంకులో చూపిస్తుందని అన్నారు. తాను రుణాన్ని మొత్తం చెల్లించాలని తాను రుణం తీసుకోలేదని రైతు ఆరోపించాడని అన్నారు. ఇలా ఈ సహకార పరపతి సంఘం లో అనేక అక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఇందుకు బాధ్యులైన అధికారులను తొలగించి పీఏసీఎస్ కార్యాలయంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. లేదంటే రైతుల పక్షాన ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుల రవీందర్, ఎలేటి నరసింహారెడ్డి, జగన్‌రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

బిజినెస్

జీ-సోనీ సంస్థల రాజీ

- రెండింటి మధ్య ఏకాభిప్రాయం
- కేసుల ఉపసంహరణ



న్యూఢిల్లీ : దిగ్గజ మీడియా సంస్థలు జీ-సోనీ సంస్థలు ఎట్టకేలకు రాజీ కుదుర్చుకున్నాయి. ఇరు సంస్థల మధ్య నెలకొన్న వివాదం సమిసిపోయింది. జీ-సోనీ మధ్య విలీన ఒప్పందం రద్దు అయిన తర్వాత అనేక వివాదాలు నెలకొన్నాయి. ఒప్పంద రద్దు అనంతరం పరస్పరం పెట్టుకున్న కేసులను ఉపసంహరించుకునేందుకు ఓ నిర్ణయానికి వచ్చినట్లు మంగళవారం ఇరు సంస్థలు వెల్లడించాయి. నష్టపరిహారం కోసం న్యాయ పోరాటాలు చేయాలని రంగంలోకి దిగాయి. సింగపూర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్‌తో పాటు, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, ఇతర ఫోరమ్స్‌లో పరస్పరం దాఖలు చేసుకున్న న్యాయ పోరాటాలకు ముగింపు పలకాలని అంగీకారానికి వచ్చాయి. ఎవరికి వారు మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ విభాగాల్లో సొంతంగా రాణించడంపై దృష్టి సారించాలని భావించాయి. 2023 ఆగస్టు 10న ఈ రెండు సంస్థలు విలీన ప్రతిపాదనలు చేసుకున్నాయి. జీ ఎంటర్‌టైన్మెంట్‌తో సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా (ప్రస్తుతం కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్మెంట్) 10 బిలియన్ డాలర్లు (రూ.83 వేల కోట్లు) విలీన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆ తర్వాత ఇరు సంస్థల మధ్య అభ్యంతరాలు రావడంతో వివాదాలు నెలకొన్నాయి. తాజాగా సమసి పోవడంతో మంగళవారం జీ ఎంటర్‌టైన్మెంట్ సంస్థ షేర్లు ఒక దశలో ఏకంగా 14 శాతం పెరిగాయి. చివరకు 11.56 శాతం లాభంతో ముగిశాయి.

రీజినల్ మార్కెట్లోకి కొత్త జుపిటర్ 110



హైదరాబాద్ : ప్రముఖ ద్విచక్ర వాహన కంపెనీ టివిఎస్ మోటార్ కొత్తగా అందుబాటులోకి తెచ్చిన జుపిటర్ 110ను తెలుగు రాష్ట్రాల మార్కెట్లోకి విడుదల చేసింది. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీన్ని టివిఎస్ మోటార్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అనిరుద్ధ హల్దార్ ఆవిష్కరించారు. హైదరాబాద్ ఎక్స్‌షోరూం ప్రారంభ ధరను రూ.77,100గా నిర్ణయించింది. డ్రమ్, డ్రమ్ అలాయ్, డ్రమ్ ఎస్ఎక్స్‌సీ, డిస్క్ ఎస్ఎక్స్‌సి తదితర నాలుగు వేరియంట్లలో లభిస్తోందన్నారు. సీటు కింద రెండు హెల్మెట్లు పెట్టుకునేంత స్టోరేజీ ఇచ్చారు. ఒక్కసారిగా బ్రేక్ వేసినప్పుడు వెనక నుంచి వచ్చేవారిని అప్రమత్తం చేసేలా ఎమర్జెన్సీ బ్రేక్ వార్నింగ్ వ్యవస్థను ఇందులో ఏర్పాటు చేశారు.

భారత్ బయోటెక్ నుంచి ఓరల్ కలరా వ్యాక్సిన్

- హిల్‌కాల్ ఆవిష్కరణ



హైదరాబాద్ : ప్రముఖ వ్యాక్సిన్ల తయారీ కంపెనీ భారత్ బయోటెక్ కొత్తగా కలరా వ్యాక్సిన్‌ను విడుదల చేసింది. దీనిని సింగపూర్‌కు చెందిన హిల్‌మాన్ లేబొరేటరీస్ బిబివి131 వ్యాక్సిన్ పేరుతో అభివృద్ధి చేసిందని భారత్ బయోటెక్ వెల్లడించింది. భారత్‌లో దీన్ని తయారు చేయడానికి లైసెన్స్‌ను పొందినట్లు భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ క్రిష్ణా ఎల్లా తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పబ్లిక్ హెల్త్‌కు హిల్‌కాల్ దోహదం చేయనుందన్నారు. కలరా అనేది నివారించదగినది. అయినప్పటికీ 2021 నుంచి ఈ వ్యాధి వల్ల మరణిస్తున్న వారి సంఖ్య ఏ మాత్రం తగ్గడం లేదు. 2023 ప్రారంభం నుంచి 2024 మార్చి వరకు 31 దేశాల్లో 8,24,479 కేసులు నమోదయ్యాయి. ఇందులో సుమారు 5,900 మంది మరణించారు. ఈ మరణాల సంఖ్యను తగ్గించడానికి భారత్ బయోటెక్ ఓరల్ కలరా వ్యాక్సిన్ తీసుకొచ్చింది. భారత్ బయోటెక్ ఈ వ్యాక్సిన్‌ను 200 మిలియన్ డోస్‌ల వరకు ఉత్పత్తి చేయడానికి హైదరాబాద్, భువనేశ్వర్‌లలో పెద్ద ఎత్తున తయారీ కేంద్రాలను కూడా ఏర్పాటు చేసింది. 2030 నాటికి కలరా సంబంధిత మరణాల సంఖ్య 90 శాతం తగ్గించాలనేది ప్రధాన లక్ష్యమని కృష్ణ ఎల్లా తెలిపారు.

29న రిలయన్స్ ఏజీఎం

న్యూఢిల్లీ : రిలయన్స్ ఇండస్ట్రీస్ 47వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) ఆగస్టు 29న జరగనుంది. ఇందులో ఆ సంస్థ ఛైర్మన్ ముకేష్ అంబానీ పలు కీలక ప్రకటనలు చేయనున్నారని అంచనాలు వెలుపడుతున్నాయి. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే భేటీలో రిలయన్స్ జియో ఫైనాన్షియల్ లిస్టింగ్ గురించి మాట్లాడే అవకాశం ఉందని సమాచారం. అంతే కాకుండా వారసత్వ ప్రణాళికలు కూడా వెల్లడించే అవకాశాలున్నాయని భావిస్తున్నారు.

యెస్ బ్యాంక్ డిపాజిట్లలో 21 శాతం వృద్ధి

ముంబయి : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 20.9 శాతం వృద్ధితో రూ.2,69,072 కోట్ల డిపాజిట్లకు చేరినట్లు యెస్ బ్యాంక్ వెల్లడించింది. ఏడాదికేడాదితో పోల్చితే ఈ విభాగంలో మెరుగైన ప్రగతిని కనబర్చినట్లు ఆ బ్యాంక్ పేర్కొంది. రుణాలకు డిమాండ్ పెరుగుతూ.. డిపాజిట్లు తగ్గుతున్న వేళ బ్యాంక్‌లు సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ యెస్ బ్యాంక్ సమతూల్యంగా రాణిస్తుందని పేర్కొంది. కరెంట్ ఎకౌంట్, సేవింగ్ ఎకౌంట్స్‌ల్లోనూ 30.8 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు తెలిపింది.

సెప్టెంబర్ 5,6న గ్లోబల్ ఎఐ సమ్మిట్

- హైసియా వెల్లడి



హైదరాబాద్ : సెప్టెంబర్ 5, 6 తేదీల్లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో గ్లోబల్ ఏఐ సదస్సును నిర్వహించనున్నట్లు హైద రాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసి యేషన్ (హైసియా) వెల్లడించింది. మంగళవారం హైదరాబాద్‌లో దీనికి సంబంధించి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐటి శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. "తెలంగాణ గ్లోబల్ ఏఐ సమిట్ 2024 గురించి పరిచయం చేయడానికి నేనెంతో ఉద్వేగంతో ఉన్నాను. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ ఏఐ రాజధానిగా నిలబెట్టే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నాం." అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయిక్రిష్ణ, ఐటిఇ అండ్ ఈ శాఖ సిఆర్ అమర్‌నాథ్ రెడ్డి, ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఐటిఇ అండ్ ఈ శాఖ ఓఎస్‌డీ ఎల్.రమాదేవి, టి-హబ్ సిఇఒ మహంకాళి శ్రీనివాసరావు, టాస్క్ సిఇఒ శ్రీకాంత్ సిన్హా, మాత్ సిఇఒ రాహుల్ పైత్, హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నాదెళ్ల తదితరులు పాల్గొన్నారు.

లాభాల బాటలో మోబిక్విక్

నవతెలంగాణ-హైదరాబాద్: డిజిటల్ ఫైనాన్షియల్ సేవలు అందించే మోబిక్విక్ మార్చి 31, 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ. 890.32 కోట్ల ఆదాయంతో రూ. 14.08 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఏడాదితో పోలిస్తే 58.67 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ సందర్భంగా మోబిక్విక్ సహ వ్యవస్థాపకులు, సీఎఫ్ఓ ఉపాసన టకు మాట్లాడుతూ కంపెనీ లాభాల బాటలోనికి అడుగు పెట్టిందని తెలిపారు. కంపెనీ ఈబీఐటీడీఏలో కూడా ముఖ్యమైన మార్పు చోటుచేసుకుందన్నారు. ఇది ఫైనాన్షియల్ ఇయర్ 2023లో రూ. 55.92 కోట్ల నష్టం నుంచి 2024లో రూ. 37.22 కోట్లకు వచ్చిందన్నారు. దీంతో ఈ మార్జిన్ 4.18 శాతంగా ఉందన్నారు. అయితే పీఏటీ కూడా 83 కోట్ల నష్టం నుంచి రూ.14.08 కోట్ల లాభంతో మెరుగుపడిందని తెలిపారు.

సాధికారతతో లింగ సమానత్వం

నాయకత్వ స్థానాన్ని చేపట్టాలి

- కృషి, పట్టుదల, ఐక్యతే విజయానికి సోపానాలు
- నారీమణులకు చేయూత అందిస్తున్న పలు వేదికలు



న్యూఢిల్లీ : లింగ అసమానతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను పట్టి పీడిస్తున్నాయి. ముఖ్యంగా వేతనాల విషయంలో పురుషులు, మహిళల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంటోంది. లింగ సమానత్వం కోసం ఎన్ని ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ మహిళల శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు (ఎల్ఎఫ్‌పీఆర్) కేవలం యాభై శాతం పైనే ఉంది. అదే పురుషుల విషయానికి వస్తే 80 శాతం ఉంది. 1990వ దశకంలో వేతన వ్యత్యాసం 48 శాతం ఉండేది. అది 2019 నాటికి 28 శాతానికి తగ్గింది. కానీ అసలైన లింగ సమానత్వానికి అడ్డంకులు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించడం ద్వారా మాత్రమే సమస్యను పరిష్కరించవచ్చునని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మహిళలపై గృహ, లైంగిక హింస

లింగ సమానత్వానికి ఆర్థిక సాధికారత కీలకమన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. మహిళలు తమ జీవన స్థితిగతులను మెరుగుపరచుకోవాలంటే ఆర్థిక స్వాతంత్ర్యం కలిగి ఉండాలన్న విషయంలో సందేహమే లేదు. మహిళలు నాయకత్వ స్థానాల్లోకి ఎదిగి సామాజిక మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా భారత్ వంటి దేశంలో ఇది చాలా అవసరం. ఎందుకంటే 18-48 సంవత్సరాల మధ్య వయసున్న వివాహిత భారతీయ మహిళల్లో 29.3 శాతం మంది గృహ, లైంగిక హింసకు గురవుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగాలు చేసే మహిళల్లో ఈ రేటు మరింత ఎక్కువగా ఉంది.

కొనసాగుతున్న పురుషాధిక్యత

అయితే కేవలం ఆర్థిక సాధికారత వల్లనే సమస్యలన్నీ మటుమాయం కావు. మహిళలు తమ ప్రాధాన్యతను తెలుసుకొని, నాయకత్వ స్థానాల్లో ఎదగాల్సి ఉంటుంది. మహిళలు వారసత్వ పరంగానే నాయకులు. కుటుంబ అవసరాలను వారు అర్థం చేసుకోగలరు. కుటుంబానికి మద్దతు ఇవ్వగలరు. కుటుంబ సభ్యుల బాగోగులు చూడగలరు. మహిళల్లోని నాయకత్వ నైపుణ్యాన్ని గుర్తించి, వారు సమర్థవంతంగా పనిచేసేలా సాయపడితే చాలు. కానీ చాలా సమాజాల్లో పురుషాధిక్యతే కొనసాగుతోంది. భర్తను బట్టే భార్యకు సమాజంలో గుర్తింపు వస్తోంది. ఒకరి భార్యగానో, కుమార్తెగానో, సోదరిగానో లేదా తల్లిగానో చూస్తున్నారే తప్ప ఆమె స్వయంగా సాధించిన విజయాలను గుర్తించడం లేదు. ఉదాహరణకు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన మహిళపై ఆమె భర్త ప్రభావం తప్పనిసరిగా ఉంటోంది. మన దేశంలో 'సర్పంచ్ భర్త' అనే నానుడి ఎక్కువగా విన్పిస్తుంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు తమ గుర్తింపును కాపాడుకుంటూ స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం చాలా కష్టమవుతుంది.

మహిళా సాధికారతకు 'దిశ' కృషి

మహిళలు గౌరవప్రదంగా తమ సామర్థ్యాన్ని ప్రదర్శించి, సమాజ అభివృద్ధికి దోహదపడేలా చేసేందుకు టాటా స్టీల్ ఫౌండేషన్‌కు చెందిన 'దిశ' అనే సంస్థ నడుం బిగించింది. 2027 నాటికి ఆరు వేల మంది మహిళా నాయకులకు శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. వారంతా లింగ సమానత్వం కోసం, సమాజంలో మహిళలకు మెరుగైన భాగస్వామ్యం కల్పించడం కోసం కృషి చేస్తారు. ముఖ్యంగా నాయకత్వం, పరిపాలన, నెట్‌వర్కింగ్... ఈ మూడు అంశాల పై దిశ దృష్టి సారించింది. ఈ మూడింటిలోనూ ప్రతిభ కనబరిచే మహిళలు తన నైపుణ్యాన్ని, పరిజ్ఞానాన్ని పెంచుకొని వ్యక్తిగత జీవితాల తో పాటు సమాజాలను కూడా సమర్థవంతంగా నడపగలరు. తమ సమాజాల్లో రోల్ మోడల్స్‌గా ఆవిర్భవించగలరు. దిశ చేపట్టే కార్య క్రమాల ద్వారా మహిళలు సమాజంలో, నిర్ణయాలు తీసుకునే సంస్థల్లో వ్యూహాత్మక స్థానాలను పొందుతారు. మానవ హక్కులు, లింగ సమానత్వం, అభివృద్ధికి సంబంధించిన విషయాల్లో ఛాంపియన్లుగా నిలుస్తారు.

అది ఓ మాలతి కథ

మాలతి సింగ్ అనే మహిళ గురించి తెలుసుకుంటే సవాళ్లతో కూడిన సమాజంలో అతివల భాగస్వామ్యానికి ఉన్న ప్రాధాన్యత అర్థమవుతుంది. భూమిజ్ గిరిజన తెగలో జన్మించిన మాలతి జీవితం ఆది నుండీ కష్టాలతోనే సాగింది. తండ్రి మద్యానికి బానిస కావడం, ఇల్లు గడవడం కష్టంగా మారడంతో ఆమె పదిహేను సంవత్సరాల వయసులో వివాహం చేసుకోవాల్సి వచ్చింది. అయితే అత్తింటిలోనూ కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చింది. భర్త, అత్త కూడా మద్యానికి బానిసలే. అయినా మాలతి కుంగిపోలేదు. పిల్లల కోసం ధైర్యాన్ని కూడగట్టుకుంది. స్వశక్తితో నాయకురాలిగా ఎదిగింది. తన తెగలో మద్యానికి వ్యతిరేకంగా పోరాడేందుకు స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసింది. ఆమె ప్రయత్నాల ఫలితంగా అక్రమంగా నడుస్తున్న ఎనిమిది మద్యం దుకాణాలు మూతపడ్డాయి. అయితే మాలతి పోరాటంలో విషాదం చోటుచేసుకుంది. మాలతిపై ప్రతీకారంతో మద్యం మాఫియా ఆమె భర్తకు విషం పెట్టి చంపేసింది. అయినా మాలతిలో పోరాట పటిమ తగ్గలేదు. ఓ వైపు దుఃఖాన్ని దిగమింగుకుంటూనే మరోవైపు న్యాయ పోరాటం చేసింది. హంతకులకు శిక్ష పడేలా చేసింది. ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా ధైర్యంతో ముందుకు సాగితే సమాజాన్నే మార్చేయవచ్చునని మాలతి జీవిత కథ నిరూపించింది.

'చర్చ-2024' వేదిక

ది/నడ్జ్ ఫోరం ఈ నెల 20-22 తేదీల్లో ఏర్పాటు చేసిన 'చర్చ-2024' కార్యక్రమం ఉమ్మడి భాగస్వామ్య వేదిక. పారిశ్రామిక నిపుణులు, భాగస్వాములు దీనికి హాజరై వివిధ అంశాలపై చర్చించారు. 12 అంశాలపై 40 చర్చా గోష్టులు జరిగాయి. వివిధ రంగాలకు చెందిన 20కి పైగా సంస్థలు ఈ కార్యక్రమానికి సహ భాగస్వాములుగా వ్యవహరించాయి.

ఇది ఓ గ్రామం కథ

ఒడిషాలోని తరి గ్రామంలో ఓ మహిళ కథ ఉమ్మడి నాయకత్వ ప్రయోజనాలను చాటిచెప్పింది. ఆ గ్రామంలో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొంది. వ్యవసాయం కుంటుపడింది. నీటి ఎద్దడి కారణంగా అనేక వ్యాధులు ప్రబలాయి. లక్ష్మి బుదులి, నందిని హనంగ నేతృత్వంలో గ్రామంలోని మహిళలు రంగంలోకి దిగారు. నిర్లక్ష్యానికి గురైన చెరువు జలకళ సంతరించుకునేలా చేశారు. ఎన్ని సమస్యలు ఎదురైనా చెరువులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, నీటి నిల్వకు అనువుగా మార్చారు. వారి పట్టుదల ఓ ఉద్యమంగా మారింది. మహిళల కృషి, దీక్షను చూసి గ్రామంలోని పురుషులు, యువత కూడా వారితో జత కలిశారు. చెరువును పునరుద్ధరించి, గ్రామానికి అవసరమైన నీటిని పొందారు. ఇప్పుడు అక్కడ పచ్చని పంటలు కళకళలాడుతున్నాయి. మహిళల ఆధ్వర్యంలో పూల తోటలు అందాలు విరజిమ్ముతున్నాయి. ఉమ్మడి నాయకత్వానికి, ఐక్యతకు ఈ కథ ఓ ఉదాహరణగా నిలుస్తుంది.

ఉమ్మడిగానే సాధికారత

సాధికారత దిశగా మహిళల ప్రయాణం ఒంటరిగా సాగకూడదు. సంఘటిత శక్తితో, ఒకరి అనుభవాలు మరొకరు పంచుకుంటూ, పరస్పరం సహకరించుకుంటూ ముందుకు సాగితే ఓ బృందంగా సాధికారత చేకూరు తుంది. అభివృద్ధి సాధ్యపడుతుంది. 'చర్చ' వేదిక వివిధ నేపథ్యాల నుండి వచ్చిన మహిళలను ఏకం చేస్తోంది. సంప్రదింపులు ప్రారంభించడానికి, వాటిని ప్రోత్సహించ డానికి కృషి చేస్తోంది. ఇలాంటి వేదికల ద్వారా మహిళలు తమ ఆలోచనలను పంచుకుంటారు. సవాళ్లపై చర్చిస్తారు. పరిష్కారాలను వెతుకుతారు. ఆర్థిక స్వావలంబన అనేది ఓ పజిల్ వంటిది. నిజమైన సాధికారత సాధించాలంటే సమాజంలో వేళ్లూనుకుపోయిన గుర్తింపు, నాయకత్వం, సామాజిక కట్టుబాట్లు వంటి అంశాలను ముందుగా పరిష్కరించుకోవాలి. కాబట్టి సాధికారత అనేది వ్యక్తిగత ప్రయాణం కాదు. అది ఓ ఉమ్మడి కృషి.

సంకుచిత జాతీయవాదం ప్రమాదకరం

- కేరళ సాహిత్య వేత్తల పిలుపు



కన్నూర్ : సంకుచిత జాతీయవాద ధోరణుల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా వుండాల్సిందిగా ప్రగతిశీల చింతనాపరులకు, సాంస్కృతిక కార్యకర్తలకు కేరళ సాహిత్య వేత్తలు పిలుపునిచ్చారు. కన్నూర్‌లోని ఇ.కె.నయనార్ అకాడమీలో పురోగమన కళా సాహిత్య సంగమ్ 13వ రాష్ట్ర మహాసభ మంగళవారం నాడు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేరళ సాహిత్య అకాడమీ అధ్యక్షులు కె సచ్చిదానందన్ మాట్లాడుతూ దేశభక్తి పేరుతో దళితులు, ముస్లిమ్‌లపై హింస పెరగడాన్ని తీవ్రంగా ఖండించారు. సమైక్య హిందూ మతం అన్న భావనను ఆయన సవాలు చేశారు. భారత ప్రజల గురించి చెప్పేందుకు అరబ్బులు, యురోపియన్లు చారిత్రకంగా ఈ హిందూ పదాన్ని వాడేవారని ఆయన పేర్కొన్నారు. విభజించబడిన సమాజంలో ఏక హిందూమత భావన అన్నది అంతర్గతంగా లోపభూయిష్టంగా వుందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్త పెట్టుబడిదారీవాదం, హిందూత్వల సంకీర్ణమని ఆయన అభివర్ణించారు. ఫాసిజానికి సంబంధించిన అన్ని శక్తులు ఈ కూటమిలో వున్నాయన్నారు. భారతదేశాన్ని స్వేచ్ఛా భూమిగా మార్చేందుకు నిరంతర పోరాటం కొనసాగించాలని, అవిశ్రాంతంగా ప్రతిఘటన చేపట్టాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. భాష, సాహిత్యం, కళా రూపాలను సాధనాలుగా ఉపయోగించుకోవాల్సి వుందన్నారు. వర్గ, నైతిక అసమాతనలను ఎదుర్కొనాలని ఆయన సాంస్కృతిక కార్యకర్తలకు పిలుపిచ్చారు. సమాజంలో పురుషాధిక్యత పెరిగిపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కొత్తగా తలెత్తుతున్న సవాళ్ళను ఎదుర్కొనేందుకు సామాజిక వాణిని పరిపుష్టం చేయాల్సి వుందని, అత్యంత అప్రమతంగా వుండాల్సి వుందని ఆయన పునరుద్ఘాటించారు. కేరళవ్యాప్తంగా 3 వేలకు పైగా సాహిత్య సంగమ్ శాఖలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతినిధులు, 650 మంది రచయితలు ఈ మహాసభలో పాల్గొన్నారు.

బెంగాల్ సచివాలయ ముట్టడి ఉద్రిక్తం

- విద్యార్థుల నిరసనలపై పోలీసుల జులుం



కొల్‌కతా : మహిళా వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 'చలో సచివాలయం' కార్యాక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. కొల్‌కతాలో 'పశ్చిమబంగ ఛాత్ర సమాజ్' అనే విద్యార్థి సంఘం మంగళవారం చేపట్టిన ఈ ఆందోళనలపై పోలీసులు జులుం ప్రదర్శించారు. సచివాలయం వైపు ప్రదర్శనగా వెళుతున్న విద్యార్థులను హౌరా బ్రిడ్జి వద్ద అడ్డుకునేందుకు నీటి ఫిరంగులు, భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. అంతకుముందు విద్యార్థులు పెద్ద సంఖ్యలో కాలేజ్ స్క్వేర్ వద్దకు చేరుకున్నారు. అయితే నిరసన ప్రదర్శనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. సచివాలయానికి వెళ్లే దారులన్నింటినీ దిగ్బంధించారు. బారికేడ్లు ఏర్పాటు చేసి, వేలాది మంది పోలీసులను మోహరించారు. రోడ్లపై వాహనాలను, కంటైనర్లను అడ్డు పెట్టారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత, రక్షణ కల్పించడంలో మమత ప్రభుత్వం విఫలమైందని విద్యార్థులు ఆరోపించారు. ఆందోళనకారులు ఉత్తర కోల్‌కతాలోని కాలేజ్ స్క్వేర్, హౌరాలోని సంత్రాగచి నుంచి రెండు బృందాలుగా ప్రదర్శనకు బయలుదేరారు. భద్రతాదళాలు ఏర్పాటు చేసిన బారికేడ్లను ఛేదించుకొని ముందుకు వెళ్లేందుకు ప్రదర్శనకారులు ప్రయత్నించగా పోలీసులు వాటర్ క్యానన్లు ప్రయోగించారు. కాగా ర్యాలీ నిర్వహించకుండా విద్యార్థులను అడ్డుకోవద్దని రాజ్‌భవన్ సోమవారం రాత్రి ఓ ప్రకటనలో ప్రభుత్వానికి సూచించింది. నిరసన ప్రదర్శనను అడ్డుకోవడానికి బలప్రయోగం జరపాల్సిన అవసరమేమిటో అర్థం కావడం లేదని కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి అన్నారు. విద్యార్థులపై పోలీసుల అణిచివేత చర్యలను వ్యతిరేకిస్తూ బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 12 గంటల పాటు సమ్మె చేపట్టాలని బిజెపి పిలుపునిచ్చింది. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి సుఖాంత మజుందార్ పిలుపునిచ్చారు. అయితే బిజెపి సమ్మెకు పిలుపునివ్వడంపై అధికార తృణమూల్ కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సమ్మెకు పిలుపునివ్వడం రాష్ట్రంలో ప్రభుత్వాన్ని అస్థిరపర్చాలనే బిజెపి కుట్ర పూరిత వ్యూహానికి నిదర్శనమని అధికార తృణమూల్ కాంగ్రెస్ విమర్శించింది. మరోవైపు వైద్య విద్యార్థిపై హత్యాచారం కేసులో కొల్‌కతా నగర అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ అనూప్ దత్తాకు కూడా పాలీగ్రాఫ్ పరీక్షలు నిర్వహించాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో సాక్ష్యాధారాలు వెలుగులోకి రాకుండా ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కి అనూప్ సహకరించినట్లు సిబిఐ ఆరోపిస్తోంది.

కరీంనగర్ బీఆర్ఎస్‌లో బీటలు!

దుమారం రేపిన మేయర్ విదేశీ పర్యటన

- ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వకపోవడంపై డిప్యూటీ మేయర్ సీరియస్
- బీసీ మహిళ అనే చులకనా? అవినీతి బయటపడుతుందన్న భయమా?
- మాట వరుసకూ చెప్పకుండా సైలెంట్ టూర్‌పై ఆరోపణలు
- ఇరువురి నడుమ నివురుగప్పిన నిప్పులా విబేధాలు
- పదవీకాలం ముగుస్తుండగా.. బహిర్గతమైన అంతర్యుద్ధం



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్ బీఆర్ఎస్‌లో బీటలు వారాయి. మేయర్ వర్సెస్ డిప్యూటీ మేయర్ మధ్య ఫైట్ తారా స్థాయికి చేరింది. మేయర్ సునిల్‌రావు విదేశీ పర్యటనతో మొదలైన దుమారం కాస్త.. ఒకరినొకరు వ్యక్తిగత విమర్శలు చేసుకునే వరకూ వెళ్లింది. మున్సిపల్ యాక్ట్ ప్రకారం మేయర్ 15రోజులు అందుబాటులో ఉండని పక్షంలో ఇన్‌చార్జి మేయర్ బాధ్యతలు ఇవ్వాల్సి ఉండగా.. విదేశీ పర్యటనకు వెళ్తున్నట్టు కనీసం మాట వరుసకూ చెప్పకుండా వెళ్లడంపై డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. నగర అధ్యక్షునిగా ఉన్న తనకూ చెప్పాల్సిన బాధ్యత లేదా? అంటూ ఆమె భర్త హరిశంకర్ ఫైర్ అయ్యారు. బీసీ మహిళననే చులకన, నాలుగన్నరేండ్ల అవినీతి ఎక్కడ బయటపడుతుందోననే భయంతోనే మేయర్ సైలెంట్ టూర్‌కెళ్లారంటూ ఆరోణలు చేశారు. దీనిపై స్పందించిన మేయర్.. పదవీకాంక్ష, తాను లేని సమయంలో అవినీతికి ఆస్కారమిద్దామన్న దురుద్దేశంతోనే తనపై నిందారోపణలు చేస్తున్నారంటూ వీడియో ఫుటేజీ విడుదల చేయడం ఇప్పుడు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో హాట్‌టాపిక్‌గా మారింది.

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా సునిల్‌రావు, డిప్యూటీ మేయర్‌గా ఉన్న చల్లా స్వరూపాణి ఇరువురూ బీఆర్ఎస్‌కు చెందిన నేతలే. నాలుగున్నరేండ్లుగా ఏనాడూ ఇరువురి మధ్య విబేధాలు బహిర్గతం కాకపోగా.. కనీసం పరోక్ష విమర్శలూ చేసుకోలేదు. అయినప్పటికీ ఇరువురు నేతల మధ్య అంతర్యుద్ధం నివురుగప్పిన నిప్పులా రుగులూనే ఉంది. అది కాస్త మేయర్ విదేశీ పర్యటన నేపథ్యంలో ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వకపోవడంతో బహిర్గతమైంది. వాస్తవానికి మేయర్ సునిల్‌రావు వ్యక్తిగత పనులపై అమెరికా వెళ్లారు. ఈనెల 23న వెళ్లి.. సెప్టెంబర్ 25న (33 రోజులు) వచ్చేలా ఆయన బుక్ చేసుకున్న టికెట్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో వివాదం రాజుకుంది. ఆయన తీరుపై సొంత పార్టీ, విపక్ష కార్పొరేటర్లు కూడా విమర్శలు చేశారు. నిబంధనల ప్రకారం.. 14 రోజులు అందుబాటులో ఉండని పక్షంలో తనకు బాధ్యతలు ఇవ్వాలని, కానీ.. తాను బీసీ మహిళను అనే వివక్షతోనే మేయర్ సునిల్‌రావు ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వలేదని డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణి ఆరోపించారు. అసలు మేయర్ పర్యటనకు అధికారిక అనుమతే లేదంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ చట్టం 2009 34(2) ప్రకారం తనకు ఇన్‌చార్జి మేయర్‌గా అవకాశం కల్పించాలని ఫిర్యాదులో విన్నవించారు. మరోవైపు బీసీ సంఘాలు సైతం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాయి. దాంతో మరుసటి రోజే 14రోజుల పర్యటనేనంటూ మేయర్‌కు సంబంధించిన రిటర్న్ టికెట్లు సోషల్ మీడియాలో ప్రత్యక్షం అవడం గమనార్హం.

వ్యక్తిగత విమర్శలకు వెళ్లిన వివాదం..

ంంంమంగళవారం మధ్యాహ్నం డిప్యూటీ మేయర్ స్వరూపాణి, ఆమె భర్త బీఆర్ఎస్ నగర అధ్యక్షులు హరిశంకర్ కలిసి మీడియా సమావేశం పెట్టి మేయర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మేయర్ వ్యవహార శైలితో నాలుగున్నర సంవత్సరాలుగా కుమిలిపోయామని, డిప్యూటీ మేయర్‌గా తనకు ఏనాడూ గౌరవం కల్పించలేదంటూ వివరించారు. తమ ఫిర్యాదు నేపథ్యంలో కలెక్టర్‌కు నోటీసు ఇచ్చిన వెంటనే డిప్యూటీ మేయర్ తమ పార్టీయేనని, ఆవిడకు ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వండని చెప్పాల్సింది పోయి.. తన పర్యటనలో పదిహేను రోజులకు ముందుగానే రిటర్న్ టికెట్స్ బుక్ చేసుకుని రావడం ఏంటని ప్రశ్నించారు. ఆయన వ్యవహారం చూస్తుంటే నగరపాలక సంస్థలో నలుగున్నరేండ్లలో ఎన్ని తప్పులు జరిగాయోనని అనుమనించాల్సి వస్తోందన్నారు. ఇదే సమయంలో సాయంత్రానికి అమెరికా నుంచి మేయర్ ఓ వీడియో ఫుటేజీ ద్వారా తన సందేశాన్ని పంపారు. తన పర్యటన విషయమై పాలకవర్గ సభ్యులకు, కమిషనర్‌కు సహా మీడియా ద్వారా వివరాలు తెలిపే వచ్చానని, పూర్తిగా మున్సిపల్ చట్టం ప్రకారమే తన షెడ్యూల్‌ను రెండు వారాలకు రూపొందించుకున్నానని తెలిపారు. పార్టీలో నగర అధ్యక్షులుగా వ్యవహరిస్తూ.. వారి సతీమణి డిప్యూటీ మేయర్‌గా.. జోడు పదవుల్లో ఉండి కూడా పదవీ వ్యామోహంతో ఇన్‌చార్జి మేయర్ బాధ్యతలు ఇవ్వలేదనే అక్కసుతోనే తనపై నిందారోపణలు చేశారంటూ వివరించారు. ఇన్నాళ్లూ పాలకవర్గ సభ్యులను ఏకతాటిపై ఉంచి అధికారులను సమన్వయపరుచుకుని నగరాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతోనే పని చేశానన్నారు. కానీ, 30ఏండ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ తాను పదవుల వెనుక పరుగెత్తలేదని, నమ్ముకున్న పార్టీకి, ఎన్నుకున్న ప్రజలకు నిజాయితీగా సేవలందించానని చెప్పు కొచ్చారు. వారం, పది రోజుల కోసం ఇన్‌చార్జి మేయర్ బాధ్యతలు అప్పగించ లేదనే దిగజారుడు ఆలోచనపై ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ఏదేమైనా ఇన్నాళ్లూ ఇరువురి మధ్య ఉన్న అంతర్యుద్ధం కాస్త మేయర్ విదేశీ పర్యటనతో బట్టబయల వడంతో పార్టీ రెండు గ్రూపులుగా వీడిపోవడం ఖాయమనే సంకేతాలు వినిపిస్తున్నాయి.

బంగే ఇండియా ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్

నవతెలంగాణ : ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్ లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), తెలంగాణ రాష్ట్రంలో తన కుటుంబం నుండి రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్, ఫియోనాను విస్తరించనున్నట్లు సగర్వంగా ప్రకటించింది. ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్ మొత్తం శ్రేయస్సును నిర్వహించడానికి చాలా కీలకమైన విటమిన్లు A D మరియు E ఉన్నాయి. అయినప్పటికీ, వంట ప్రక్రియలో ఈ విటమిన్లు గణనీయమైన మొత్తంలో నాశనమవుతాయని మరియు ఆహారాన్ని చేరుకోలేవని చాలామందికి తెలియదు. దీనిని గుర్తించిన బంగే ఇండియా, పియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ను కొత్త VitoProtect ఫార్ములాతో ప్రారంభించింది. ఫియోనాతో వంట చేయడానికి ఉత్తమ ఎంపికగా మార్చింది. మార్కెట్లోని సాధారణ పొద్దుతిరుగుడు నూనెలతో పోలిస్తే, ఈ ప్రత్యేకమైన కాన్సెప్ట్ నూనె నుండి విశేషంగా 50% విటమిన్లను మీ ఆహారానికి అధికంగా అందిస్తుంది. ఈ సంవత్సరం, తెలంగాణ మార్కెట్లో ఈ పోషక- కేంద్రీకృత వంట నూనెను ప్రారంభించడంతో బ్రాండ్ తన పరిధిని విస్తరించింది.

ఐఈఎల్టీఎస్ 19ని ప్రారంభించిన కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ- ప్రెస్ అండ్ అసెస్ మెంట్

నవతెలంగాణ-హైదరాబాద్: ఐఈఎల్టీఎస్ పరీక్షకు సహ భాగస్వాములుగా కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్ మెంట్ (సీయూపీఏ) అధికారిక కేంబ్రిడ్జ్ పరీక్షల తయారీ రిసోర్సు ఐఈఎల్టీఎస్ 19ని ప్రారంభించింది. న్యూఢిల్లీలోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్మెంట్, కంబైన్డ్ ఇంగ్లీష్-సౌత్ ఏషియా హెడ్ టీకే అరుణాచలం నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో దీన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్మెంట్ కంబైన్డ్ ఇంగ్లీష్ - సౌత్ ఏషియా హె అరుణాచలం టీకే మాట్లాడుతూ... దక్షిణాసియాలోని అభ్యాసకులకు ఐఈఎల్టీఎస్ 19ని సగర్వంగా అందిస్తున్నామన్నారు. ఇది వాస్తవ పరీక్ష నమూనాలో ప్రామాణికమైన పరీక్షా పత్రాలను కలిగి ఉందన్నారు. అభ్యాసకులు అధిక బ్యాండ్ స్కోర్లను సాధించేందుకు సహకరిస్తుందన్నారు